RNI NO. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 204 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, అక్టోబర్, 29, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## ఈ పరిశ్రమ ఏర్పాటుతో..

### రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుంది

- ఇకపై దేశీయంగానే సైనిక రవాణా విమానాల తయారీ: ప్రధాని మోదీ
- దేశ రక్షణ రంగంలో నేడు కీలక ఘట్టం: మోదీ
- ఎయిర్ బస్ సహకారంతో పరిశ్రమ ఏర్పాటు చేసిన టాటా సన్స్



*వడోదర,అక్టోబర్,28 :*
*గత కొన్ని సంవత్సరాలుగా భారత్ స్వావలంబన కోసం శ్రమిస్తోంది.ముఖ్యంగా, రక్షణ రంగంలో ఇతర దేశాలపై ఆధారపడడాన్ని గణనీయంగా తగ్గించా లన్న కృషితో, ఆయుధాలు, రక్షణ రంగ పరికరాలను దేశీయంగా తయారుచేయ డంపై దృష్టి సారించింది. ఈ క్రమంలో దేశ రక్షణ రంగ ఉత్పాదన పరిశ్రమలో నేడు కీలక ఘట్టం చోటుచేసుకుంది. గుజరాత్ లోని వడోదరలో మిలిటరీ రవాణా విమానాల ఉత్పత్తి పరిశ్రమ ప్రారంభమైంది. స్పెయిన్ ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ తో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ ఈ పరిశ్రమను ప్రారంభించారు.*




ఈ మిలిటరీ కార్గో విమానాల పరిశ్రమను ఎయిర్ బస్ సంస్థ సహకారంతో టాటా సన్స్ సంస్థ నెలకొల్పింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, రతన్ టాటా ఉంటే ఈ కార్యక్రమం చూసి ఎంతో సంతోషించేవారని, ఈ పరిశ్రమ ఏర్పా టుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుందని వ్యా ఖ్యానిం చారు. ఈ పరిశ్రమంతో మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ద వరల్డ్ కార్యాచరణ మరింత దృఢతరం అవుతుం దని పేర్కొన్నారు. ఇక్కడ తయారైన సైనిక రవాణా విమానాలను విదేశాలకు ఎగుమతి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో పౌర విమానాలను కూడా భారత్ లోనే తయారుచేస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ లో రక్షణ రంగ తయా రీ వ్యవస్థ సరికొత్త శిఖరాలకు చేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ సంబంధాలను బలోపేతం చేస్తుందని, భారత్-స్పెయిన్ భాగస్వామ్యం సరికొత్త దిశగా ముందుకు వెళుతోందని మోదీ అన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని వెల్లడించారు.

## నవంబర్ 26న పార్లమెంట్ ఉభయసభల ప్రత్యేక సమావేశం

- రాజ్యాంగానికి ఆమోదం లభించి నవంబర్ 26 నాటికి 75 ఏళ్లు పూర్తి
- నాటి పార్లమెంట్ సెంట్రల్ హాలులోనే ఉభయ సభల సమావేశం
- ఇప్పటి వరకు చట్టాల్లో జరిగిన మార్పులు, చేర్పుల గురించి ప్రస్తావనకు వచ్చే అవకాశం..!



**న్యూఢిల్లీ,అక్టోబర్,28 :**
వచ్చే నెల 26న పార్లమెంట్ ఉభయ సభలు ప్రత్యేకం గా సమావేశం కానున్నాయి. రాజ్యాంగానికి ఆమో దం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నవంబర్ 26న ఉభయసభలు సమావేశం కానున్న ట్లు అధికారులు వెల్లడించారు.
1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన పార్లమెంటు సెంట్రల్ హాలులోనే ఉభయసభల సభ్యులు సమావేశమ వుతారు. 1950జనవరి 26 నుంచి ఇది అమల్లోకి వచ్చింది.
రాజ్యాంగానికి ఆమోదంలభించినప్పటి నుంచి ఇప్ప టి వరకు వివిధ ఆర్టికల్స్,చట్టాల్లో జరిగిన మార్పు లు,చేర్పుల గురించిన విషయాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.
గతంలో నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్స వంగా నిర్వహించేవారు. అయితే 2015లో అంబేద్క ర్ 125వ జయంతిని పురస్కరించుకొని ఆ రోజును రాజ్యాంగ దినోత్సవంగా మార్చారు.



## హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్ బావమరిది

- విచారణకు రమ్మంటూ రాజ్ పాకాలకు నోటీసులు..
- ఫామ్‌హౌస్ పార్టీ వ్యవహారంలో రాజ్ పాకాలకు నోటీసులు
- ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇంటికి నోటీసులు అతికించిన పోలీసులు
- తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని హైకోర్టులో రాజ్ పాకాల అత్యవసర పిటిషన్..

**హైదరాబాద్,అక్టోబర్,28, తెలంగాణ పత్రిక :**
ఫామ్‌హౌస్ పార్టీ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడె ంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు బీఎన్ఎస్ఎస్ 35(3) సెక్షన్ ప్రకారం నోటీసులు జారీచేసినట్లు మోకిల పోలీసులు తెలిపారు. ఈ కేసులో విచారణకు నేడు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. రాకుంటే తదుపరి చర్య లుఉంటాయని హెచ్చరించారు. పోలీసులకు ఆయన అం దుబాటులోకి రాకపోవడంతో మోకిల ఇన్‌స్పెక్టర్ పేరుతో రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో రాజ్ పాకాల నివా సానికి నోటీసులు అతికించారు. విచారణకు రావాలంటూ పోలీసులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలోహైకోర్టులో రాజ్ పాకాల అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులు తనను అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని, తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని కోరారు. భోజన విరామం అనంతరం రాజ్ పాకాల పిటిషన్‌ను కోర్టు విచారించనుంది.

## బెంగళూరును రక్షించేందుకు వరద కాల్వల నిర్మాణం

- ముంపు నుంచి బెంగళూరును కాపాడేందుకు కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఇటీవల కురిసిన భారీ వర్షానికి కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న భవనం
- 8 మంది కార్మికుల మృతి.. పలువురికి గాయాలు
- అనధికారిక, నాసిరకం నిర్మాణాలను కూల్చేయాలని ప్రభుత్వ నిర్ణయం
- ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు చెప్పిన డిప్యూటీ సీఎం డీకే శివకుమార్
- ముంపు నుంచి బెంగళూరును రక్షించేందుకు వరద కాల్వల నిర్మాణం

బెంగళూరు,అక్టోబర్,28 :
ఇటీవల కురిసిన భారీ వర్షానికి బెంగళూరులోని హెన్నూరులో నిర్మాణంలో ఉన్న ఓభవనం కూలి 8మంది కూలీలు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో కర్ణా టకలోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.అనధి కారికంగా, నాసి రకంగా కట్టిన భవనాలను కూల్చివేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలి పింది. విధానసౌధలో ముఖ్యమంత్రి సిద్దరామయ్యతో కలిసి విలేకరులతో మా ట్లాడిన డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు. అనధికారిక భవనాలపై చర్యలు తీసుకోకుండా గత ప్రభుత్వం అధికారుల చేతులు కట్టేసిందని శివకుమార్ విమర్శించారు.



## హైదరాబాద్‌లో క్రాకర్స్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

- రాంకోఠిలోని హోల్ సేల్ దుకాణంలో ప్రమాదం
- ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడించిన అధికారులు

హైదరాబాద్,అక్టోబర్,28, తెలంగాణ పత్రిక :
హైదరాబాద్‌లో ఓ క్రాకర్స్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రాంకోఠిలోని (బొగ్గులకుంట) హోల్‌సేల్ క్రాకర్స్ దుకాణంలో టపాసులు పేలి మంటలు చెలరేగా యి. 4 ఫైరింజన్ల సాయంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది. దుకాణంలో భారీ అగ్నిప్ర మాదం జరగడంతో స్థానికులు భయాందో ళనలకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఎవరికీ, ఎలాంటి ప్రాణన ష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. ఒకరిద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగినప్పుడు క్రాకర్స్ దుకాణంలోనూ చాలామంది ఉన్నారు. వారు ఒకరినొకరు తోసుకుంటూ బయటకు వచ్చారు. క్రాకర్స్ దుకాణం పక్కనే హోటల్ ఉంది.



## చైనాలో మూతపడుతున్న స్కూళ్లు..?

- చైనాను తీవ్రంగా వేధిస్తున్న జనాభా సంక్షోభం
- జననాల రేటు గణనీయంగా తగ్గడంతో విద్యతో పాటు వివిధ రంగాలపై ప్రభావం
- పిల్లలులేక దేశవ్యాప్తంగా మూతపడుతున్న వేలాది స్కూళ్లు
- 2023లో దేశవ్యాప్తంగా 14,808 కిండర్‌గార్టెన్ల మూసివేత
- మూతపడిన కిండర్‌గార్టెన్లను వృద్ధుల సంరక్షణ కేంద్రాలుగా మారుస్తున్న వైనం...



**న్యూఢిల్లీ,అక్టోబర్,28 :**
చైనాను కొంతకాలంగా తీవ్ర జనాభా సంక్షోభం వేధిస్తోంది. జననాల రేటు గణనీయంగా తగ్గడం,అదే సమయంలో వృద్ధ జనాభా పెరగడం జరుగుతోంది. ఈ ప్రభావం ఇప్పుడు విద్యతో పాటు పలు రంగాలపై పడుతున్నట్లు సమాచారం. బర్త్ రేటు పడిపోవడంతో పిల్లలులేక దేశవ్యాప్తంగా వేలాది స్కూళ్లు మూతపడుతున్నట్లు తాజాగా నివేదిక తెలిపింది. గతేడాది దేశవ్యాప్తంగా 14,808కిండర్ గార్టెన్లు మూసివేసినట్లు చైనావిద్యాశాఖ తాజా నివేదిక వెల్లడించింది. స్కూళ్లల్లో చేరే విద్యార్థుల సంఖ్య 2022తో పోలిస్తే 11శాతం తగ్గడం ఇందుకు కారణంగా పేర్కొంది. అలాగే గతేడాది 5,645 ప్రాథమిక పాఠశాలలు మూతపడినట్లు నివేదిక పేర్కొంది. ఇక జనాభా పరంగా చైనా ప్రస్తుతం రెండు సం క్షోభాలను ఎదుర్కొంటోంది. ఓవైపు జననాల,సంతానోత్పత్తి రేట్లు తగ్గిపోతుం డగా.. మరోవైపు వృద్ధ జనాభా పెరిగిపోతోంది. ఆదేశ జనాభా వరుసగా రెండో ఏ డాది పడిపోయి ఇటీవల 140 కోట్లకు చేరుకుంది.

## రాజకీయాల్లో రాక్షస క్రీడలు మానేయండి



- దీపావళికి కూడా రైతులను దివాలా తీయిస్తారా: కేటీఆర్ ఫైర్
- రాజకీయాలపై ఉన్న శ్రద్ధ రైతులపై ఎందుకు లేదంటూ ప్రశ్న
- రైతుల విషయంలో రాజకీయాలు చేయొద్దని హితవు

**హైదరాబాద్,అక్టోబర్,28, తెలంగాణ పత్రిక :**
దసరా పండగకే కాదు...దీపావళి వేళ కూడా రైతులను దివాలా తీయిస్తారా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు. రాజకీయాలపై చూపిస్తున్న శ్రద్ధ... ధాన్యం కొనుగోలుపై ఎందుకు చూపించరు? రైతులంటే ఎందుకంత చిన్నచూపు? మీగారడీ హామీలు నమ్మి మోసపోతున్నందుకా? అని ప్రశ్నించారు. రాజకీ యాల్లో రాక్షస క్రీడలు ఆపేసి రైతులను ఆదుకోవడంపై దృష్టి సారించండి అని కేటీఆర్ హితవు పలికారు. రైతుల విషయంలో రాజకీయాలు చేయొద్దని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో నెల రోజుల పాటు ఆంక్షలు: సీవీ ఆనంద్

- బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన ఉద్ధృతం
- తమ డిమాండ్లను నెరవేర్చని పక్షంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిక
- నేటి నుంచి నవంబర్ 28 వరకు సమావేశాలు, ర్యాలీలపై నిషేధం

**హైదరాబాద్,అక్టోబర్,28, తెలంగాణ పత్రిక :**
ఏక్ పోలీస్ విధానం అమలు, సస్పెండ్ చేసిన కానిస్టేబుళ్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు గత కొన్నిరోజులుగా చేస్తున్న ఆందోళన ఉద్ధృతమైంది. యూనిఫాంలతో వచ్చి సచివాలయాన్ని ముట్టడిస్తామని బెటాలియన్ కానిస్టేబుళ్లు హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో పోలీసులు ఆంక్షలు విధించారు. నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు విధిస్తున్నట్టు పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. హింసాత్మక ఘటనలు, అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నట్టు అందిన విశ్వసనీయ స మాచారం మేరకు ఆంక్షలు విధిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# కత్తెర పురుగు నివారణ కోసం చేపట్టవలసిన నష్ట నివారణ చర్య



సారంగాపూర్ మండల్ అక్టోబర్28 (తెలంగాణ దినపత్రిక) సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో సారంగాపూర్ మండల్ ఏఈఓ వెంకటేష్ , వినూత్న కంపెనీ ప్రతినిధులు అయినా అనూక్, పర్శ రాములు ఆధ్వర్యంలో లక్ష్మిదేవిపల్లి గ్రామం లోనీ గడ్డం మహిపాల్ రెడ్డి యొక్క మొక్క జొన్న పంటను క్షేత్ర సందర్శన చేసి కత్తెర పురుగు నివారణ కోసం చేపట్టవలసిన నష్ట నివారణ చర్యల గురించి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఆరే మహేష్, ఆరే మనోహర్, గ్రామ రైతులు శ్రీధర్, మహిపాల్ రెడ్డి,ఆనంద రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

**-వడ్ల కటింగ్ లేకుండా కొనుగోళ్ళు.**
**- రైతులకు మిల్లర్లతో సంబంధం లేదు.**
**- ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తాం.**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.**



సుల్తానాబాద్,అక్టోబర్-27 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికే పెద్ద పీట వేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి,కోమండ్లపల్లి, నీరుకుళ్ళ,గట్టెపల్లి, కదంబాపూర్ గామాల్లో పట్టణం లోని శాస్త్రి నగర్, పూసాలలో శనివారం ఐకెపి, సింగిల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు,వ్యవసాయ అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన ధాన్యానికి రైతులు వెంటనే రసీదులు తీసుకుని ఇళ్ళకు వెళ్ళొచ్చని, వడ్ల కటింగ్, రైస్ మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి కటింగ్ ల పేరిట గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు నిలువు దోపిడీ చేశారని, రైతులకు జరిగిన అన్యాయం తనను ఎంతగానో కలిసి వేసిందని, రైతులను ఆదుకోవడమే తన జీవిత లక్ష్యమని విజయరమణ రావు అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం సన్నవడ్లను పండించాలని చెప్పి రైతులకు బోనస్ ఇవ్వడం ఏమో గాని కనీసం వాటిని కొనుగోలు కూడా చేయలేదని అన్నారు. దీంతో అప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నారని చెప్పారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. రుణమాఫీ చేయడంతో పాటు రైతులకు పంటల పెట్టుబడి తిరిగి రుణాలు ఇస్తున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మినుపాల స్వరూప ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లపల్లి మండలంలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**- కాంగ్రెస్ కో ప్రచార కమిటీ అధ్యక్షులు. వాసం శ్రీకాంత్**

తెలంగాణ పత్రిక అక్టోబర్: 28: ఆళ్లపల్లి : మండల పరిధిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవెన్యూ శాఖ %డ% గృహాన్ని నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ ఆళ్లపల్లి మర్కోడు గ్రామపంచాయతీలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా కేకు కట్ చేసి రోగులకు పండ్లు బ్లడ్ ప్యాకెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు ఈ స్థాయిలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల గుండెల్లో అభిమానం చూడగొన్న నాయకుడని ప్రజల గురించి పోరాడే వ్యక్తిత్వం ఉన్న మంచి నాయకుడను ప్రజలు గెలిపించి ఈరోజు మంత్రిని చేశారని తెలిపారు మంత్రి శ్రీనన్న ఇంటికి పోతే అందరినీ ఆప్యాయంగా పలకరించి ఆరోగ్య సమస్యలు ఎలా ఉన్నాయి బాగున్నారా అని అడిగే గొప్ప నాయకుడు మా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ మండల నాయకులు వగలబోయిన సతీష్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి కృష్ణ హరి, తాళ్లపల్లి చిరంజీవి, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, అతహర్, కాంగ్రెస్ యువ నాయకులు బూర్గ రవి, ముప్పారపు రాము, భరత్, పాయం సత్యనారాయణ, కొమరం చంద్రం, గోగ్గల కాంతు, నరేందర్, కేసరి అశోక్, సీనియర్ నాయకుడు భద్రం, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేజీకేఎస్ జెండా ఆవిష్కరణ

**- ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం**
**- కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక):తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం (కేజీకేఎస్) 67 వ వార్షికోత్సవాల సందర్భంగా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ వేములఘట్ గ్రామంలో కేజీకేఎస్ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కేజీకేఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను గౌడ సోదరులు ఐకమత్యంతో ఉండి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కులవృత్తిని కాపాడుకునే బాధ్యత గౌడ కులస్తుల అందరికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పల్లిపాటి కనక గౌడ్, కేజీకేఎస్ జిల్లా సీనియర్ నాయకులు హన్మండ్లకాడి యాదగౌడ్, గ్రామ పెద్దలు మాజీ ఉప సర్పంచ్ పెద్ది బాలకిషన్, వంజరి నాగరాజు, దొడ్ల బిక్షపతిగౌడ్, దొడ్డ బాలకిషన్ గౌడ్, పల్లిపాటి సందీప్ గౌడ్, వంగ స్వామిగౌడ్, గడ్డమీది రాజుగౌడ్, తిరుపతిగౌడ్, పల్లిపాటి అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఉన్న బిల్లులు , 4డి ఎలను వెంటనే చెల్లించాలి

**- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ డిమాండ్.**



అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక) చేగుంట : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణలో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కేంద్రాల వద్ద ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డిఏలు, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యాచరణలో భాగంగా చేగుంట మండల తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పణ చేయనైనది. అలాగే పి ఆర్ సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని అమలు చేయాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన సిపిఎస్ ను రద్దు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు, స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు కేటాయించాలని, జిపిఎఫ్, సరెండర్, మెడికల్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, ఈ కుబేర్ లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులందరికీ మినిమం పే అమలు చేయాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి,తపస్ జిల్లా బాధ్యులు దేశపతి కృష్ణమూర్తి, ప్రభాకర్,సుమతి, యాదగిరి, సిద్ధి రాములు,రాజేశ్వర్,రఘుపతి, మండల బాధ్యులు,సరస్వతి,వసంత, శారద, ఉమామహేశ్వరి, ఉమాదేవి, విజయలత, రమ, రమాదేవి,వసంత, రజనీదాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న సీల్డ్ కం ఓపెన్ టెండర్లు



కొమురవెల్లి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక): కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి సంబంధించి టెండర్ల ప్రక్రియలో భాగంగా సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం కార్యక్రమాన్ని ఈ నెల 29వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యాలయం హైదరాబాదులో నిర్వహించ నున్నట్టు ఆలయ ఈవో బాలాజీ శర్మ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తలనీలాలు పోగు చేసుకునే లైసెన్స్ హక్కు, శ్రీ ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే లైసెన్స్ హక్కు, కళ్యాణ కట్ట వద్ద పోగు చేసిన తలనీలాలు కిలో చొప్పున బహిరంగ వేలం సంబంధించిన హక్కు వీటికి సంబంధించి వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తలనీలాల ప్రోగు చేసుకొను లైసెన్స్ హక్కు కోసం 30 లక్షల ధరావత్తు సొమ్ము, కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు కోసం ఐదు లక్షల ధరావత్తు సొమ్ము, తలనీలాలు కిలో చొప్పున బహిరంగ వేలం కోసం యాభై వేల రూపాయల దరావత్తు సొమ్మును కార్యనిర్వాహణాధికారి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కొమురవెల్లి వారి పేరున చెల్లుబాటు అయ్యే విధంగా డీడీలను ఏదేని జాతీయ బ్యాంకులో తీసి ఈ నెల 29 రోజున మధ్యాహ్నం రెండు గంటల వరకు షెడ్యూల్ కు జతపరచి టెండర్ బాక్స్ లో వేయాలని ఆయన కోరారు. ఈ విషయంలో ఎలాంటి సమాచారం కోసమైనా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# 'ద్వి'దశాబ్ది వేళ.. ఆత్మీయ ఆనంద హేళ..

**- ఘనంగా 1993-94 స్టూడెంట్స్ గెట్ టుగెదర్.**



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు అక్టోబర్ 28:టెన్త్ చదివి ద్విదశాబ్ది అయిన వేళ.. నాటి 1993-94 సం.10 వ, తరగతి పూర్వ విద్యార్థులు మండలంలోని మునిగల వీడు హై స్కూల్ చదువులమ్మ ఒడిలో గెట్ టుగెదర్ పేరుతో ఒకే చోట చేరారు.ఆత్మీయ ఆనందాల హేళ ను వ్యక్తం చేశారు.నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడంతో పాటు,జీవిత ప్రయాణంలోని మధురస్మృతులను చెప్పుకున్నారు. గొల్లపల్లి వెంకన్న గౌడ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.తమకుబోధించినటీచర్స్రాగివీరభద్రచారి,దేశబోయి నవీరమల్లుయాదవ్,దక్షిణామూర్తి,అంతయ్య,యాకిరెడ్డి ల కు సన్మానం చేశారు.ఆటపాటలతో సమ్మేళనం ఆహ్లాదభరితంగా నిర్వహించారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బత్తిని వెంకటేశ్వర్లు,యాకయ్య గౌడ్, నాగన్న, సమ్మయ్య, వెంకన్న, సాయిలు, రమేష్, మల్లేష్, స్వర్ణలత, గీత, జయప్రద, ఝాన్సీ, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

# సమస్యలపై పరిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





కొనరావుపేట, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గ్రామస్తులతో, అధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా పలు సమస్యలపై వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. అనంతరం గ్రామస్తులు కలిసి కొలనూరు ప్రాజెక్టు సందర్శించారు..రైతులు ప్రాజెక్టుకు మత్తడి నిర్మాణం లేదని తెలపగ మత్తడి నిర్మాణం చేపట్టవల్సిందిగా అధికారులకు సూచించారు

# ఆరు గ్యారంటీ ల పై సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన



కోనరావుపేట, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కొనరావుపేట మండలం అజ్మీరతండ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష , గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు

# మల్లంరాజు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

**- మల్లంరాజు భౌతిక దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన ప్రతాపరెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక): మాజీ ఎంపీపీ, తాజా మాజీ సర్పంచ్ మల్లంరాజు గజ్వేల్ నియోజకవర్గానికి ముఖ్యంగా కొల్గూరు గ్రామానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మండలంలోని కొల్గూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, తాజామాజీ సర్పంచ్ మల్లంరాజు గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కర్ణాటకలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి సోమవారం మల్లంరాజు భౌతికదేహానికి పూలమల వేసి, నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పించి ఓదార్చారు. కుటంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మల్లం రాజుగారు పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతునితో కోరుకున్నానని తెలిపారు. మల్లంరాజు కొల్గూరు గ్రామానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన హయాంలో కొల్గూరు గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఆయన చేసిన సేవలను ఈ గ్రామం ఎన్నటికీ మర్చిపోదని పేర్కొన్నారు.

తెలంగాణ పత్రిక

## సంపాదకీయం

# సవాళ్లు అధిగమించేది ఎలా..?

303 సీట్లతో సొంతంగా మెజార్టీ ఉన్నప్పుడే..బీజేపీ సునాయాసంగా నిర్దేశిత లక్ష్యం 370 సీట్లు సాధించగలదన్న అంచనాలు వెలువడు తున్నప్పుడే?.మోదీ మరో కోణాన్ని ఆలోచించారు. అన్నీ ఉన్నాయన్న, వస్తాయన్న అతిశయానికి పోకుండా ఆచితూచి అడుగులు వేశారు. రాజకీయాల్లో మనం బలంగా ఉండడం ఎంత ముఖ్యమో?ప్రత్యర్థి బలహీనంగా ఉండడమూ, ఉంచడమూ అంతే ప్రధానమన్న సూత్రాన్ని ఒంటబట్టించుకుని వ్యూహాలు ఫలితంగా మూడోసారి దేశప్రధాని అయ్యారు. రచించారు. మూడో విడత ఢిల్లీ పీఠాన్ని అధిరోహించేక్రమ ంలో మోదీ ఒక్కో ఇటుకా పేర్చిన తీరు?..తలపండిన రాజకీయ విశ్లేషకుల అంచనాలను సైతం తలకిందులు చేసింది.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశానికి మూడోసారి ప్రధాని అవ్వడానికి ఏకైక కారణం మోదీనే. దేశ ప్రధానిగా సాధించిన విజయాలే కాదు?అంచనాలకు అందని రీతిలో ఆయన వేసిన రాజకీయ అడుగులే?..ఆయన సరికొత్త చరిత్ర సృష్టించడానికి కారణమయ్యాయి. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధాని పదవి చేపట్టింది మోదీనే. కానీ నెహ్రూ కాలంతో పోలిస్తే..ఇప్పటికి రాజకీయ వాతావరణం పూర్తి భిన్నం. నెహ్రూ, మోదీ సామాజిక నేపథ్యాలు, రాజకీయ అడుగులు కూడా భిన్నమైనవే. నెహ్రూ సంపన్న కుటుంబానికి చెందిన వారు.దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం ఘనత మొత్తం గంపగుత్తగా కాంగ్రెస్‌ఖాతాలో పడింది. ప్రతిపక్షం బలహీనంగా ఉంది. గాంధీజీ మరణం తర్వాత నెహ్రూ భారత రాజకీయ ముఖచిత్రంగా మారారు. అప్పటికి దేశంలో పార్టీ అంటే కాంగ్రెస్సే?రాజకీయ నేత అంటే కాంగ్రెస్ నాయకుడే. అలా పరిస్థితులన్నీ పూర్తిసానుకూలంగా ఉన్నప్పుడు నెహ్రూ వరుసగా ప్రధానిగా ఉన్నారు.కానీ మోదీ అలా కాదు. ఆయన ఓ సామాన్య కుటుంబం నుంచి వచ్చారు. చాయ్‌వాలాగా గుర్తింపు పొందారు. కూటమిగా అయినా ప్రతిపక్షం బలంగానే ఉంది. సంకీర్ణ రాజకీయాల కాలం నడుస్తోంది. అనేక రాష్ట్రాల్లో జాతీయపార్టీలు నామమాత్రమై?ప్రాంతీయపార్టీల హవా పెరిగిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో మోదీ దేశప్రధానిగా మూడోసారి ఎన్నికవ్వడం భారతదేశ చరిత్రలోనే కాదు..ఆధునిక ప్రపంచంలోనూ అతిపెద్ద విప్లవం.బీజేపీ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తుందని హెచ్చరిస్తూ కాంగ్రెస్ సహా ఇతర పక్షాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. రిజర్వేషన్ల అమలుపై ఎన్నడూ లేనిస్థాయిలో చర్చ జరిగింది. అసలు మోదీ మరోసారి ప్రధాని అయితే..దేశంలో జరిగే చివరి ఎన్నికలు ఇవేననీ ప్రతిపక్షాలు జోస్యం చెప్పాయి.మరి ఇలాంటి విపరీత ప్రచారాన్ని సైతం దాటుకుని కొన్ని రాష్ట్రాలను బీజేపీ క్లీన్‌స్వీప్ ఎలా చేయగలిగింది..? జాతీయ స్థాయిలో వరుసగా రెండు సార్లు అధికారంలో ఉండి కూడా..కరోనా కల్లోలాన్ని తట్టుకుని కూడా బీజేపీ 240 సీట్లు ఎలా సాధించగలిగింది..? మోదీ గ్యారెంటీపై ప్రజలకు నమ్మకం కలగడానికి కారణమేంటి..? మోదీని ఇండియా ముఖచిత్రంగా ప్రపంచదేశాలు ఎందుకు చూస్తున్నాయి..?పదేళ్లు (2004-2014 మధ్య) అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమిపై అవినీతి, శాంతిభద్రతల నిర్వీర్యం వంటి ఆరోపణలతో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఆ భారీ వ్యతిరేకత తర్వాత అధికారంలోకి రావడం, ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ ఉండడంతో 2014-2019 మధ్య మోదీ ప్రభుత్వ పాలన నల్లేరు మీద నడకలా సాగిపోయింది. 2019-2024 మధ్య మాత్రం భారీ మెజార్టీ ఉన్నప్పటికీ ప్రభుత్వానికి అనేక సవాళ్లు ఎదురయ్యాయి.ఆర్టికల్ 370 ఎత్తివేత, ట్రిబుల్ తలాక్ రద్దు వంటివి సాఫీగానే సాగినా?వ్యవసాయ చట్టాల అమలు, అంం, కామన్ సివిల్ కోడ్ వంటి అమలు అనుకున్నంత తేలిగ్గా సాధ్యం కాలేదు. వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది. అంం అమలును వాయిదా వేయాల్సివచ్చింది. కామన్ సివిల్ కోడ్ ఎన్నికలముందు మాత్రమే తెరపైకి వచ్చింది. వీటన్నింటికి తోడు కరోనా రూపంలో అసలైన సవాల్ ఎదురయింది. సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాల్సివచ్చింది.కరోనాతో ఆర్థికాభివృద్ధిపై పెను ప్రభావం పడింది. ధరలు అదుపుతప్పాయి. రష్యా, యుక్రెయిన్ యుద్ధం వంటి అంతర్జాతీయ పరిణామాలు ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపాయి. అయితే ఈ సవాళ్లన్నింటినీ ప్రధాని మోదీ చాకచక్యంగా అధిగమించారు. సమయానుకూల నిర్ణయాలతో దేశం సంక్షోభం బారినపడకుండా నివారించారు. పొరుగుదేశాలు శ్రీలంక, పాకిస్థాన్‌కు ఎదురయిన దుస్థితి భారత్‌కు రాకుండా అడ్డుకున్నారు. మొదటిదఫాలో చేపట్టిన మేకిన్ ఇండియా వంటి ఫలితాలు ప్రభావం చూపాయి.మరోపక్క విదేశాంగవిధానంతో అంతర్జాతీయంగా భారత్‌ను బలీయంగా మార్చారు. పాకిస్థాన్ సైతం భారత్‌ను ప్రశంసించేస్థితిలోకి తీసుకెళ్లారు. సంస్కరణలున వేగవంతం చేసి సంపద సృష్టించారు. విశాలమైన రహదారుల నిర్మాణం, వందేభారత్ రైళ్లు, డిజిటల్ లావాదేవీలు, పారిశ్రామకరంగాలకు ప్రోత్సాహం వంటివాటితో ప్రజల జీవనవిధానంపై ప్రభావం చూపారు. ఫలితంగా కొత్త ఇండియా ఆవిర్భావానికి బాటలు వేశారు.అయితే పదేళ్లు వరుసగా అధికారంలో ఉండడంతో పాటు మతానికి ప్రాధాన్యత పెరిగిందన్న ఆరోపణలు, సంపద అందరికీ సమానంగా పంపిణీ కావడం లేదన్న విమర్శలు, ధరల పెరుగుదల, ప్రభుత్వరంగంలో ఉద్యోగాల కొరత, రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడ్డ ప్రభుత్వాల్లో జోక్యం చేసుకోవడం, అదేపనిగా జరిగిన సీబీఐ, ఐటీ దాడులు వంటివి ..బీజేపీపై ఊహించిన దానికన్నా వ్యతిరేకతను పెంచాయి.అవినీతి ఆరోపణలు ఉన్నవారిని పార్టీలో చేర్చుకోవడం, పాలన ఒకే చోట కేంద్రీకృతమయిందన్న భావన వంటివి విమర్శకులకు పని కల్పించాయి. సొంతంగా 370 సీట్లు సాధించడమే లక్ష్యమని ఎన్నికల కురుక్షేత్రంలో దిగినప్పటికీ.. ఈ పరిస్థితులన్నింటినీ గమనించిన ప్రధాని మోదీ పొత్తుల విషయంలో ఎవరికీ అందని ఎత్తులు వేశారు. ఆయన వ్యూహాలతో ఒకే దెబ్బకు రెండు పిట్టలన్న చందంగా ఎన్డీఏ కూటమిని బలపడడంతో పాటు ఇండియా కూటమి బలహీనపడి? మూడోసారి మోదీ దేశప్రధాని అయ్యేందుకు మార్గాన్ని సుగమం చేసింది.యూపీఏ కూటమి ఇండియాగా పేరు మార్చుకుని? అనేక పార్టీలను కలుపుకుపోయింది. ఆ కూటమి ఏర్పాటయినప్పుడు.. బలంగానే కనిపిం చింది. అయితే ఇండియా కూటమికి, ఎన్డీయే కూటమికి ఒకే ఒక తేడా ప్రధానిమోదీ. ఆ ఒక్క తేడానే బీజేపీని మరోసారి ఢిల్లీ పీఠంపై కూర్చోబెట్టిం ది. ఇండియా కూటమి గెలిస్తే..దేశ ప్రధాని ఎవరో ఎవరికీ తెలియదు. చెప్పే ధైర్యంకూడా కూటమిలోని పార్టీలకు లేదు. ఇంకా చెప్పా లంటే.. ఇండియా కూటమిలోఉన్న ప్రతి పార్టీ అధినేతా ప్రధాని అభ్యర్థి రేసులో ఉన్నవారే.అలాగే ఇండియా కూటమిలో ఎందరున్నా ఆకూటమి ముఖచి త్రంగాకనిపించేది కాంగ్రెస్సే.కానీ కాంగ్రెస్ పెద్దన్న పాత్ర పోషిస్తే..ఒప్పుకోవ డానికి కూటమిలోని ఏ పార్టీ సిద్ధంగా లేని విచిత్ర పరిస్థితి. రాహుల్ గాంధీ కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నప్పటి కీ..ఆయనను ప్రధాని అభ్యర్థిగా హస్తంపార్టీ బయటకు చెప్పలేకపోయి ంది. ఇక మిగిలిన పక్షాల నోటివెంట రాహుల్ మాటే రాలేదు. మోదీ అభ్యర్థిత్వంపై ఎన్డీఏలోని పక్షాలన్నింటికీ ఏకాభిప్రాయం ఉంది.

## ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలుబైక్ ర్యాలీలతో హోరెత్తిన

# ఉమ్మడి ఖమ్మంజిల్లా రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 28)ఖమ్మం : వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.ఖమ్మం, కూసునుంచి క్యాంపు కార్యాలయాల్లో.మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బాణోతు విజయబాయి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, భీమనాథుల అశోక్ రెడ్డి, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సహా వందలాది మంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జెండా ఊపి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు.ఖమ్మం, పాలేరు నియోజకర్గాల్లో,ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడి వద్ద రక్తదాన శిబిరాన్ని, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, రాజీవ్ గృహకల్పలో రూరల్ మండల కమిటీ, పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనకల్, ముదిగొండ మండలాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలుప్రారంభమయ్యాయి. పోటీల ముగింపు రోజున విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బహుమతులను నిర్వహకులు తెలిపారు.







# సామాజిక సేవా కార్యక్రమాలలో సేవాదళ్ కార్యకర్తలు ముందుండాలి

### కాంగ్రెస్ పార్టీ విస్తరణలో సేవాదళ్ కార్యకర్తలు ముఖ్య పాత్ర పోషించాలి
### తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మహంకాళి దాసు
### సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన సూర్యాపేట జిల్లా సేవాదళ్ సర్వసభ్య సమావేశం






తెలంగాణ పత్రిక సూర్యాపేట అక్టోబర్ 28 : సామాజిక సేవా కార్యక్రమాలలో సేవాదళ్ కార్యకర్తలు ముందుండాలని, కాంగ్రెస్ పార్టీ విస్తరణకు సేవాదళ్ కార్యకర్తలు తమ వంతు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మహంకాళి దాసు అన్నారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఆలేటి మాణిక్యం అధ్యక్షతన జరిగిన జిల్లా సేవాదళ్ సర్వసభ్య సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవాదళ్ సంస్థ మహారాష్ట్ర లోని నాగపూర్ లో 1923 వ సంవత్సరంలో స్థాపించబడిందని, జాతిపిత మహాత్మా గాంధీ ప్రబోధించిన అహింస, సత్యాగ్రహం, స్వదేశీ భావజాలంతో సేవాదళ్ పనిచేస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో సేవాదళ్ కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని రాబోయే గ్రామ పంచాయతీ, ఎంపిటీసి, జెడ్పిటిసి ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే ప్రతి సేవాదళ్ కార్యకర్త కు పార్టీ లో గుర్తింపు వుంటుందని రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేందర్ సూచనల మేరకు ప్రతి నియోజకవర్గం, మండలాలు, గ్రామాలలో సేవాదళ్ కమీటిలు ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ నెల 20 వ తేదిన హైదరాబాదు లో జరిగే సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, 37 వ వార్డు కౌన్సిలర్ భైరు శైలేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు శభరినాథ్, జిల్లా మహిళా సేవాధళ్ అధ్యక్షురాలు శకుంతలా రెడ్డి, సేవాదళ్ నియోజకవర్గాల, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# జనహృదయనేత శీనన్నకు నిండా నూరేళ్లు ఆయుషు ఇవ్వాలి

### చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా శీనన్నజన్మదిన వేడుకలు

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 28):-** తిరుమలాయపాలెం ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల హృదయాల్లో కొలువుదీరిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పాలేరు శాసనసభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో జన్మదిన వేడుకలకు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చావా శివరామకృష్ణ హాజరై అందరి సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం భారీ ర్యాలీ మధ్య వైద్య విధాన పరిషత్ చేరుకొని వైద్యులు సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చావా శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆయన చేసే ప్రతి పని విజయవంతం కావాలని భగవంతుని ప్రార్థిస్తూ శీనన్న పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ మండల నాయకులు తాటికొండ కిరణ్ పోట్ల కిరణ్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ గూగుల్ అంబేద్కర్ సిరిగద్దే ఉపేందర్ కొలిచలం వెంకటేశ్వర్లు కొమ్ము భాస్కర్ పర్వతనేని నాగులు జడల రమేష్ మహేష్ తిమ్మడి వెంకట్ రావూరి యాకోబ్ రావు షేక్ జానీ సలీం తొడ్డ గురవయ్య బెల్లం రాము పెన్నం సుధాకర్ రెడ్డి పత్తి నాగేశ్వరరావు మిర్యాల విక్రమ్ రెడ్డి కుమారు పోట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎంబిబిఎస్ సీట్ పొందిన యామిని

# రెడ్డికి సిపిఎం శ్రేణుల సన్మానం

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 28**వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన మేడిపల్లి నాగేశ్వర్ రెడ్డి, లావణ్య దంపతుల కుమార్తె మేడిపల్లి యామిని రెడ్డి ఎంబీబీఎస్ సీటు పొంది సంగారెడ్డి వైద్య కళాశాలలో అడ్మిషన్ పొందింది. విషయం తెలుసుకున్న సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మేడిపల్లి యామిని శాలువాతో సన్మానించిఅభినందించారు. పార్టీ సీనియర్ నాయకులు తుమ్మికుంట భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో కష్టపడి చదివిన యామిని రెడ్డి ఎంబీబీఎస్ సీటు పొందడం గ్రామానికి గర్వకారణం అని అన్నారు. వైద్య విద్యను పూర్తి చేసుకొని గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మానవతా దృక్పథంతో నాణ్యమైన వైద్య సేవ అందించాలని అన్నారు.



కార్యక్రమంలో మండల కార్యదర్శి సభ్యులు మురళి, ఆవాజ్ జిల్లా నాయకులు పెద్ద ఖాజా, శాఖా కార్యదర్శులు ఆశన్న, ఈశ్వర్, మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, నాయకులు వెంకటేష్ గౌడ్, ఏటూరి నరసింహ,మందపురం నరసింహ,రామకృష్ణ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



**లక్షట్టిపేట, అక్టోబర్.28 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)** సాంఘిక సక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అండర్17 విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకే. రామ కళ్యాణి, వైస్ ప్రిన్సిపల్ కే .మహేశ్వర రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత వారం క్రితం నిర్మల్ జిల్లా దిల్వార్పూర్ లో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో లక్షెట్టిపేట గురుకుల విద్యార్థిని ఎస్. బ్లేస్సినా మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 29 నుండి 30 వరకు గోదావరిఖనిలో నిర్వహిస్తారని పిఈటి మమత ఒక తెలిపారు. ఇట్టి విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించారు.

## యాదవుల సాంస్కృతికి ప్రతీక సదర్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక)యాదవుల సాంస్కృతిక ప్రతీక సదర్ అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. పేర్కొన్నారు. రాజకీయ, కుల మతాలకు అతీతంగా మాజీ ఎం పి అంజన్ కుమార్ యాదవ్. ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గ్రౌండ్ లో నిర్వహించిన యాదవ్ సమ్మేళనంలో కార్పొరేటర్ విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి. మరియు కేబినెట్ బృందం పాల్గొన్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. మాట్లాడుతూ యాదవులు కనుల పండుగగా నిర్వహించే సదర్ దీపావళి సందర్భంగా ప్రతి ఏటా జరుగుతుందని, జంట నగరాల్లో అన్ని ప్రాంతాల్లో సదర్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, రాగం అభిషేక్ యాదవ్, గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కిరణ్ యాదవ్, శివరాం యాదవ్, హరీష్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు..

## డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

**- ఆర్టీసీ సిరిసిల్ల డిపో మేనేజర్ ఏ. ప్రకాష్ రావు**



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలోని ప్రయాణికుల నుండి సలహాలు సూచనల కోసం డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని సోమవారం రోజున 11 గంటల నుంచి 12 గంటల వరకు చేపట్టనున్నట్టు సిరిసిల్ల ఆర్టీసీ మేనేజర్ ఏ ప్రకాష్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ప్రయాణికులు తమ సమస్యలు సలహాలు సూచనలు ఇంకా ఏ ఇతర అంశాలైన కూడా తెలియజేయవచ్చునని డిఎం తెలిపారు ఆర్టీసీ ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవడం కోసం 9063403773 ఫోన్ నెంబర్ను సంప్రదించాలని డిఎం తెలిపారు.

## వరద కాలువలో గల్లంతైన వైద్యుడి మృతదేహం లభ్యం



జగిత్యాల జిల్లా / మెట్పల్లి అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక ) జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం విట్టంపేట్ గ్రామ శివారులోని వరద కాలువలో ఆదివారం గల్లంతైన వైద్యుడు ఉదయ్ కిరణ్ రెడ్డి ( 29 ) మృతదేహం అదే గ్రామ శివారులో సోమవారం ఉదయం లభ్యమైంది .. గల్లంతైన వైద్యుడు ఉదయ్ కిరణ్ రెడ్డి మెట్పల్లి పట్టణంలోని యశోద హాస్పిటల్ లో వైద్యుడిగా సేవలందిస్తున్నారు స్వస్థలం వరంగల్ ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పంచనామ నిర్వహించారు.

## స్విమ్మింగ్ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన మాజీ కోచ్ సన్మానించిన రెండో జూన్ వినాయక కమిటీ



మందమర్రి టౌన్ అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక) మంచిర్యాల జిల్లాలోని గడ్డెరగడి లో నివాసం ఉంటున్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మాజీ స్విమ్మింగ్ కోచ్ పప్పు నారాయణ తొమ్మిదవ తెలుగు మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2024 స్విమ్మింగ్ పోటీలలో నాలుగు పతకాలను గెలిపొందాడు. సాధించిన పతకాలలో రెండు గోల్డ్, మరో రెండు బ్రాంజ్ మెడల్స్ ఉన్నాయి. మందమర్రి పట్టణంలోని సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే స్విమ్మింగ్ ఫుల్ లోని మాజీ స్విమ్మింగ్ కోచ్ పప్పు నారాయణ నేపథ్యాన్ని పరిశీలిస్తే కరీంనగర్ జిల్లాలోని మానకొండూరు మండలం వెల్ది గ్రామం. మందమర్రి పట్టణంలోని సింగరేణి అధీనంలోని సి. ఈ. ఆర్. క్లబ్ లోని స్విమ్మింగ్ ఫూల్ లో సింగరేణి ఉద్యోగి గా విధులునిర్వహిస్తూ స్విమ్మింగ్ కోచ్గా పప్పు నారాయణ తనకు ఆసక్తి కలిగిన స్విమ్మింగ్ ను మాత్రం నిత్యం సాధన చేస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో సింగరేణి ఉన్నతాధికారులు గుర్తించి మందమర్రి పట్టణంలోని సిఇఆర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ కు కోచ్ గా నియమించారు. ఎంతో మంది విద్యార్థులకు స్విమ్మింగ్ లో మెలుకువలు నేర్పేవాడు. అతి త్వరలోనే స్విమ్మింగ్ నేర్చుకుని పలు సందర్భాలలో ఏర్పాటైన పోటీలలో రాణించడం జరిగింది సన్మానించిన వారిలో సకినాల శంకర్, దొమ్మటి కుమార్, సకినాల రాజు, రమేష్, హరికృష్ణ, శ్రీనివాస్, సాగర్ పూర్ణచందర్, దోమ్మటి వీరయ్య,తదితరులు పాల్గొన్నారు

# పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**
**- జిల్లా కేంద్రంలో ఉత్సాహభరితంగా కొనసాగిన 2%న% రన్**
**- ఉత్సాహకంగా పాల్గొన్న పోలీస్ అధికారులు,సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు,వాకర్స్.**







సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం రోజున జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం బతుకమ్మ ఘాట్ నుండి గాంధీ,అంబేద్కర్ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమలు చెపడుతున్నామని,అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని, ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని చెప్పారు.ప్రతీ ఒక్కరి ఆరోగ్య రక్షణకు వ్యాయామం చేయడం ముఖ్యమని,మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉండడానికి వాకింగ్,వ్యాయామం,యోగ ప్రతి నిత్యం చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు.యువత చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు.అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన 2కె రన్ లో ప్రజలు, విద్యార్థులు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. 2కె రన్ లో అందరితో పాటుగా పాల్గొని పూర్తి చేసిన ఇద్దరు మహిళలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి అందరూ ఆదర్శంగా తీసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో అధనవు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు కృష్ణ, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, పాలిటెక్నిక్ ,%జీచీఎఖ% కాలేజ్ విద్యార్థులు, పట్టణ యువత ,వాకర్స్ పాల్గొన్నారు.

## నన్నెవరు ఏం చేయలేరు...అందరికి ముడుపులు ఇస్తున్నా...

**-రాజకీయ అధికారుల అండలు నాకు ఉన్నాయి..**
**-బడా డాన్ బరితెగింపు మాటలు**

తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం అక్టోబర్ 28:-గోదావరి నది ప్రక్కన ఎలాంటి అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఏటూర్ గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమంగా మట్టి రవాణా జరుగుతోంది.అక్రమ మట్టి రవాణాపై ప్రశ్నించిన వారిని తనను ఎవ్వరు ఏం చేయలేరని అందరికి ముడుపులు అందుతున్నాయని అదే గ్రామానికి చెందిన రాజకీయ బడా డాన్ చెప్పడం పలువురిని విస్మయానికి గురి చేస్తోంది.ఆదివారం సెలవు దినం కావడంతో మట్టిని టిప్పర్ లో అక్రమంగా తరలిస్తున్నారు. అక్రమ మట్టి రవాణాపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.అక్రమ మట్టి రవాణా డాన్ కు అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో అడింది ఆట పాడింది పాటగా ఏటూర్ గ్రామంలో కొనసాగుతోంది. ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం మట్టి తరలిస్తున్నామని చెబుతున్న..సెలవు దినాల్లో దొంగ చాటుగా తరలించడం, ఏమిటో అర్థం కాని ప్రశ్న...?ప్రశ్నించే వారికి మాములు ఇస్తూ..లేని యడల బెదిరింపులు గురిచేస్తున్నారు.అధికార పార్టీకి సంబంధించిన బడా నాయకుల ప్రోత్సాహంతో జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ బిఆరెస్ పార్టీ నాయకులు బడా డాన్ తో కుమ్మక్కు అయ్యారని, వారి సహకారం ఉందని, అందుకే ఈ విషయంలో అధికారులు వెనకడుగు వేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇష్టా రీతిగా టిప్పర్లలో తరలిస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. అక్రమ మట్టి తరలిస్తున్న విషయంపై తహశీల్దార్ ఫోన్ లో సంప్రదించగా లిఫ్ట్ చేయలేదు.తరువాత ఆర్ ఐ గణేష్ ను ఫోన్ లో వివరణ కోరగా... తమకేమీ సంబంధ లేదని, మట్టి



తరలిస్తున్న ఫోటోలు పెట్టండని చెప్పారు. ఇప్పటికైనా అక్రమ మట్టి రవాణాకు అడ్డుకట్ట వేస్తారా....లేదా... అక్రమ రవాణా నాయకుల ఆగడాలకు రెవెన్యూ అధికారులు ఆజ్యం పోస్తారా అన్నది ప్రశ్నర్థికంగా మారింది.

## పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం

**- రక్తదానం చేయండి ప్రాణ దాతలుగా నిలవండి**
**- రక్తదానం చేయడానికి అందరు ముందుకు రావాలి.**
**- పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.**

పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-28 (తెలంగాణ పత్రిక):పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజి) హాజరై పోలీస్ అధికారులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,అమరవీర జవానులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రక్తదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని



ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణ దాతలుగా మారాలని అన్నారు. అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు. సకాలంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు. శిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువత 400 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం ఎంతో



అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. సీపీ రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసిపి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపెల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది, లయన్స్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

**- పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ**

మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక)రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటరు గా నమోదు చేసుకోవాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ కోరారు. సోమవారం మహబూబాబాద్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ అన్ని మేనేజ్మెంట్ లోని ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలన్నింటిని పిఆర్టియు పరిష్కరిస్తుందని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో మంచి ఫిట్మెంట్ తో కూడిన పిఆర్సి రావడానికి ,కేజీబీవీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ రావడానికి పిఆర్టియు కృషి చేస్తుందని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలో నూతన టైం టేబుల్ వల్ల ఏర్పడిన సమస్య ,డైట్ చార్జీల ,కాస్మోటిక్ చార్జీల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా పిఆర్టియు కృషి చేస్తుందని ఆయన అన్నారు. గురుకుల



ఉపాధ్యాయులకు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయిములకు హెల్త్ కార్డులు, 010 ద్వారా వేతనాలు, ఇప్పిస్తుందని ఆయన అన్నారు, ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ఈ ప్రాంత వాసి అయినటువంటి పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి పి ఆర్ టి యు వ్యవస్థాపకులైన శ్యామల యాదగిరి పురిటి గడ్డ రుణం తీర్చుకోవాలన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జేఎన్టీయూ



ఇంజనీరింగ్ కళాశాల, గవర్నమెంటు మెడికల్ కళాశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ,మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ లలో, ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు బి.గీత , కల్లెం వెంకటరెడ్డి, గుగులోత్ హల్య నాయక్, కల్లెం లక్ష్మారెడ్డి, మండల బాధ్యులు భూక్యా రామోజీ నాయక్, కాపరబోయిన సుజాత ,మండల బాధ్యులు నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు మెరుగైన వైద్యం అందిస్తాం

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు**

**- అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన శ్రీధర్ బాబు**



పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-28 (తెలంగాణ పత్రిక):కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికలు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రములోని కే.జి.బి.వి విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి పరామర్శించారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ముత్తారం మండలంలోని కే.జి.బీ.విలో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది బాలికలను తరలించి 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని అన్నారు.బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఐవి ఫ్లూయిడ్స్, స్టెరాయిడ్స్ మొదలగు చికిత్సను అందించామని అన్నారు. కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే మెడికల్ హిస్టరీ ఉందని, వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు.ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లి దండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. బాలికలు ఒకేసారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, భవిష్యత్తులో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అమ్మాయి పల్లి బుకీపరును తొలగింపు

వనపర్తి జిల్లా,చిన్నంబావి ప్రతినిధి,(తెలంగాణ పత్రిక)28 వనపర్తి జిల్లాచిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో శ్రమలక్ష్మీ మహిళా సంఘం సభ్యులు మా సంఘం గత 20 సంవత్సరాల పైబడిన సంఘము. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు వీపనగండ్ల లలో 20 సంవత్సరాల నుంచి లోన్లు తీసుకోవడం కట్టుకోవడం జరుగుతుంది. మా శ్రమలక్ష్మి సంఘం పేరు చెప్పి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జటప్రోలు బ్రాంచ్ లో పాత శ్రమలక్ష్మి సంగం పేరు చెప్పి కొత్త సభ్యులకు 10 లక్షల రూపాయల బ్యాంకు లోను బుక్కీపర్ గారు ఇప్పించడం జరిగింది. మా శ్రమలక్ష్మి సంఘం పేరు మీద ఎలా లోను ఎత్తిస్తారు తీర్మానం లేకుండా సభ్యుల సంతకాలు లేకుండా ఎలా లోను ఎత్తిస్తారు అని అధికారులను నిలదీయడం జరిగింది. మా సంఘానికి అన్యాయం జరిగిందని 25- 7 -2024 తేదీ రోజున ఏపిఎం మద్దిలేటి , సీసీ తిరుపతయ్య కి కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ కంప్లైంటుకు స్పందించిన ఏపీఎం మద్దిలేటి, డిపిఎం భాష నాయక్ 14 -8 -2024 రోజున అమ్మాయి పల్లి గ్రామానికి వచ్చి శ్రమలక్ష్మీ మహిళా సంఘం సభ్యులు ఇచ్చిన కంప్లైంట్ పై విచారణ చేయడం జరిగింది. అనంతరం గ్రామంలోని శ్రమలక్ష్మీ మహిళా సంఘం సభ్యులు చేసిన ఆరోపణలను, గ్రామంలోన ప్రజాల వివరాలను సేకరణ చేసిన తర్వాత జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అమ్మాయి పల్లి గ్రామంలో జరిగిన మహిళా సంఘాలలో జరిగిన అవకతోవకలపై విచారణ చేయాలని అధికారులతో కూడిన ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలోని అధికారులు అమ్మాయి పల్లి గ్రామానికి వచ్చేముందు అమ్మాయి పల్లి గ్రామ బుక్కీపర్ కి సమాచారం ఇస్తూ పూర్తి ఆధారాలతో, రికార్డులను తీసుకొని రచ్చకట్ట దగ్గరికి రావాలని సమాచారం ఇవ్వడం జరిగింది. బుక్ కీపర్ గారు అధికారులు సమాచారం ఇచ్చిన స్పందించకపోవడం విచారణకు రాకపోవడంతో అధికారులు గ్రామంలోని శ్రమలక్ష్మీ మహిళా సంఘం సభ్యులను మరియు ఇతర సంఘ సభ్యులను కలిసి పూర్తి విచారణ చేసి, ఆధారాలు సేకరించి సమగ్ర విచారణ చేసి గ్రామంలో జరిగిన మహిళా సంఘాల్లోని అవినీతి అక్రమాలను ప్రజల ద్వారా వివరణ తెలుసుకొని సమగ్ర విచారణ రిపోర్టు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విచారణ రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంక్వయిరీ కమిటీ అధికారులు ఇచ్చిన నివేదిక రిపోర్టు ఆధారంగా గ్రామంలోన అవినీతి అక్రమాలపై ఆరా తీసి పూర్తి సమగ్ర విచారణ చేసిన తర్వాత అమ్మాయి పల్లి బుక్కీపర్ ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా పనిచేశారని గుర్తించి బుక్కిపర్ ని 23 -10 -2024 రోజున విధులనుంచి తొలగించడం జరిగిందనీ డిపిఎం భాషనాయక్,ఏపిఎం మద్దిలేటి,వివరణ ఇచ్చారు.

# పిల్లలు లేని అంగన్వాడి కేంద్రం ఆయమ్మనే టీచరైన అంగన్వాడీ కేంద్రం

తెలంగాణ పత్రిక ప్రతినిధి 28 అక్టోబర్ సోమవారం,మహబూబ్నగర్ జిల్లా. నవాబుపేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రాలలో ఆశ్చర్యపోయే సంఘటన చేసుకుంది. అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించడం లేదని ఒక అంగన్వాడీ కేంద్రంలోని అయితే కనీసం ఇద్దరు ముగ్గురు పిల్లలు కూడా కనిపించారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు టీచర్ లు ఉండాల్సి ఉండగా వారుసమయానికి రాకుండా ఇష్టానుసారంగా వస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాగైతే అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు చదువులు ఇలా కొనసాగితే ఎలా గని స్థానిక ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు .ఈ విషయమై సోమవారం రోజున తెలంగాణ పత్రిక విలేకర్ ఉదయం 9:50నిమిషాల సమయంలో వెళ్లి చూడగా ఒక అంగన్వాడి సెంటర్లో ఆయాగ పనిచేసే ఆయానే టీచరుగా పిల్లలకు చదువు చెప్పడం కనిపించింది. అక్కడ టీచర్ లేకపోగా ఎప్పుడు వస్తుందని వివరణ కోరగా ఈపాటికి రావాలి సార్. ఈరోజు కొంచెం లేట్ అయినట్లు ఉందని తెలియజేసింది ఆయా. మరో అంగన్వాడి సెంటర్ కి వెళ్లి చూడగా అక్కడైతే కనీసం ఒక్కరు కూడా అంగన్వాడి సెంటర్లో లేకపోవడం ఆశ్చర్యాన్ని కలగజేసింది. టీచర్ కాంతమ్మను వివరణ కోరగా వస్తారు సార్ లేట్ అయితది ఈరోజే లేట్ అయింది అని సమాధానం చెప్పింది.రిపోర్టర్ మళ్లీ తిరిగి 20 నిమిషాల తర్వాత వెళ్ళినాక కూడా అంగన్వాడి లో స్కూల్ పిల్లలు లేకపోవడంతో వివరణ కోరగా పొంతనలేని సమాధానాలు చెప్పుకొస్తున్నారు,కాంతమ్మ టీచర్. మరి బాలింతలకు పిల్లలకు వచ్చే పోషక హార సామాగ్రి ఏమవుతున్నట్టు. గ్రామస్తులు కూడా తీగలపల్లి లోని చర్చి ముందల ఉండే అంగన్వాడి కేంద్రం పెదవి విరుచుకుంటున్నారు.

**సమయపాలన మాటేమిటి...**

జిల్లాలో వివిధ మండలాల పరిధిలో మొత్తం అంగన్వాడి కేంద్రాలు ఆయా సెంటర్లో టీచర్ల సమయపాల పాటించడం లేదని కొందరు అభిప్రాయపడుతున్నారు. 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు టీచర్లు ఉండాల్సి ఉండగా వారు సమయానికి రాకుండా ఇష్టానుసారంగా వస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి పళ్ళు చోట్ల అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలే అన్నీ చూసుకుంటున్నట్లు సమాచారం.

**క్షేత్రస్థాయిలో నెరవేరని లక్ష్యాలు...**

పోషణలోపంతో బాధపడుతున్న చిన్నారులు బాలింతలు గర్భిణులను గుర్తించి వారికి పోషక విలువలు అలహారాన్ని అందించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తోంది అయితే ఈ క్షేత్రస్థాయిలో ఈ లక్ష్యాలుమాత్రం నీరుగారి పోతున్నాయని అభిప్రాయలు వ్యక్తం అవుతున్నాయి. పలుకేంద్రాల్లో,

## మల్లంరాజు పార్ధివదేహానికి నివాళు లు అర్పించిన ఎంపీలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కొల్గూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ మల్లంరాజు మృతిచెందిన విషయం తెలుసుకుని ఇరువురు తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు కొల్గూరు గ్రామానికి సోమవారం చేరుకున్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావులు కలిసి మల్లంరాజు పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మల్లంరాజు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

**- మల్లంరాజు భౌతిక దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన ప్రతాపరెడ్డి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక): మాజీ ఎంపీపీ, తాజా మాజీ సర్పంచ్ మల్లంరాజు గజ్వేల్ నియోజకవర్గానికి ముఖ్యంగా కొల్గూరు గ్రామానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మండలంలోని కొల్గూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, తాజామాజీ సర్పంచ్ మల్లంరాజు గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కర్ణాటకలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి సోమవారం మల్లంరాజు భౌతికదేహానికి పూలమల వేసి, నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పించి ఓదార్చారు. కుటంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మల్లం రాజుగారు పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతునితో కోరుకున్నానని తెలిపారు. మల్లంరాజు కొల్గూరు గ్రామానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన హయాంలో కొల్గూరు గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఆయన చేసిన సేవలను ఈ గ్రామం ఎన్నటికీ మర్చిపోదని పేర్కొన్నారు.



## రైతు సమస్యలపై సిపిఐ(ఎంఎల్)వినతి



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 28:ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ ఎండి అబ్దుల్ రహమాన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ.. వడ్లకు తక్షణమే రూ.500 బోనస్ చెల్లించాలన్నారు.పూర్తిస్థాయిలో రుణమాఫీ, పంటలు ప్రభుత్వమే కొనాలని, చిన్న సన్నకారు రైతులందరికీ వెంటనే రైతు భరోసా ఇవ్వాలన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఈనెల 24 నుంచి 31 వరకు మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో చేపట్టే ఆందోళనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు యాకయ్య,వెంకన్న, రమేష్, మోష,కేశవులురామోజీ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయల సంక్షేమానికి పీఆర్టీయు టీఎస్ కృషి...

**- పీఆర్టీయు టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి**

**- అనారోగ్యంతో మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి రూ. లక్ష రూపాయలు ఆర్థిక సాయం**

నంగునూరు, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధ్యాయల సంక్షేమానికి పీఆర్టీయు టీఎస్ కృషి చేస్తోందని ఆ సంస్థ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి రాజిరెడ్డి సిద్దిపేట అర్బన్ మండలంలోని కృష్ణసాగర్ ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న (ఎస్ జీ టీ గా) పని చేస్తూ అనారోగ్యంతో చనిపోయారు. రాజిరెడ్డి పీఆర్టీయు టీఎస్ లో క్రియాశీల సభ్యత్వం(యాక్టివ్ మెంబర్షిప్) తీసుకున్నారు. పీ ఆర్ టీ యు టీ ఎస్ రాష్ట్ర శాఖ ఉపాధ్యాయ సంక్షేమ నిధి నుంచి ఒక లక్ష రూపాయలను మంజూరు చేసింది. ఈ డబ్బులకు సంబంధించిన చెక్కును పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ, పీ ఆర్ టీ యు టీ ఎస్ ఎం ఎల్ సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పీ ఆర్ టీ యు టీ ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ మాట్లాడుతూ టి ఆర్ టి యు టీఎస్ విద్యా రంగ సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధ్యాయ సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేసేలా తన సంస్థ పనిచేస్తుందన్నారు. దీనిలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలకు ఉచిత విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య కార్మికుల నియామకం తో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడంలో ఎల్లప్పుడూ ముందున్నామన్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపత్కాలంలో ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకునేందుకు ఉపాధ్యాయ సంక్షేమ నిదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పి ఆర్ టి యు టి ఎస్ లో క్రియాశీల సభ్యత్వం (రూ.500ల యాక్టివ్ మెంబర్షిప్) పొందిన ఉపాధ్యాయులు మరణించినప్పుడు ఉపాధ్యాయ సంక్షేమనిధి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు ఎర్ర పార్థసారథి, రామస్వామి, వంగ వెంకట్రామిరెడ్డి, సురేందర్ రెడ్డి, ఒగులం రాజిరెడ్డి, ఎ .జనార్దన్ రెడ్డి, కోరె రాములు, నరసింహారెడ్డి, యాదగిరి, వంగ శ్రీనివాసరెడ్డి, రామరాజు, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, రజనీకర్ రెడ్డి, మల్లారెడ్డి, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ దీపాలకు కనెక్షన్ ఏర్పాటు చేయాలి::కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**- సిరిసిల్ల రెండో బైపాస్ రహదారి పరిశీలన**

**- రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28, రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సిరిసిల్ల రెండో బైపాస్ రోడ్డులోని చంద్రంపేట జంక్షన్ వద్ద విద్యుత్ దీపాలకు కనెక్షన్ ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల నుంచి కోనరావుపేట మార్గంలో చంద్రంపేట జంక్షన్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ రహదారి వెంబడి విద్యుత్ దీపాలకు వెంటనే విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సెస్ అధికారులకు సూచించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇక్కడ సిరిసిల్ల మున్సిపల్ డీ.ఈ. వాణి, ఏఈ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## సుధా పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో టై,బెల్టుల పంపిణీ

నూతనకల్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక) నూతనకల్ మండలం ఎడవెల్లి గ్రామంలో మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల ఎడవెల్లి విద్యార్థిని, విద్యార్థులకు గాజుల చంద్రశేఖర్ డాక్టర్ (సుధా పిల్లల హాస్పిటల్) టై మరియు బెల్టులు ,రెండు గ్రీన్ బోర్డ్ లు పాఠశాల కు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొచ్చెర్ల బాబు ముఖ్య అతిథి గా విచ్చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రామ్మోహన్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ఏర్పుల రామతార, సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.కే.సైదులు,జలగం ఏక స్వామి,బయ్య దేవేందర్,డి.కలమ్మ, జలగం అబ్రహం, టీ .ఉమ

# పశుగణన రూపకల్పనకు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక): పశువుల సమగ్ర సమాచారం అందించి పశుగణన రంగ పథకాల రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో 21వ అఖిల భారత పశుగణన తెలంగాణ పోస్టర్ ను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024 అక్టోబర్ 25 నుండి 2025 ఫిబ్రవరి 28వరకు 4 నెలలు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు ఇంటింటికి తిరిగి పశువుల వివరాలను సేకరిస్తారని ఈ సేకరణలో పశువులతో పాటు గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, కోళ్ల వివరాలను కూడా సేకరిస్తారని అన్నారు. పశుగణన పూర్తయిన తర్వాత వాటి సంఖ్య ఆధారంగా వ్యాక్సిన్లు, సబ్సిడీ దాన మరియు ఇతర పథకాల రూపకల్పన ప్రభుత్వానికి



సులభంగా అవుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు వారికి వద్దకు వచ్చే పశు గణన అధికారులకు వారి వద్ద ఉన్న పశువుల వివరాలను సంపూర్ణంగా అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ




కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్.జగత్ కుమార్ రెడ్డి, పశువర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం



**- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం**
**- తపస్ రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటరమణా రావు**

కోడిమ్యాల ప్రతినిధి అక్టోబర్28.(తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండల శాఖ. జగిత్యాల జిల్లా పెండింగ్ సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పణ.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమంలో భాగంగా తేదీ.28/10/2024 సోమవారం రోజు కొడుమ్యాల మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.పెండింగ్ బిల్లులు కరువు భత్యం మరియు పిఆర్సి అమలు వంటి సమస్యలపై తపస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తీసుకున్న నాలుగు దశల ఉద్యమంలో భాగంగా ఈరోజు భోజన విరామ సమయంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తాసిల్దారు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. తపస్ మండల ప్రధాన కార్యదర్శి అంకం రాజా గంగయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణా రావు మాట్లాడుతూ పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న కరువు బత్యాన్ని ప్రకటించాలని ,ఐదు డిఏలు పెండింగ్లో ఉంటే కేవలం ఒక డిఏ ప్రకటించి ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరి స్తుందని ఇది సరైన పద్ధతి కాదని మిగతా పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ విడుదల చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో తపస్ జగిత్యాల జిల్లా కార్యదర్శి గోనెపల్లి శ్రీనివాస్ ,మన్మధ రెడ్డి ,కళ్యాణ్ ,ప్రవీణ్ రెడ్డి.బొమ్మ సురేష్.క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృత్తతలు తెలిపిన జె ఏ సి నేతలు

**- ఉద్యోగులపై ఉన్న మమకారానికి కృతజ్ఞతలు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి /ఖమ్మంక్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డి ఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు యుద్యోగ సంఘాల నేతలు కృత్షతలు తెలిపారు. రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతీ అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు అలోచించి డి ఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి , ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసొపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు. ఆదివారం ఖమ్మం లోని ప్రజాభవన్ లో ఆయన్ను టి ఎన్ జి ఓస్, టి జి ఓ, జె ఏ సి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జె ఏ సి నాయకులు భట్టిని శాలువాతో సన్మానించి కృత్షతలు తెలియజేసారు. అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. . ఈ కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ కార్యదర్శి దేవరకొండ సైదులు, టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టి ఎన్ జి ఓ ఎస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్,



ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

**- ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే**

రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉపాధ్యాయుడి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ భాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డి ఏ లే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామని తమ దృష్టికి తీవాల్సిన భాధ్యత సంఘాలపై ఉందని ఆ భాధ్యత మరువవద్దని హితవుపలికారు...

# ప్రజావాణి దరఖాస్తుల సమస్యలు వెంటనే వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక)సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్నా దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సమాచారం అందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,ఈ సోమవారం గార్ల మండలం,పుట్టకోటబజార్ కు చెందిన మోతుకూరి స్వరూపారాణి,తాను కొనుగోలు చేసిన ఇంటిని గ్రామపంచాయతీ రికార్డులోకి నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.కేసముద్రం మండలం, బెరివాడ గ్రామానికి చెందిన, బానోతు పద్మ తనకు రుణమాఫీ కాలేదని, రుణమాఫీ చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు.నెల్లికుదురు మండలం, శ్రీరామగిరి గ్రామం కు చెందిన, ప్రశాంత్, నరేష్, కృష్ణ, ప్రవీణ్, వాస్తవ్యులు యూపీఎస్సీ స్కూల్ కి ప్రహరీ గోడ నిర్మాణం,మౌలిక వసతులు కల్పించాలని దరఖాస్తు చేశారు.కురవి మండలం, సుదనపల్లి కి చెందిన వై.చంద్రకళ, తనకు గృహజ్యోతి పథకం గ్యాస్ సబ్సిడీ రావడంలేదని పథకం అమలకు దరఖాస్తు చేసుకున్నారు.కేసముద్రంకు చెందిన,



మహమ్మద్ సర్వర్ ఖాన్, ఆసరా పెన్షన్ పథకం ద్వారా నూతన వృద్ధాప్య పెన్షన్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారు. పెద్దవంగర మండలం పోచంపల్లికి చెందిన, కోటగిరి రజిత, తన భర్త ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ చనిపోయారని, ఆ ఉద్యోగం ఇప్పించుటకూ, దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రంకు చెందిన పొనుగంటి విష్ణువర్ధన్, అమీనాపురంగ్రామంలో రేషన్ డీలర్ ను నియమించాలని, అంతర్గత రోడ్ల మరమ్మతులు, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రతి గ్రామంలో విలేజ్ లీగల్ సెల్ ఏర్పాటు చేయాలనీ, కేసముద్రంలో ప్రభుత్వ స్థలాలను పరిరక్షణకై బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో దరఖాస్తు చేశారు.నెల్లికుదురు మండలం,



వావిలాల గ్రామంకు చెందిన గోగుల.సోమలింగమ్మ, తనకు బోదకాలు ఉందని పెన్షన్ ఇప్పించుటకు దరఖాస్తు చేసుకున్నారు.ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు ( 91) వచ్చాయని, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి,డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఆర్అండ్బి ఈఈ బీమ్లా నాయక్, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, డిహెచ్ఓ మరియన్న, జిల్లా మైన్స్ అధికారి వెంకటరమణ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో 24 సినిమా ముహూర్తం షాట్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక) ఉప్పల్ భగయత్ ఎంటిఎ లేఔట్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో పూజల అనంతరము సినిమా ముహూర్తం షాట్ కు ఎం రమాకాంత్ రెడ్డి దర్శకత్వం చేయగా, బొమ్మల సుధాకర్, కంచం మీద శివయ్య కెమెరా స్విచ్ ఆన్ చేశారు ఆలయ అర్చకులు చిర్వ సుమన్ శర్మ అమ్మవారికి అభిషేకం చేసి స్క్రిప్టు పూజ చేసి చిత్ర దర్శకుడు రమేష్ మెండే కు స్క్రిప్ట్ అందజేశారు, హీరో అశోక్ చక్రం, వర్షిని హీరోయిన్ గా నరసింహారెడ్డి జి రతన్ అనురాగ్ ఏఎస్ రావు, కాళీ చరణ్, రవి, నటీనటులుగా ఫైట్స్ తుఫాన్ సంగీతం సంగీతం విజయ్ కెమెరా ఆర్థర్ కరణ్, దర్శకత్వ శాఖలో దాసరి వినీత్ ఏ ఎస్ రావు, మేకప్పు హరి వంశీ, నిర్మాతగా ఆనంద నరసింహారెడ్డి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు,

# విద్యారంగ సమస్యలపై తమకు అవగాహన ఉంది

కొడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 28. (తెలంగాణ పత్రిక)విద్యారంగ సమస్యలపై తమకు అవగాహన ఉందని.సమాజంలో విద్యా వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఎంతగానో ఉందని రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బడుగు బలహీన వర్గానికి చెందిన అభ్యర్థి న్యాంతాబాద్ జనార్ధన్ అన్నారు.సోమవారం జగిత్యాలలోని శివాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గతప్రభుత్వాలే గాని నేటి ప్రభుత్వలే గాని విద్యారంగ సమస్యలను పట్టించుకోవడంలేదని గత మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్మెంట్ చెల్లించలేక రోడ్డుపై బైఠాయించవలసిన పరిస్థితి నెలకొందని తెలిపారు.తమను ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యారంగ సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించే గొంతుగా నిలుస్తానని ఆయన అభిప్రాయ వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుక లేకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని అతను ఆవేదన వ్యక్తం చేశారు.నిర్లక్ష్యానికి గురైనటువంటి వర్గానికి తోడ్పాటు అందించి వారి అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్సీ



ఎన్నికల బరిలో నిలుస్తున్నానని పేద ప్రజల సంక్షేమం కోసం నిరుద్యోగుల కోసం నిరంతరం అహర్నిశలుగా శ్రమిస్తానని జనార్దన్ అభిప్రాయ వ్యక్తం చేశారు.నేటి సమాజంలో పట్టభద్రులు కీలకంగా వ్యవహరిస్తున్నారని నిర్ణయాత్మకమైన పాత్రలలో నిలుస్తూ ప్రభుత్వాన్ని ఆలోచింప చేస్తుందని ఆయన పేర్కొన్నారు.పట్టభద్రులు ఓటు నమోదుకు 9505061212 9505025257 నెంబర్లకు సంప్రదించాలని కోరాడు.

## పొనుగోటికి శంకర్ నాయక్ పరామర్శ..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 28:లోని ఎర్రబెల్లి గూడెం పి ఎస్ ఎస్ చైర్మన్ పొనుగోటి దేవేందర్రావుకు ఇటీవల మాతృవియోగం జరిగింది. సోమవారం జరిగిన దశదినకర్మకు మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, చిన్ననాగారానికి చెందిన బొంపెల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బత్తిని గౌడ్ లతో కలిసి హాజరై స్వర్గీయ సుగుణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్రావును, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్య వచనాలు చెప్పారు. బొమ్మెర అనిల్,గడ్డల రాము,పబ్బోజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలి

**- ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- 154 దరఖాస్తుల రాక**



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ప్రజావాణి అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలన్నారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మించిన బహుళ అంతస్థుల భవనాలు కూల్చివేయాలి

**- ఆదివాసి సంక్షేమ పరిషత్**



( తెలంగాణ పత్రిక), వెంకటాపురం, అక్టోబర్ 28 వెంకటాపురం. మండల కేంద్రంలో సోమవారం ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు అధ్యక్షనలో సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో వలస వచ్చిన గిరిజనేతరులు యదేచ్ఛగా బహుళ అంతస్తులు పుట్టగొడుగుల వలె పుట్టుకొస్తున్న వలస గిరిజనేతరుల షాపింగ్ కాంప్లెక్స్ లు కడుతున్న గిరిజనేతరులకు ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో ఆదివాసులకు అందవలసిన హక్కులు, చట్టాలు,అభివృద్ధి ఫలాలను అందని ద్రాక్ష లాగా మింగేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలకు గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్ అధికారులు ఎలా అనుమతులు జారీ చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి 1/70(డి) ప్రకారం అక్రమ వ్యాపార దుకాణాలు మరియు కాంప్లెక్స్, బహుళ అంతస్తుల నిర్మాణాలను నిరోధించే అధికారం ఉన్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారని మండిపడ్డారు. రెవిన్యూ అధికారులు, గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి మార్పు లేనందున జిల్లా పాలనా అధికారి దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు.అక్రమంగా బహుళ అంతస్తులు నిర్మించిన గిరిజనేతరులపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటి రాంబాబు, బొగ్గుల పాపయ్య, సున్నం గోపాల్, పూనేం సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు



జహీరాబాద్, అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక ) సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణ పరిపాల సంఘ పరిధిలో గల ఇమ్రాన్ ఖాన్ చెల్లెలు ఆదివారం రాత్రి పటేల్ గార్డెన్ లో కుటుంబ సభ్యుల మధ్య భాజా భజంతరులతో ఘనంగా వివాహ వేడుకలు నిర్వహించారు. వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు అందరూ కలిసి వధూవరులను పూలమాలలు వేసి అలైబలై కార్యక్రమం నిర్వహించి వధూవరులను ఆశీర్వదించారు .ఈ వివాహ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఏండి.మోసిన్ ఖాన్, ఎండి సాజిద్ ఖాన్, ఎండి. ఖలీదిఖాన్, ఎండి. వసీంఖాన్, ఎండి. అస్లాం ఖాన్, ఎండి. నసీబ్ ఖాన్, ఏండి. అబ్దుల్ ఖాన్, ఎండి. ఇమ్రాన్ ఖాన్, ఎండి. అయుబ్ అలీ, ఎండి.అయూబ్ ఖాన్, కుటుంబ సభ్యులు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సంగారెడ్డి జిల్లా. ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు మహమ్మద్ ఖదీర్ అహమ్మద్, విలేఖరి రాజు స్వామి, జ్యోతి న్యూస్ విలేఖరి సంజీవ్ కుమార్ గజ్రే, సూర్య దిశ విలేఖరి మహా రుద్రయ్య స్వామి, మహమ్మద్ హబీబ్, మహమ్మద్ అహమ్మద్, మహమ్మద్ ఇర్ఫాన్, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ హితం కోసం బిజెపిలో చేరండి గంగారెడ్డి



మెటుపల్లి,అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక ) దేశ హితం కోసం బీజేపీ లో సభ్యత్వం తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి అన్నారు.. మెట్టుపల్లి పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదుపై సోమవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు కోరుట్ల నియోజకవర్గంలో 30 వేలకు పైగా సభ్యత్వ నమోదు చేయించిన స్థానిక నాయకులను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాష్ రెడ్డి నాయకులు నరేందర్ రెడ్డి శ్రీనివాస్ నవీన్ రమేష్ తదితరులున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



తెలంగాణ పత్రిక ఆసిఫాబాద్ అక్టోబర్ 28 ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన యువకులు నేడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టిపిసిసి మెంబర్ అర్షద్ హుస్సేన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జంగిటి మల్లేష్,బొల్ల బోయిన శేఖర్,ఇగురపు వెంకటి,పురం వైకుంఠం,షెల్ముఖ చారి,రాజలింగ్, ఎర్ర శ్రీకాంత్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర నుండి తెలంగాణకు తరలిస్తున్న 80 క్వింటాళ్ల వడ్లను పట్టుకున్న పోలీసులు



ఆసిఫాబాద్ అక్టోబర్ 28:(తెలంగాణ పత్రిక ) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, కాగజ్ నగర్ డిఎస్పీ రామానుజం ఆదేశాలమేరకు కౌటాల సిఐ ముత్యం రమేష్ సూచనలమేరకు చింతలమానేపల్లి మండలం మహారాష్ట్ర సరిహద్దు గూడెం చెక్ పోస్ట్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా మహారాష్ట్ర నుండి తెలంగాణ కు ఐచర్ వ్యాన్ లో తరలిస్తున్న 80 క్వింటల్ల వడ్లను చింతలమానేపల్లి పోలీసులు పట్టుకున్నారు,పట్టుకున్న 80క్వింటాళ్ల వడ్లను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ఆదేశాలమేరకు విచారణ కోరరకు సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ ఇస్లవత్ నరేష్ తెలిపారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న వడ్లకు 500బోనస్ రైతులకు అందిస్తున్న సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ కు రాకుండా సరిహద్దు ప్రాంతంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని ఎస్ఐ ఇస్లవత్ నరేష్ తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్లో సిసిఐ కొనుగోలను కేంద్రాన్ని ప్రారంభించాలని వినతి

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న**



కేసముద్రం ప్రతినిధి, అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక): సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని రైతు సంఘం,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ లోని పత్తి యార్డును సందర్శించిన అనంతరం రైతు సంఘం నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న మాట్లాడుతూ అకాల వర్షాలతో ఈ ఏడాది పత్తి దిగుబడి చాలా తగ్గిపోయిందన్నారు. మార్కెట్ లేకున్నా బయట కొనుగోలు ఎక్కువయ్యాయని దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర రాకుండా పోతుందని రైతులు నష్టపోతున్నారని అన్నారు. కావున వెంటనే కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి పత్తి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారుతినేని పాపారావు, అల్లుగొండ సావిత్ర, నీరుటి జలంధర్, చంద వెంకన్న సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ డిఈఈని మర్యాదపూర్వకంగా కలిసిన యూఈఈయూ నాయకులు



మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28: తెలంగాణ పత్రిక ఇటీవల నూతనంగా పదవీ భాద్యతలు చేపట్టిన మెదక్ విద్యుత్ శాఖ డిఈఈ షేక్ చాంద్ భాషాను సోమవారం మెదక్ డివిజన్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో యూఈఈయూ వర్కింగ్ ప్రెసిడెంట్ బిభానప్ప ,జిల్లా అడ్వైజర్ స్వామీ,నాయకులు సురేష్,శ్రీను,నరేష్,రాజు,దశరథ్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ స్టేషన్ లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.

# తాజా మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల కోసం పదకొండు రోజులు రిలే నిరాహారదీక్షలు

**- నిరాహారదీక్షతో ఎలాంటి స్పందన లేకపోవడంతో భవిష్యత్తు కార్యాచరణకు సిద్ధంఅవుతున్న తాజా మాజీ సర్పంచ్లు**





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్,28)బోయినపల్లి రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా తాజా మాజీ సర్పంచులకు రావల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని గత ఆరు నెలలుగా ఉద్యమిస్తూ, మొదటి విడతలో ఎం.పి.డి.ఓ. నుండి కలెక్టర్, ఎం.ఎల్.ఎ. మంత్రుల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అయినా స్పందన రాకపోవడంతో తేది: 18.10.24 నుండి 28.10.2024 వరకు (11) రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టినా, నేటికి రాష్ట్ర ప్రభుత్వం నుండి సర్పంచుల పెండింగ్ బిల్లుల పై ఏలాంటి స్పందన, హామీ రానందున, ఇట్టి రిలే నిరాహర దీక్షను తాత్కాలికంగా విరమిస్తూ, మా యొక్క పెండింగ్ బిల్లుల సాధనకై భవిష్యత్ కార్యచరణ ప్రకటించడం జరుగుతుంది. ఇట్టి కార్యచరణలో సర్పంచులు చేసే ఉద్యమనాకి ఏలాంటి సంఘటనలు జరిగినా వాటికి రాష్ట్ర ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత.గత ప్రభుత్వంలో చేసిన పనులకు తాము బిల్లులు ఎలా చెల్లిస్తామని అనడం కక్ష్య సాధింపు చర్యగా భావిస్తున్నాము.అని తాజా మాజీ సర్పంచ్ లు అంటున్నారు.రాబోయే రోజుల్లో భవిష్యత్ కార్యచరణ వివరాలు.అఖిల పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, కార్యచరణకు సహకారం కోరడం.సర్పంచుల కుటుంబ సభ్యులతో జిల్లా ప్రధాన కూడళ్ళ వద్ద వంట-వార్పు, రాస్తారోక,కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిజిల్లాలోని శాసన సభ్యుల ఇళ్ళ ముట్టడి.ఆర్.డి.ఓ. కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర. ఎం ఎల్ సి ఎన్నికలలో సర్పంచుల తరుపున అధిక మొత్తంలో నామినేషన్లు వేసి, పోటీ చేయుట.వినూత్న నిరసన అమరణ నిరాహారదీక్షలు. చెపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు గణపతి శివ జ్యోతి, కోశాధికారి వన్నమనేని వేణుగోపాలరావు, జిల్లా కార్యదర్శి పడిగల రవీందర్, చల్ల నారాయణ, కోల నరసయ్య, తాడేపల్లి ఎల్లయ్య, బూర్గుల నందయ్య, మరియు రాజన్న సిరిసిల్ల మండల సర్పంచులు పాల్గొనడం జరిగింది.

# లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు పూర్వం వైభవం

**- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



:రేగోడు అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక) లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తాటిపల్లి, లింగంపల్లి, రేగోడు చౌదర్పల్లి, కొత్త వన్ పల్లి ,మర్పల్లి చెరువులకు పూర్వ వైభవం రానుందని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం రేగోడు మండలంలోని లింగంపల్లి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ చేసిన ద్వారా చెరువుల నుండి సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఇదివరకే రేగోడుకు అంబులెన్స్ లేకపోతే మినీ అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రేగోడు మర్పల్లి మధ్యన ఉన్న రోడ్డు 6 కోట్ల నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, రేగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబర రావు, పీసీసి సభ్యులు మున్నూరు కిషన్, మాజీ జడ్పిటిసి యాదగిరి, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల కి అదనపు పోలీస్ సిబ్బందిని ఇవ్వండి

**- డీజీపీని కలిసి కోరిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి మహబూబ్నగర్ జిల్లా.జడ్చర్ల, అక్టోబర్ 28: జడ్చర్ల పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలు, లావాదేవీలను దృష్టి లో ఉంచుకొని అదనపు పోలీస్ సిబ్బందిని మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ ను కలిసి కోరారు.జడ్చర్ల పట్టణంలో ప్రస్తుతం స్థానిక స్థానికేతరుల జనాభా 1.25 లక్షల దాకా ఉండగా ప్రతిరోజూ 30 వేల మంది పట్టణానికి రాక పోకలు సాగిస్తున్నారని అనిరుధ్ రెడ్డి చెప్పారు. జడ్చర్ల మండలం జనాభా కూడా లక్ష దాటిందన్నారు. జడ్చర్ల 44 వ నంబర్ జాతీయ రహదారి, 167 వ నంబర్ జాతీయ రహదారుల కూడలి గా ఉందని గుర్తు చేశారు. అలాగే రైల్వే ద్వారా పెద్ద సంఖ్యలో ఎగుమతి, దిగుమతులు కూడా జరుగుతున్న కారణంగా వాహనాల రాకపోకలు కూడా ఎక్కువగా ఉంటున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కారణంగానే జడ్చర్ల లో ఇప్పుడున్న ఒక్క పోలీస్ స్టేషన్ పై పని భారం పెరుగుతోందని, దీనివల్ల సమస్యలు పరిష్కరించడం లో ఇబ్బందులు పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల పట్టణంలో అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడానికి, వాహనాల రాకపోకలను నియంత్రించడానికి, ప్రజలకు మరింత మెరుగైన రక్షణ కల్పించడానికి అదనపు పోలీస్ సిబ్బంది కావాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. కాగా ఈ విషయం గురించి సానుకూలంగా స్పందించిన డీజీపీ జితేందర్ ఈ విషయం గా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు.

## కేంద్ర సహకార శాఖ పార్లమెంటరీ కన్సల్టెంటివ్ కమిటీ సభ్యుడిగా ఎంపీ సురేష్ ఎంపికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 జహిరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జహిరాబాద్ ను నియమించిన సందర్భంగా రాయికోడ్ మండల పాంపాడు మాజీ సర్పంచ్ హనుమాన్ పటేల్ మహాబత్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వెంకట్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## టీఎస్ జెయు సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా బాపురెడ్డి





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక): తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం సోమవారం శివాన్ భవ ఫంక్షన్ హాల్ లో యూనియన్ నాయకులు బాపురెడ్డి అధ్యక్షత జరిగింది. సమావేశానికి నేషనల్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఇండియా) జాతీయ ఉపాధ్యక్షులు ఎన్. పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు ముఖ్యఅతిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులందరికి ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే జర్నలిస్టుల నుంచి ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. మన కోసం మనం, జనం కోసం మనంగా జర్నలిస్టులు పని చేయాలని పురుషోత్తం అన్నారు. చిన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షునిగా చింతలపల్లి బాపురెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో పది రోజులలో పూర్తి స్థాయి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా బాపురెడ్డి మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా జాతీయ, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో టీఎస్ జెయు జిల్లా నాయకులు కొత్తపల్లి రాజేందర్, గుడి భాను ప్రకాష్, బడుగు భాస్కర్, గుడిసె ప్రభు, బచ్చని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్- 19 క్రీడాలలో ఝురాసంగం, దిగ్వాల్ మహాత్మా జ్యోతిభా పూలె విద్యార్థుల ప్రతిభ



సంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 28,(తెలంగాణ పత్రిక ), జహీరాబాద్ /ఝురాసంగం :మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంరక్షణ సొసైటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 23, 24, 25 తేదీలలో సిద్దిపేట జిల్లా కొండపాకలో నిర్వహించినటువంటి క్రీడాసమాఖ్యలో భాగంగా,జిల్లా స్థాయి అండర్ – 17 విభాగంలో మహాత్మా జ్యోతిబాపులే ఝురాసంఘం బాలుర పాఠశాల దిగ్వా ల్ కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి అనేక బహుమతులు గెలుపొందటం జరిగిందని సొసైటీ చేత నిర్ధారించబడినటువంటి ఛాంపియన్ షిప్ లో ఝురాసంఘం పాఠశాల జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలబడటం విజేతలందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సహ ఉపాధ్యాయ బృందమంతా అభినందించడం జరిగిందని పాఠశాల సహా ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక అభివృద్ధికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులలోని క్రీడా స్ఫూర్తిని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాధించినటువంటి విజయం చాలా హర్షించదగ్గదని,విద్యార్థుల శ్రమ చాలా గొప్పదని కొనియాడారు.విద్యార్థులకు వెన్నంటే ఉంటూ,సరైన శిక్షణ ఇస్తూ విద్యార్థుల విజయంలో కీలకపాత్ర పోషించినటువంటి పి.ఈ.టి ఈరయ్య, ఏ టి పి రమేష్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## లింగ నిర్ధారణ పై కొనసాగుతున్న విచారణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28. తెలంగాణ పత్రిక లింగ నిర్ధారణ పై విచారణ కొనసాగుతుందని డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ అన్నారు. లింగ నిర్ధారణ చేస్తున్న వారిని అరికట్టాలంటే ప్రజల్లో మార్పు రావాలని కామారెడ్డి డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ అన్నారు. లింగ నిర్ధారణ కేసుల విషయంపై సోమవారం జిల్లా డిఎంహెచ్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎంహెచ్వో మాట్లాడుతూ ఈనెల 25న రెండు స్కానింగ్ మిషన్ చేసిన విషయంలో నెట్టు నడిపి సిద్ధిరాములు ఆయన దగ్గర పనిచేసే పృథ్వీలకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. సీజ్ చేసిన మిషన్లలో ఒక మిషన్ శిబిరంలో కొడుకు డాక్టర్ ప్రవీణ్ పేరిట రిజిస్ట్రేషన్ అయి ఉందని మరొక మిషన్ ఎవరి పేరున ఉందో విచారణ చేస్తున్నామన్నారు లైసెన్స్ ఉన్నవారు మాత్రమే మిషిన్లు ఉపయోగించవలసి ఉంటుందని పేర్కొన్నారు రాజంపేటలో లింగ నిర్ధారణ ఘటనపై విచారణ జరుగుతుందని పేర్కొన్నారు సిద్దరంల వద్ద పనిచేసేవాళ్లే మొబైల్ టీమ్గా ఏర్పాటు చేస్తున్నారన్నారు లింగ నిర్ధారణ కేసులను చేయడంలో వైద్యశాఖ లోపం ఉందని పలువురు విలేకరులు రాసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ లింగ నిర్ధారణ పట్టణ విషయంలో తమ శాఖలు ఎలాంటి లోపం లేదన్నారు. ప్రజల్లో మార్పు రావాలని అన్నిటికీ మూలమైన స్త్రీని జన్మించకుండా ఉండాలని చూసే ప్రజల్లో మార్పు వస్తే ఈ లింగ నిర్ధారణ కేసులు ఉండవన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ సుమిత్ర నాయక్ పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా..




హుజురాబాద్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక) ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ పిలుపు మేరకు సోమవారం రోజున హుజురాబాద్ బ్రాంచ్ జమ్మికుంట స్థానిక ఎల్ఐసి కార్యాలయం ముందు ఎల్ఐసి ఏజెంట్లు శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 1956 వ,సంవత్సరం నుండి కండిషన్ ప్రకారం ఏజెంట్లకు 35 శాతం కమిషన్ ను 40 శాతానికి పెంచాలని అడిగే క్రమంలో 27 శాతానికి కుదించారని, ఒక సామాన్య పాలసీదారుడుకి ఒక సంవత్సరమునకు ఒక లక్ష రూపాయలుగా ఉన్న పాలసీని రెండు లక్షల రూపాయలుగా సామాన్య ప్రజలపై భారం పెంచి ఉన్నత శ్రేణులకు మాత్రమే అవకాశం గా పాలసీ మారిందని, పాలసీదారుల అర్హత వయస్సు 55 సంవత్సరాలు ఉండగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం 50 సంవత్సరాలకు అర్హత వయసుగా కుదించిందని, దీనివలన భారతదేశంలో కోట్ల మంది జనాభా 55 సంవత్సరంల లోపు ఉన్నవారు పాలసీలకు దూరమవుతున్నారని, ఏజెంట్లు చేసిన పాలసీలు ఒక సంవత్సరంలో సరెండర్ చేస్తే ఇంతకు మునుపు వారికి కమిషన్ రికవరీగా ఇచ్చేవారని, ఇప్పుడు రికవరీ కూడా లేకుండా చేశారని, పాలసీదారులకు జీఎస్టీ లేకుండా అవకాశం కల్పించి, ఎల్ఐసి పాలసీదారుల పెంపుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని, ఢిల్లీలో మంతనాలు జరపటానికి వెళ్లిన ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్ల డిమాండ్లను అంగీకరించాలని, లేనిపక్షంలో భారత దేశంలో ఉన్న 14 లక్షల ఎల్ఐసి ఏజెంట్లు ఏకమై అవసరమైతే ఆల్ ఇండియా ఎల్ఐసి నాయకుల పిలుపు మేరకు, పార్లమెంటు ముట్టడికైనా సిద్ధంగా ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు ...

## రైస్ మిల్లర్లతో ఈపీఎఫ్ అధికారుల సమావేశం

### - కార్మికుల బెనిఫిట్స్ పై అవగాహన

సుల్తానాబాద్,అక్టోబర్–28 (తెలంగాణ పత్రిక): కార్మికులకు ప్రభుత్వం ద్వారా లభించే పలు ప్రయోజనాలను జిల్లా నోడల్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఏనుగు మోహన్ రెడ్డి, డీకే రావు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం స్థానిక రైస్ మిల్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు ఎర్రవెల్లి పురుషోత్తం రావు, అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రైస్ మిల్లర్లు, లేబర్ లకు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా లేబర్ లకు కలిగే పలు ప్రయోజనాలను వివరించారు. ప్రతి లేబర్, వర్కర్లకు తమ ఈపిఎఫ్, ఈ ఎస్ ఐ కలిగి ఉండాలని తద్వారా భవిష్యత్తులో చేకూరే ప్రయోజనాలను వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిధి ఆప్కే నికత్ ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్



జిల్లా అధ్యక్షులు ఎం తిరుపతిరెడ్డి, మిల్లర్లు జైపాల్ రెడ్డి, వినుపాల ప్రకాష్ రావు, కొమురవెల్లి రాములు, కొమురవెల్లి శ్రీకాంత్, పల్ల వాసు, రైస్ మిల్లర్లు లేబర్లు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన జడ్పీటీసీ ఆడే రాకబాయి లక్యానాయక్

ఆసిఫాబాద్ అక్టోబర్ 28:(తెలంగాణ పత్రిక ) ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రంలో నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పీటీసీ ఆడే రాకబాయి లక్యానాయక్, ఈ సందర్భంగా మండల జడ్పీటీసీ ఆడే లక్య నాయక్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి చొరవతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. లింగాపూర్ మండలానికి బి ఆర్ ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని చెప్పరు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పవార్ రవీందర్, జాటోత్ సురేందర్, బి ఆర్ ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ జాటోత్ రాహుల్, చందు, బబ్లు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి కార్యకర్త టిడిపి సభ్యత్వం తీసుకోవాలి

మునగాల – ప్రతినిధి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు, పునరుద్ధరణ ప్రారంభమైనవనీ మునగాల మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు నాదెళ్ల గోపాలరావు పిలుపునిచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ కార్యాలయాల్లో నమోదు ప్రక్రియ ప్రారంభించారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో



పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందనీ, ఈ సభ్యత్వ నమోదు రెండు సంవత్సరాల కాల వ్యవధితో ఉంటుంది. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఆ వ్యక్తికి ఐదు లక్షల జీవిత బీమా వర్తిస్తుంది. సభ్యత్వ రుసుము రు.100 మాత్రమే అని అందరూ సభ్యత్వం చేరి జీవిత బీమాను పొందే అవకాశాన్ని సద్విని చేసుకోవాలని మండల పార్టీ కార్యాలయంలో వివరాలకు సంప్రదించాలని ఆయన కోరారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన ఏ డి ఏ సత్యనారాయణ

తెలంగాణ పత్రిక అక్టోబర్ 28రాయికోడ్ మండల కేంద్రంలో వివిధ ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన ఏ డి ఏ సత్యనారాయణ ఏవో సారిక రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలి

### - కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్–28 తెలంగాణ పత్రిక:– సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఒకే సమస్యపై ప్రజలు మళ్లీమళ్లీ దరఖాస్తులు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని, దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే నా లక్ష్యం మున్సిపల్ చైర్ పర్సన్

### -గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28. తెలంగాణ పత్రిక పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం మున్సిపల్ చైర్పర్సన్ చెత్త సేకరణ కు 76 తోపుడు బండ్లను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఎక్కడ ఎలాంటి చెత్త చీరకపోకుండా ఉండడం కోసం తోపుడు పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో,వార్డ్ కౌన్సిలర్, మాడూరి అనూష, ప్రసన్నకుమార్, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశము



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజన్న సిరిసిల్ల వసంతరావు అధ్యక్షతన గర్భస్థపూర్వ పిండ లింగ నిర్ధారణ టెక్నిక్స్ %జూఎజూఅస్% కార్యక్రమం అడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పి సి పి ఎన్ డి టి కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్లో నిర్వహణ సరిగా లేనందున 4 హాస్పిటల్ లకు స్టేట్ కమిటీ పర్యవేక్షణలో లోపాలు కనిపించినందున మొదటి హెచ్చరికగా వారికి షో కాసు నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రైవేట్ హాస్పటల్లో గర్భాధారణ, జన్యు సంబంధమైన, గర్భస్థ పిండానికి సంబంధించిన వ్యాధులు కనుగొనడానికి, అంతకంటే ఎక్కువ గర్భస్రావం జరిగినప్పుడు, కుటుంబీకులలో ఎవరైనా మానసిక బుద్ధి మాంద్యం శరీరక వైఫల్యాలు ఉన్నప్పుడు మాత్రమే పరీక్షలు నిర్వహించాలని, వీటిని ఫారం ఎఫ్ లో పొందుపరచాలని తెలుపుతూ ఫారం ఎఫ్ లను 5 వ తేదీ లోపల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సమర్పించాలని, చట్ట ప్రకారము డాక్టర్లు సిబ్బంది, నిర్వాహకులు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని లింగ నిర్ధారణ చేసినట్లు రుజువైతే వారికి పదివేల రూపాయలు జరిమానా తో పాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని ప్రైవేట్ హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు సూచించారు. మానేరు ఎన్జీవో ఆర్గనైజర్ చింతాజ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్ స్కానింగ్ సెంటర్లు సరియైన రికార్డులను నిర్వహించని ఎడల మరియు స్కానింగ్ మిషన్ ను అడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలోనే స్కానింగ్ సెంటర్లకు పర్యవేక్షణ ఆకస్మికంగా ఉంటుందని సలహాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ ఉపవైద్యాధికారులు డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, డాక్టర్ రజిత, డాక్టర్ రాజగోపాల్ , అడ్వైజరీ కమిటీ గైనకాలజిస్ట్ డాక్టర్ శోభారాణి, జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ డెమో రాజ్ కుమార్, హెచ్ ఈ బాలయ్య పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి





**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28. తెలంగాణ పత్రికసోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారులు వారి సమస్యలపై రుణమాఫీ, భూ సమస్యలు, తదితర సమస్యలపై సోమవారం (64 ) అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవిన్యూ 27, వ్యవసాయ శాఖ 9, పౌరసరఫరాలు 1, విద్యాశాఖ 1, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ 3, జిల్లా పంచాయతీ 10, రోడ్లు భవనాలు 1, విద్యుత్ శాఖ 1, మున్సిపల్ 7, జిల్లా గ్రామీణాభివృద్ధి 1, సర్వే ల్యాండ్ రికార్డు 2, జిల్లా సంక్షేమ అధికారి 1 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉన్న వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, వాటికి సమాధానాలు ఆయా అర్జీదారునికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. గత వారం వరకు 18,360 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి 17,752 అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించారని, 608 పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కానిస్టేబుళ్ల కష్టాలు ప్రభుత్వానికి పట్టదా.!

**- నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ లను ఎట్టి కూలీలుగా మారుస్తారా..!**

(తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా అక్టోబర్ 28)తెలంగాణ బెటాలియన్ పోలీసుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా! డిగ్రీలు, పీజీలు పూర్తిచేసి పోటీ పరీక్షల్లో నెగ్గి సెలెక్టెడ్ గా ఎన్నికైన బెటాలియన్ కానిస్టేబుళ్లను ఉపాధి కూలీల కంటే హీనంగా వెట్టిచాకిరి చేయించడం నిబంధనల ఉల్లంఘన! గత కొన్ని రోజులుగా పోలీసుల కుటుంబాలు రోడ్డు ఎక్కి నిరసన తెలియజేస్తున్నారు తమ భర్తలు వారాల తరబడి ఇంటికి రావటం లేదని అన్ని విధాల అండగా ఉండాల్సిన పెద్దదిక్కు మంచి, చెడు విషయాలకు కూడా రాని పరిస్థితి ఉందని ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా తమ భర్తలతో అడ్డమైన వెట్టిచాకిరి చేయిస్తున్నారని చంటి బిడ్డ తల్లులు, గర్భిణీ స్త్రీలతో సహా రోడ్ల మీదకి వచ్చి ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఒకచోట ఉద్యోగంలో ఉంచకుండా రాష్ట్రమంతా తిప్పుతున్నారని, సెలవులు ఇవ్వకుండా వారాల తరబడి కుటుంబాలకు దూరం చేస్తున్నారంటూ పలుచోట్ల నిరసనలు చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈనెల 25న కానిస్టేబుళ్ల భార్యలు పిల్లాపాపలతో కలిసి సచివాలయం ముట్టడికి యత్నించారు. పోలీసులు అడ్డుకొని పసిపిల్లల తల్లులను, గర్భిణీ స్త్రీలను అరెస్టు చేస్తున్న సమయంలో పిల్లల ఏడుపులతో తల్లుల ఆర్తనాధాలతో సచివాలయ ప్రాంతం అట్టుడికింది. మీడియా మాధ్యమాల్లో చూసినప్పుడు మానవతావాదులు, చెల్లించిపోయారు. గతంలో రెండు వారాలకు నాలుగు సెలవులు ఉండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన సర్క్యులర్ ఈనెల 10న జారీ చేసింది. మూడు వారాలకు పైగా అంటే 26 రోజులకు నాలుగు రోజులు సెలవు ఇచ్చే విధంగా సర్క్యులర్ జారీ చేసింది. తమ భర్తలను నెలల తరబడి కుటుంబాలకి,పిల్లలకు దూరం చేస్తున్నారని కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ఆందోళనకి దిగారు. నిరసనకారులను అరెస్టు చేశారు. అరెస్టులకు నిరసనగా ఎనిమిదో బెటాలియన్ పోలీసుల కుటుంబాలు కొండాపూర్ ప్రధాన రహదారిపై బఠాయించారు ఏక్ స్టేట్,ఏక్ పోలీస్ అంటూ ప్లే కార్డ్స్ పట్టుకొని నినాదించారు. వరుస ఆందోళనలతో దిగివచ్చిన అధికారులు, జారీచేసిన సర్క్యులరని తాత్కాలికంగా విరమిస్తున్నట్టు ప్రకటించారు. బెటాలియన్ అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ అదే రోజు అధికారికంగా ప్రకటించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని బెటాలియన్ పోలీసులు దర్బార్లలో సమస్యలను వివరించి పరిష్కరించుకోవాలని సూచించారు. డీజీ ప్రకటించిన 24 గంటలు గడవక ముందే 26 శనివారం 31మంది ఆందోళనలో పాల్గొన్న పోలీసులను సస్పెండ్ చేశామని ప్రకటించారు. మరుసటి రోజు 27న ఏకంగా ఒక ఎస్సై, ఒక హెడ్ కానిస్టేబుల్ తో సహా పదిమంది కానిస్టేబుళ్లను విధులు నుంచి బహిష్కరించడం జరిగింది. సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేసినవారిని,అందుకు ప్రోత్సహించిన కానిస్టేబుళ్లను గుర్తించి క్రమశిక్షణ చర్యలు తీసుకొనున్నట్టు డీజీ తెలిపారు. నిజానికి బెటాలియన్ పోలీసులు తీవ్రవాదులను కట్టడి చేయటంలో,నక్సలైట్ల కూబింగ్ లు నిర్వహించి, ప్రాణాలను ప్రాణంగా పెట్టి విధులు నిర్వహిస్తుంటారు. నిరంతరం వృత్తి తరిఫిదు నిర్వహిస్తూ, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి. అయితే తీవ్రవాదుల ఏరివేత, కూలింగ్ లు లేని సమయంలో కానిస్టేబుళ్లతో కూలి పనులు చేయించడం అనేది నిబంధనలకు వ్యతిరేకం. గడ్డి పనులు, ఉసిక తరలించడం, నిర్మాణాలు కట్టడం, అధికారుల ఇళ్లల్లో ఇంటి పనులు తోట పనులు చేయించడం, రాజకీయ నాయకుల ఇళ్లల్లో కూడా పనులకి కేటాయించడం వల్ల కానిస్టేబుళ్ల ఆత్మస్థర్యం దెబ్బతింటుంది! డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి పోటీ పరీక్షలను ఎదుర్కొని సెలెక్టెడ్ గా ఎంపిక అయిన పోలీసులను ఎట్టి చాకిరీకి కేటాయించడం చట్ట విరుద్ధమైన చర్య. పోలీసు కుటుంబాల ఆవేదనలకి, నిరసనలకి ప్రభుత్వం స్పందించి సత్వరం దిద్దుబాటు చర్యలతో పరిష్కరించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా, 39మందిని సస్పెండ్ చేయడం ఎస్ఐతో సహా మరో 10 మంది కానిస్టేబుళ్లను విధుల నుంచి బహిష్కరించడం చూస్తే ప్రభుత్వం మొండి వైఖరితో అవలంబిస్తున్నట్టుంది. ఉన్నతాధికారుల తీరు, కక్ష సాధింపు చర్యలుగానే అనిపిస్తుంది! ఇబ్రహీంపట్నం 3వ బెటాలియన్, భద్రాద్రి కొత్తగూడెం 6వ బెటాలియన్, కన్నెపల్లి,సిరిసిల్ల 12వ బెటాలియన్ లలో పనిచేస్తున్న 10 మంది పోలీసులను ఆర్టికల్ 311 (2)(బి) ప్రకారం విధుల నుండి తొలగిస్తున్నట్లు ఉన్నత అధికారులు ఈనెల 27 ఆదివారం ప్రకటించారు. నిరసన ఉద్యమాల ప్రేరణకు




కారణమైన వారిని గుర్తించి వారి మీద కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం యూనిఫాంలు ధరించి రోడ్డెక్కి ధర్నాలు చేసినటువంటి కానిస్టేబుళ్ల మీద క్రమశిక్షణ పేరుతో చర్యలు చేపట్టారు. మరి నిబంధనలకు వ్యతిరేకంగా కానిస్టేబుళ్లతోటీ ఊడిగం చేయించిన అధికారులు, రాజకీయ నాయకులపైన ఏ విధమైన చర్యలు తీసుకొనున్నారు, ప్రభుత్వం చెప్పాలి. ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న బెటాలియన్ కానిస్టేబుళ్లకి న్యాయం జరిగే విధంగా, కుటుంబాలను స్వేచ్ఛగా కలుసుకునే విధంగా వెసులుబాటు కల్పించి వాళ్ళకి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. లేదంటే ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉంది ప్రభుత్వం కర్కషంగా వ్యవహరిస్తే, ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# అర్హులైన దళితులకు అంబేద్కర్ అభయహస్తం పథకం అందేలా చూడాలి

**- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి వినతిపత్రం అందజేత**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ**

తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 : ఎస్సీ వర్గీకరణ తొందరగా అమలు చేయాలంటు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు తో కలిసి మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ రామిరెడ్డి దామోదర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు . అనంతరం రవికుమార్ మాదిగ మాట్లాడుతూ గతంలో 2000 నుండి 2004 వరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ అప్పటి ప్రభుత్వం ఎస్సీ, ఎస్సీ ఉపకులాలకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు కల్పించడం వలన మాదిగలకు న్యాయం జరిగిందంటూ ఇప్పుడు కూడా సుప్రీంకోర్టు తీర్మానం ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ఏ,బి, సి, డి వర్గీకరణ తొందరగా చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే మాదిగలకు, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి దృష్టి కి ఏమ్మార్పిస్ విజ్ఞప్తి మేరకు ఎస్సి ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంతరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికలలో ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం పార్టీ అధికారంలోకి వస్తే దళిత బంధుకు బదులుగా అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా అర్హులైన




దళితులకు రూ. 12,00000/- (పన్నెండు లక్షల రూపాయలు) ఇస్తామని, ప్రతి దళితుని కల కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పూర్తి స్థాయిలో పని చేశారని,కాంగ్రెస్పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు 10 నెలలు కావస్తున్నా దళితులకు ఇచ్చిన మాట మాత్రం అలాగే ఉన్నది. కాబట్టి మీరు మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో అర్హులైన దళితుల కుటుంబాలకు అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా రూ. 12,00,000/. (అక్షరాల పన్నెండు లక్షల రూపాయలు) మంజూరి చేయించి దళితులకు మీరు ఇచ్చిన మాట నిలుపుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరువున ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని,అదే విధముగా ఏ.బి.సి.డి. వర్గీకరణ కమిటీలతో కాలయాపన చేయకుండా త్వరగా అమలు చేసి దళిత వర్గాలకు న్యాయం జరిగేలా చేయాలని వారిని కోరారు. ఈనెల 5వ తేదీన జరుగు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సమావేశానికి మండల అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు అందరూ పాల్గొని విజయవంతం చేసి భవిష్యత్ కార్యాచరణను రూపుద్దిదాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకుజానయ్యమాదిగ ,సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జి చింత సెదులు మాదిగ,జిల్లాప్రధాన కార్యదర్శి గూడపురి ఉపేందర్ మాదిగ,చిన్న పంగు నాగరాజు, చింత సైదులు, వెంకట్, హామ్మయ్య,చింత సైదులు, పాముల గురుమూర్తి, చింత చంటిబాబు, కనుకు పవన్, రాజేష్, తరుణ్,మహేష్,నాని,ఏర్పుల అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంగాల ఎన్నికలు

తెలంగాణ దినపత్రిక ఆందోల్ నియోజకవర్గం (అక్టోబర్ 28)హెచ్ యు సి విద్యార్థి సంఘం ఏన్నికల్లో మరోసారి వామపక్ష, సామాజిక శక్తుల కూటమి ఘనవిజయం.- మతోన్మాద ఎబివిపి ని ఓడించిన హెచ్ యు సి విద్యార్థి లోకానికి జేజేలు.- ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి కమిటీ.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి సంఘం ఏన్నికల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వామపక్ష, సామాజిక శక్తుల కూటమి మరోసారి ఘన విజయం సాధించింది.ఉత్కంఠ భరితంగా సాగిన ఏన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి అభ్యర్థులు కీలక పోస్టులు కైవసం చేసుకున్నారు. అధ్యక్షుడిగా ఉమేష్ అంబేద్కర్(ఎస్ఎఫ్ఐ-డి ఎస్ యు-బిఎస్ఎఫ్-ఏ ఎస్ ఏఫ్యానెల్ నుండి డి ఎస్ యు అభ్యర్థి), తన పత్యర్థి ఆకాశ్ బాటి( ఏబీవీపీఅభ్యర్థి 1295 ఓట్లు సాధించాడు) పై మొత్తం 1313 ఓట్లు సాధించి 18 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి పోస్టుకు పోటిచేసిన నిహాద్ సులేమని( ఎస్ ఎస్ ఐ-టి ఎస్ డి ఎస్ యు-బిఎస్ఎఫ్-ఏ ఎస్ ఏ ఫ్యానెల్ నుండి ఎస్ ఎఫ్ ఐ అభ్యర్థి ) తన పత్యర్థి యశశ్వి (ఏబీవీపీ1183 ఓట్లు సాధించారు) పై మొత్తం 1390 ఓట్లు సాధించి 207 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్ష పోస్టుకు పోటిచేసిన ఆకాశ్ కుమార్( ఎస్ఎఫ్ఐ-డి ఎస్ యు-బిఎస్ఎఫ్-ఏ ఎస్ ఏ ఫ్యానెల్ నుండి) ఎ ఎస్ ఏ అభ్యర్థి తన పత్యర్థి పవన( ఏబివిపి-1110 ఓట్లు సాధించాడు) పై 1323 ఓట్లు సాధించి 213 ఓట్ల మెజారిటీ తో గెలుపోందారు. సహాయ




కార్యదర్శి పోస్టుకు పోటి చేసిన త్రివేణి( ఎ ఫ్ ఐ -డి ఎస్ యు -బి ఎస్ ఎఫ్ ఐ-ఏఎస్ఏ ఫ్యానెల్ నుండి బి ఫ్ ఏ అభ్యర్థి) తన పత్యర్థి ముషాద్ అహ్మద్ (ఏ బి ఎ పి-984 ఓట్లు సాధించారు) పై 1435ఓట్లు సాధించి ,451 ఓట్ల మెజారిటీ తో గెలిపోందారు. సాంస్కృతిక కార్యదర్శిగా పోటిచేసిన కె.వి.కృష్ణ మూర్తి తన పత్యర్థి సోనియా దాస్(ఏబీవీపీ - 1083 ఓట్లు సాధించారు)1262 ఓట్లు సాధించి పై 179 ఓట్లు మెజారిటీ తో గెలిపోందారు. జిఎస్ క్యాస్ (ఇంటిగ్రేడెడ్) కృషి ప్రేరణ, తన పత్యర్థి బొడా అనుప్రియ పై 97 ఓట్లు మెజారిటీ తో గెలిపోందారు.జిఎస్ క్యాస్ (పి.జి.)లో పోటిచేసిన శ్రుతికిర్తీ తన పత్యర్థి సుధా గాతనిపై 168ఓట్ల మెజారిటీ తో గెలుపోందారు. జిఎస్ క్యాష్ (పరిశోదన) పోటిచేసిన భవితశ్రీ తన పత్యర్థి ఆశ్వతి పై 199 ఓట్లు మెజారిటీ తో గెలిపోందారు.ఈ ఎన్నికల్లో మొత్తం ఓట్లు 4065 ఓట్లు పోలైయాయి.ఈ ఏన్నికల్లో కూడా మతోన్మాద ఎబివిపిని ఓడించి మరోసారి గెలిపించిన హెచ్.సి.యు. విద్యార్థులకు విప్లవ జేజేలు తెలంగాణ రాష్ట్ర కమిటీ తెలుపుతుంది.దేశంలో నూతన విద్యావిధానం తీసుకుని రావడం, ఫెలోషిప్స్ తగ్గించడం, ఉన్నత విద్య సంస్థలలో దాడులు చేయడం నిధులు తగ్గించడం చర్యలు బిజెపి చేస్తుందని ఈ చర్యలను విద్యార్థులు నిరసిస్తూ ఎబివిపి ఓడించారని తెలిపారు. ప్రజాస్వామ్య రక్షణకు విద్యార్థుల పోరాటం స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ విజయం సాధించిన యూనివర్శిటీ విద్యార్థులకు అభినందనలు రాష్ట్ర కమిటీ తెలియజేస్తుంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీశైలం,సాయి, గణేష్, రాజు, కార్తీక్, లావణ్య, మహేశ్వరి, కల్పన, రాధిక, అనిత, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ శశాంక
## -ప్రజా వాణికి 60 ఫిర్యాదులు



– ఇబ్రహీంపట్నం అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):–ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ 42,ఇతర శాఖలకు18 మొత్తం 60 దరఖాస్తులు అందాయి.యొక్క కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ నరసింహాచార్యులును కలిసిన గడ్డం రవికుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక) తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ నరసింహచార్యులు ను సోమవారం కలిసిన రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ నరసింహాచార్యులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగేందుకు కృషి చేస్తున్న నరసింహచార్యులను కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై కలెక్టరుకి వినతి పత్రం





ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక) : జగిత్యాల జిల్లా రైతాంగం తరుపున రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కి ప్రజావాణిలో రైతుల సమస్యలు కొనుగోలు కేంద్రాల్లో రైతుల దాన్యం తూకం వేసిన వెంటనే రసీదు ఇవ్వడం (తక్ పట్టీ) తో పాటు, రైతులు పండించిన దొడ్డు దాన్యానికి సైతం ముఖ్యమంత్రి ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 500 బోనస్ ఇవ్వాలని, జిల్లా వ్యాప్తంగా ప్రతి కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు ధాన్యంతో పాటు, సన్న దాన్యం కొనుగోలు చెయ్యాలని, మన జిల్లాలో ఉన్న మిల్లులతో పాటు ఇతర జిల్లాల్లోని మిల్లులకు సైతం దాన్యం కేటాయించాలని, ధాన్యం తూకం తరువాత రైతులకు ఎలాంటి సంబంధం లేకుండా తేమ, తప్ప, తాలు పేరుతో ఇబ్బందులు లేకుండా చూడాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గతంలో మాదిరి కొనుగోలు కేంద్రాల్లో రైతులని ఇబ్బందులకు గురి చేయకుండా, కొత్త ప్రభుత్వం ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకుంటు ధాన్యం తూకం అనంతరం రైతులకు మిల్లులతో సంబంధం లేకుండ, రసీదు ఇప్పించడంతో పాటు, ప్రతి కొనుగోలు కేంద్రంలో సన్న దాన్యం సైతం కొనుగోళ్లు జరపాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కివినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి, బందెల మల్లన్న, వేముల కరుణాకర్ రెడ్డి, కంది బుచ్చి రెడ్డి, ఐలనేని సాగర్ రావు, కొట్టాల మోహన్ రెడ్డి, కర్నె రాజేందర్, పాపన్న, సోమిరెడ్డి బుచ్చి రెడ్డి, మ్యాకల మల్లేష్ యాదవ్, బద్దం మహేందర్ రెడ్డి, కోల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

## - నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి



మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధితెలంగాణ పత్రిక అక్టోబర్28వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన అనుమాద్రి ఆశిష్ గౌడ్ అనారోగ్యానికి గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ 60 వేల విలువల చెక్కు తోపాటు వెల్దుర్తికి చెందిన సదాల ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 29 వేల రూపాయల విలువల చెక్కులను సోమవారంటి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అనారోగ్యానికి గురై వైద్య చికిత్సల ఖర్చుల నిమిత్తం ఆసుపత్రుల్లో పెట్టుకోలేని స్తోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వరం లాంటిది అన్నారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, పార్టీ మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు హరీష్ వర్ధన్, పార్టీ నాయకులు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఇచ్చిన నివేషణ స్థలాన్ని కబ్జా చేసిన ప్రభుత్వ ఉద్యోగి..

## - డబ్బు,రాజకీయ అధికార అండదండలతో
## - నిరుపేద భూములపై కన్ను ?

హుజురాబాద్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం ధర్మారం శివారులోని కోరపల్లి రోడ్ జమ్మికుంట పోలీస్ క్వార్టర్స్ ముందున్న సర్వేనెంబర్ 467/14 లో 19 89లో నాటి ప్రభుత్వం నిరుపేదల కింద సుమారు 15 మంది లబ్ధిదారులకు కేటాయించడం జరిగింది. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన కీ.శే. రావుల సుశీల లకు ప్లాట్ నెంబర్ 15 లో 33 ఐ 40 విస్తీర్ణం గల స్థలాన్ని కేటాయించడం జరిగింది.ప్రభుత్వం జారీ చేసిన నివేశన స్థల పట్టా ఆధారంగా 1990 లో నాటి కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారికంగా అనుమతి తీసుకొని 60 రూపాయల చలానా కూడా తీసుకొని తాత్కాలిక ఇంటిని నిర్మించుకొని నివాసం ఉంటున్న తరుణంలో తాత్కాలికంగా వేసుకున్న గుడిసె శిథిలావస్థకు చేరుకొని కూలిపోగా తమ కేటాయించిన స్థలం పై సమీపంలో ఉంటున్నటువంటి గొట్టే హర్షవర్ధన్ కన్నేసి అక్రమంగా రేకుల షెడ్డు ను నిర్మించుకున్నాడని, విషయం తెలుసుకున్న కీర్తి శేషులు రావుల సుశీల కుమారుడు యగు రావుల ఠాకూర్ శ్రీధర్ సింగ్ తన కుమారుడు భార్య వెళ్లి అడ్డుకొనగా ఎస్సీ కులానికి చెందిన గొట్టే హర్షవర్ధన్ కులం పేరుతో దూషించారని తన అక్రమంగా నిర్మించిన షెడ్డును కూల్చారని పట్టాదారు రావుల సుశీల కుటుంబంపై జమ్మికుంట పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదు చేయగా,అప్పుడున్న పోలీస్ అధికారులు విచారణ జరిపి తప్పుడు కేసు కింద అట్టి కేసును కొట్టి వేయడం జరిగిందని తెలిపారు.నాటి నుండి తమ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకున్న గొట్టే హర్షవర్ధన్ జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఎలాంటి పత్రాలు సమర్పించకుండా సర్వే నెంబర్ వేయకుండా ఇంటి నెంబర్ తీసుకొని తప్పుడు పత్రాల ఆధారంగా బిజిగిరి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సర్దన రవీందర్ తల్లి యగు సర్దన ఎల్లమ్మ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితులు ఆరోపించారు.నాటి నుండి నేటి వరకు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం,జమ్మికుంట పోలీస్ స్టేషన్, చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం సుమారు 15 మంది నిరుపేదలకు 1989 సం.లో నివేశన స్థలాలు జారీ చేయగా అట్టి భూమిని అక్రమార్కులు అధికారుల రాజకీయ అండ దండలతో కబ్జాలు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దీనిపై ఉన్నత అధికారులు దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# నాచారం ఓల్డ్ విలేజ్ లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక )నాచారంలో రోడ్డు నిర్మాణానికి 54 లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకు నాచారం గ్రామ పెద్దలు భూపాల్ రెడ్డి సాయిబాబా యాదగిరి గౌడ్ భరత్ ప్రశాంత్ తదితరులు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. నాచారం ఓల్డ్ విలేజ్ లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల కొరకు 30 లక్షల 50 వేల రూపాయలు నిధులు మూడు సంవత్సరాల క్రితం మంజూరయ్యాయి దీనికి సంబంధించి శిలాఫలకం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ నాచారం ఓల్డ్ విలేజ్లో భూగర్భ డ్రైనేజీ లేకపోవడంతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి. సుమారు కోటి రూపాయల నిధులతో నాచారం ఓల్డ్ విలేజ్లో పూర్తిగా భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగింది. డ్రైనేజీ నిర్మాణాల తర్వాత రోడ్లు ప్రారంభించమని అధికారులకు కార్పొరేటర్ తెలియజేయడంతో 30 లక్షల 50 వేల రూపాయల ఫండ్స్ రిటన్ వెళ్లిపోయాయని అధికారులు చెప్పడంతో కార్పొరేటర్ ఆగ్రహం చెందారు.వెంటనే జోనల్ కమిషనర్ను కలిసి మాకు ఇదివరకు మంజూరైన 30 లక్షల 50 వేల రూపాయలు క్యాన్సిల్ అయ్యాయి దానికి బదులుగా పూర్తి నాచారం ఓల్డ్ విలేజ్లో 54 లక్షల రూపాయల కొత్త ఫ్రెండ్స్ శాంక్షన్ చేయాలని ఎమ్మెల్యే ని జోనల్ కమిషనర్ ని కోరడంతో అక్టోబర్ 2వ తారీఖున 54 లక్షల రూపాయలకు మంజూరు వచ్చింది. టెండర్ దక్కించుకున్న వ్యక్తికి తొందర్లోనే అగ్రిమెంట్ చేసి పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

# పెబ్బేరు పట్టణంలో ట్రాక్టర్ మెకానిక్ షాప్ ప్రారంభం

తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 పెబ్బేరు పట్టణ కేంద్రంలో కార్తికేయ ట్రాక్టర్ మెకానిక్ షాపును పటేల్ మహేష్ %o/శీ% పటేల్ లోకేష్ ప్రారంభించాడు జరిగింది. షాప్ ప్రారంభోత్సవానికి అల్వాల సాయి తేజ గౌడ్ మరియు వారి మిత్రబృందం హాజరు కావడం జరిగింది. పటేల్ మహేష్'కు శుభాకాంక్షలు తెలుపుతూ వారిని అభినందించి, శాలువాతో సన్మానం చేయడం జరిగింది.



# పిపిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు వసతులు కల్పించాలి

## -హనుమకొండ జిల్లా ముఖ్య పరిపాలనాధికారి ప్రావీణ్య



ధర్మసాగర్ అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక): పి పి సి ధర్మసాగర్ ధాన్యము కొనుగోలు కేంద్రామును హన్మకొండ జిల్లా ముఖ్య పరిపాలనాధికారి ప్రావీణ్య సోమవారం సందర్శించారు. సెంటర్ లో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయలు రైతులకు టార్పాలిన్లు త్రాగు నీరు ప్యాడి క్లీనర్ కరెంట్ రెండు రకాల ధాన్యాలు సన్నాలు 1010 లకు వేరుగా సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు టోల్ ఫ్రీ ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మిలర్ల తో మాట్లాడుతామన్నారు. ఎఫ్ ఏ క్యూ ధాన్యాన్ని మాత్రమే మిల్లులకి పంపించాలన్నారు. ఈ కార్యక్రమం లో ధర్మసాగర్ పి ఎ సి ఎస్ సెక్రటరీ రాజిరెడ్డి ధర్మసాగర్ ఎమ్మార్వో సదానందం ఎంపీడీఓ అనిల్ కుమార్ ఆర్ ఐ ఏవో రాజేష్ ఏఈవో దివ్య ఆఫీస్ సిబ్బంది ఆవుల కుమారస్వామి కలకోటి మురళీకృష్ణ పి పి సి ధర్మసాగర్ ఇంచార్జిలు బొడ్డు ప్రభుదేవ్ వంశీ హమలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయురాలు



మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక) డీఎస్సీ 2024 ద్వారా ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లిలో ఉపాధ్యాయురాలిగా నియామకమైన గిద్దె శృతి,వారి కుమారుడు సాహస్ అభినందన్ ను ఆమె పనిచేస్తున్న ఇదే పాఠశాలలో చేర్పించి నలుగురికి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు మాట్లాడుతూ కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినందుకు శృతి మేడమ్ ను అభినందించారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా సమాజంలో ఆయా పాఠశాలల పట్ల నమ్మకాన్ని పెంచినవారు అవుతారని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల చదువుకు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి మోయలేని ఫీజుల భారంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసుకోకుండా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని,ఈ విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించి,ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి. మౌనిక,మాడిశెట్టి సూర్య ప్రకాష్,జి.పవన్ రాజ్,బి. కృష్ణమూర్తి,రాచకొండ ఉపేందర్,బానోత్ శంకర్ పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ వ్యక్తులకు జరిమానా తో పాటు 2 రోజుల జైలు శిక్ష



తెలంగాణ పత్రిక ప్రతినిధి 28 మహబూబ్నగర్ జిల్లా. జిల్లా ఎస్పీ జానకి ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి మరియు ట్రాఫిక్ సిబ్బంది మహబూబ్ నగర్ టౌన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఐదుగురు పట్టుబడి,.శివధర్, రెండవ జిఎఫ్ సీఎం జడ్జి ఒక్కరికీ 2000/–, ముగ్గురికి 3000/– రూపాయల చొప్పున మొత్తం 13000/– నగదు జరిమానా విధించగా మరొకరికి 2 రోజుల జైలు శిక్షా మరియు 2000/– నగదు జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో దొరికిన వారి పై చర్యలు తీసుకునే క్రమంలో, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి గారు మాట్లాడుతూ "మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువవుతాయి, ఇది వాహనదారులనే కాకుండా ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తుంది. అందుకే మేము ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినంగా అమలు చేస్తున్నాము" అని ఆయన తెలిపారు.ఇలాంటి కేసుల్లో ముందుగా వాహనదారులను అవగాహన కల్పించేందుకు మరియు సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా పాటించడానికి సూచనలు చేస్తామనీ, కానీ నిబంధనలు ఉల్లంఘించినవారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజావాణిలో హజ్జిదారుల ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27: తెలంగాణ పత్రిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి నిర్వహించారు. అందులో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజావాణి లో కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్ఐ సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. జిల్లాలోని ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా నేరుగా పోలీసు స్టేషన్ కు వచ్చి పోలీసులను ఆశ్రయించి,వారి వారి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు . ప్రజల సమస్యల్ని విని అధికారులు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కారానికి తీసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు .

# సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధ్యాయుల సంక్షేమానికి పీఆర్టీయు టీఎస్ కృషి....

## పీఆర్టీయు టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి రూ. లక్ష రూపాయలు ఆర్థిక సాయం



నంగునూరు, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధ్యాయుల సంక్షేమానికి పీఆర్టీయు టీఎస్ కృషి చేస్తోందని ఆ సంస్థ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి రాజిరెడ్డి సిద్దిపేట అర్బన్ మండలంలోని కృష్ణసాగర్ ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న (ఎస్ జీ టీ గా) పని చేస్తూ అనారోగ్యంతో చనిపోయారు. రాజిరెడ్డి పీఆర్టీయు టీఎస్ లో క్రియాశీల సభ్యత్వం(యాక్టివ్ మెంబర్షిప్) తీసుకున్నారు. పీ ఆర్ టీ యు టీ ఎస్ రాష్ట్ర శాఖ ఉపాధ్యాయ సంక్షేమ నిధి నుంచి ఒక లక్ష రూపాయలను మంజూరు చేసింది. ఈ డబ్బులకు సంబంధించిన చెక్కును పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ, పీ ఆర్ టీ యు టీ ఎస్ ఎం ఎల్ సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పీ ఆర్ టీ యు టీ ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ మాట్లాడుతూ టి ఆర్ టి యు టీఎస్ విద్యా రంగ సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధ్యాయ సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేసేలా తన సంస్థ పనిచేస్తుందన్నారు. దీనిలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలకు ఉచిత విద్యుత్ సరఫరా, పారిశుధ్య కార్మికుల నియామకం తో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడంలో ఎల్లప్పుడూ ముందున్నామన్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపత్కాలంలో ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకునేందుకు ఉపాధ్యాయ సంక్షేమ నిదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పి ఆర్ టి యు టి ఎస్ లో క్రియాశీల సభ్యత్వం (రూ.500ల యాక్టివ్ మెంబర్షిప్) పొందిన ఉపాధ్యాయులు మరణించినప్పుడు ఉపాధ్యాయ సంక్షేమనిధి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు ఎర్ర పార్థసారథి, రామస్వామి, వంగ వెంకట్రామిరెడ్డి, సురేందర్ రెడ్డి, ఒగులం రాజిరెడ్డి, ఎ .జనార్దన్ రెడ్డి, కోరె రాములు, నరసింహారెడ్డి, యాదగిరి, వంగ శ్రీనివాసరెడ్డి, రామరాజు, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, రజనీకర్ రెడ్డి, మల్లారెడ్డి, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

## తాజా మాజీ సర్పంచ్ కిరణ్ చారి



**కుకునూరుపల్లి, అక్టోబర్ 28,(తెలంగాణ పత్రిక ):**ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంగోలు తాజా మాజీ సర్పంచ్ పుల్లోజీ కిరణ్ చారి పేర్కొన్నారు. మంగోలు గ్రామంలో అదే గ్రామానికి చెందిన పోచమైన రమేష్ కు రూ. 42000/రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును సోమవారం అతనికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే పై అవగాహన కార్యక్రమం



కొమురవెల్లి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక):సోషల్ ఎకానమీ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆలోచనలో భాగంగా ఇంటింటి సర్వే ఎలా నిర్వహించాలి అనే అంశంపై సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ సర్వే విషయంలో పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీఈవో శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి కృషి సంచార యోజన పథకం

# కింద కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం

## ఐకెపి వెలుగు ఏపీఎం. రామ్ కుమార్ ఆధ్వర్యంలో





**తెలంగాణ పత్రిక :అక్టోబర్ 28: ఆళ్లపల్లి :** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో ప్రధానమంత్రి కృషి సంచార యోజన పథకం కింద నిధులు మంజూరు చేసి కుట్టుమిషన్ల పంపిణీ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐకెపి వెలుగు ఏపీఎం రామ్ కుమార్, మాట్లాడుతూ రెండో విడతలో ప్రధానమంత్రి కృషి సంచార యోజన పథకం కింద కుట్టుమిషన్లకు 5 లక్షలు రూపాయలుసాంక్షన్ కాగా ఎమ్మెస్ అధ్యక్షురాలు బయమ్మ, కెక్కెర్ల సునీత, మాజీ ఉపసర్పంచ్ కుర్ర కమల చేతుల మీదగా వీటిని లబ్ధిదారులకు మర్కోడు గ్రామానికి చెందిన జ్యోతి వివో కి 12. సుధరావు గ్రామానికి చెందిన శ్రీ వెన్నెల వివో కి 2. జిన్నలవడం గ్రామానికి చెందిన కాంతి వివో కి 2. మర్కోడు గ్రామానికి చెందిన లక్ష్మీ దుర్గ వివో కి 2. మొత్తం 20 మంది డ్వాక్రా గ్రూపు మహిళలకి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని వివోలు డ్వాక్రా గ్రూపులు పొదుపులు అప్పులు సక్రమంగా కట్టుకుంటే పథకాలకు అర్హులు అవుతారని తెలియజేశారు కుట్టు మిషన్ లే కాకుండా కోళ్ల పంపిణీ పథకం కూడా ఉందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని డ్వాక్రా గ్రూప్ మహిళలకు తెలిపారు. బ్యాంకు లింకేజీలతో పాటు శ్రీనిధి పథకం కింద మంచిగా కట్టుకునే డ్వాక్రా గ్రూపులు అర్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి పెధూలయ్య, ఎంఎస్ అధ్యక్షురాలు బాయ్ అమ్మ, కార్యదర్శి కెక్కెర్ల సునీత, బూర్ణ రవి, భరత్, తాటికొండ శ్రీనివాసరావు, ముప్పారపు రాము, వి వో ఏ లు తాళ్లపల్లి వెంకటనారాయణ, వగలబోయిన కళ్యాణ్, దొడ్డి రాము, పాయం నాగేశ్వరరావు, డ్వాక్రా గ్రూపు మహిళలు గౌరమ్మ, భూలక్ష్మి, సక్కుబాయి, విజయ,తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా మారిన వరద కెనాల్

## ఎలాంటి ప్రాణహాని జరకముందే సరిచేయాలని మండల ప్రజల డిమాండ్







**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్,28)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం నుండి కొదురుపాక వెళ్లే డబల్ రోడ్డు ను అనుకోని దేశాయిపల్లి వద్ద వరద కెనాల్ కోసం బ్రిడ్జి నిర్మి%శీ%చడం జరిగింది కాని నిర్మించిన కొద్ది రోజుల్లోనే బ్రిడ్జి కి ఒక్కవైపు గోడ పగిలి పడిపోవడం జరిగింది పగిలి సంవత్సరాలు గడిచిన ఈ గోడ ఎవరు పట్టించుకోవడం లేదు ఈ గోడ కెనాల్ లో ఎవరు పడకుండా నిర్మి%శీ%చడం జరిగింది కాని చాలా రోజుల క్రితం ఏదో ఒక వాహనం తగిలి పగిలి పోవడం జరిగింది అయినా ఇంతవరకు ఏ అధికారి చూసి కూడా పట్టించుకోవడం లేదు ఇది ఇలాగే ఉంటే ఎ ప్రమాదం జరుగుతుందో తెలియదు ఒక వేళ ఏదయినా ప్రమాదం జరిగిందో వాహనం తో సహా వరద కెనాల్ లో పడిన వ్యక్తులు చనిపోవడం జరుగుతుంది కాబట్టి అధికారులు ఎలాంటి ప్రమాదం జరగకముందే దీనిని సరిచేయాలని? అలాగే కోదురుపాక వైపు కెనాల్ మొదటి భాగంలో గోడ చివరి వరకు లేకపోవడం వలన ప్రమాదకారంగా మారింది వీటిని సరిచేసి ఎలాంటి ప్రాణహాని జరగకుండా కాపాడాలని మండల ప్రజలు కోరుకుంటూన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**కొమురవెల్లి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక):**కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామంలో సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సీజన్ నుండే సన్నవడ్లకు ఐదు వందల రూపాయల బోనస్ ప్రభుత్వం ఇస్తుందని, దీనిని అన్నదాతలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ వంగ కృష్ణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నరసింహులు, ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి, సీసీ కనకయ్య, అక్కెం మల్లయ్య, దండు రవి, తేలు నరసింహులు, మెతుకు కృష్ణ, దండు ఎల్లయ్య, మహిళా కాంగ్రెస్ నాయకులు, హమాలీ కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జీడి రవితేజకు సన్మానం



**హుజురాబాద్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)**హుజురాబాద్ కోర్టులో అడ్వకేట్ గా పనిచేస్తున్న జీడి రవితేజను కాంగ్రెస్ పార్టీ హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టిఐ డిపార్ట్ మెంట్ కు లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియమించిన సందర్భంగా హుజురాబాద్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సోమవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు , అడ్వకేట్లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు సన్మానించి రవితేజకు అభినందనలు తెలియజేసి పేద ప్రజలకు దళితులకు సరైన న్యాయం అందించుటకు తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామచంద్రం మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ప్రముఖ కవి నాగుల సత్యం గౌడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవుని రవీందర్ మాదిగ, రిటైర్డ్ ఉద్యోగి కలవల మల్లయ్య, రొంటాల బుచ్చయ్య, అడ్వకేట్లు రఫీ, కలకోటి శ్రావణ్, ఎమ్మార్పీఎస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు రొంటాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ శివాలయం ముఖద్వారానికి

# భూమి పూజ చేసిన పరమేశ్వర్ రెడ్డి,



**వేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక)**రామంతపూర్ ఇందిరానగర్ మార్కండేయ శివాలయం ముఖ ద్వారానికి డి మార్ట్ దగ్గర భూమి పూజ చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం ప్రతినిధులు అధ్యక్షులు చిక్క సత్యనారాయణ,రాం నర్సయ్య,కోశాధికారి గజం మురళి, చైర్మన్ జన్ను వెంకటయ్య వైస్ చైర్మన్ వనం యాదగిరి,తౌఫిక్,రఫీక్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,ఉపేందర్ రెడ్డి ,నామ్ రాజ్ రెడ్డి ,గరిక సుధాకర్ , పూస సత్యనారాయణ , సందీప్ , భాస్కర్ ,సతీష్ గౌడ్ ,జిల్లు ,సాయి యాదవ్ ,శోభ ,సంధ్య రాణి , అంబికా ,శోభ ,గాయిత్రి ,నయీమ్ ,అరుణ్ సాయి ,సభ్యులు గుర్రం రఘు రాపోలు భిక్షమయ్య ,వర్కల స్వామి వర్కలా పెంటయ్య ,అలె రమేష్ రాపోలు శేఖర్,చెన్న వీరేశం,కొండా కృష్ణమూర్తి సకినాల కృష్ణ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

## నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి



**మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధితెలంగాణ పత్రిక అక్టోబర్28**వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన అనుమాద్రి ఆశిష్ గౌడ్ అనారోగ్యానికి గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ 60 వేల విలువల చెక్కు తోపాటు వెల్దుర్తికి చెందిన సదాల ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 29 వేల రూపాయల విలువల చెక్కులను సోమవారంటి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అనారోగ్యానికి గురై వైద్య చికిత్సల ఖర్చుల నిమిత్తం ఆసుపత్రుల్లో పెట్టుకోలేని స్తోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వరం లాంటిది అన్నారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, పార్టీ మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు హరీష్ వర్ధన్, పార్టీ నాయకులు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు





**చంద్రుగొండ మండలం అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక ).**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన చంద్రుగొండ మండల నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు అందరూ కలిసికట్టుగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు... తద్వారా చుట్టుపక్కల షాపుల యజమానులకు, గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిపిఐ నేత జనార్దన్ మృతి పార్టీకి తీరని లోటు



**చేర్యాల, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక)**తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ మంగళంపల్లి జనార్ధన్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని జనార్ధన్ నివాసంలో మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితీ నిస్వార్థం గల కమ్యూనిస్టు నాయకుడిగా ఎన్నో పోరాటాలు చేశాడని అన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాలమోహన్, వలబోజు నరసింహాచారి, సురేందర్, రాజు, మల్లేశం, రాజిరెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# వీసా లేకుండా రష్యాకు.. త్వరలో అందుబాటులోకి..!



న్యూఢిల్లీ,అక్టోబర్ 28: భారతీయ పర్యటకులను ఆకర్షించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోన్న రష్యా వీసారహిత పర్యటనలకు అనుమతి ఇచ్చే అంశంపై కొంతకాలంగా చర్చలు జరుపుతోంది. ఇందుకు సంబంధించిన ఒప్పందాలు కీలక దశలో ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో 2025 స్ప్రింగ్ సీజన్ నుంచి వీసా-ఫ్రీ సదుపాయం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు రష్యాకు చెందిన ఉన్నతాధికారి ధ్రువీకరించారు. ఈ ఒప్పందానికి సంబంధించి పురోగతి కనిపిస్తోందని.. దీంతో భారత్ నుంచి పర్యటకుల సంఖ్య గణనీయంగా పెరగనున్నట్లు అంచనా వేస్తున్నామని మాస్కో సిటీ టూరిజం కమిటీ ఛైర్మన్ ఎవ్జెనీ కోజ్లోవ్ తాజాగా వెల్లడించారు. "టూరిజం విషయంలో రష్యాకు భారత్‌కు ఇప్పటికే కీలక మార్కెట్‌గా అవతరించింది. ఈ ఏడాది తొలి ఆరునెలల్లోనే 28,500 మంది భారతీయులు మాస్కోలో పర్యటించారు. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఈ సంఖ్య ఒకటిన్నర రెట్లు పెరిగింది. వాణిజ్యం, వ్యాపార సంబంధిత కారణాలతో రష్యాలో పర్యటించడం ఎక్కువగా ఉంటోంది. ముఖ్యంగా సుదీర్ఘ సంబంధాల దృష్ట్యా భారత్‌ను కీలక మార్కెట్‌గా పరిగణిస్తున్నాం" మాస్కో అధికారి పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 1 నుంచి భారత్ నుంచి రష్యా వచ్చే ప్రయాణికులు ఈ-వీసా దరఖాస్తు చేసుకునే (నాలుగు రోజుల్లో జారీ అవుతుంది) వెసులుబాటు అందుబాటులోకి వచ్చింది. సంఖ్యా పరంగా గతేడాది అత్యధిక వీసాలు పొందిన తొలి ఐదు దేశాల్లో భారత్ నిలిచింది. మొత్తంగా గతేడాది 9500 భారత పర్యటకులకు ఈ-వీసాలు జారీ అయ్యాయి. రష్యాకు వచ్చే విదేశీ పర్యటకుల్లో ఇది ఆరుశాతమని మాస్కో అధికారులు వెల్లడించారు. ఏడాది పొడవునా పండగలతోపాటు సమావే శాలు, ప్రదర్శనలు, సదస్సులతో మారుతోందని రష్యా అధికారులు పేర్కొన్నారు. వీటికితోడు భారతీయ వివాహాది శుభకార్యాలకు రష్యాలోని పలు ప్రాంతాలను ఎంపిక చేసుకునేందుకు వీలుగా ఆకర్షించాలని యోచిస్తున్నట్టు తెలిపారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State.
Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని

## ఉద్యోగులు గ్రూప్ 1. డీఎస్సీ..లలో నష్టపోడం జరిగింది కావున ఇప్పుడు ఇంప్లిమెంట్ చేయాలని డిమాండ్ అంబేద్కర్ అభయా హస్తం పథకం అర్హులైన దళితులకు 12. లక్ష ల రూపాయలుమంజూరు చేయాలి



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్న దళితులకు ఇచ్చిన అమి మాత్రం అమలు కాలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే దళిత బంధు బదులుగా అంబేద్కర్ అభయా హస్తం ద్వారా అర్హులైన దళితులకు 12. లక్షలు రూపాయలు ఇస్తామని ప్రకటించిన సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి విన్నతిఫత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ మాట్లాడుతూ ప్రతి దళితులు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పూర్తి స్థాయి లో పని చేశారని మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో అరులైన దళిత కుటుంబాలకు అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12. లక్షలు రూపాయలు మంజూరు చేసి మాట నిలుపుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ సలహాదారులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కంతి పొచ్చిరం మాదిగ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుసేగాం భూమయ్య మాదిగ నియోజకవర్గ ఇన్చార్జి కార్యదర్శి సాయిలు మాదిగ మండల అధ్యక్షులు మైపాల్మాదిగ మారుతి మాదిగ,శ్రీకాంత్ మాదిగ,సాయిలు మాదిగ,రాముల మాదిగ,వీరేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# గుంతల మయమైన రోడ్డుకు మోక్షం ఎప్పుడు. తీగలపల్లి గ్రామస్తుల నరకయాతన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 28 అక్టోబర్** సోమవారం మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని తీరపల్లి గ్రామానికి లాకనుండి వెళ్లాలంటే వాహనదారులకు నరకయాతన తప్పదు. గత కొన్ని సంవత్సరాలుగా పాలకులు మారుతున్న ప్రభుత్వాలు మారుతున్న ఈ రోడ్డుకు మోక్షం లేదని అటు ఉదండాపూర్ ప్రజలు ఇటు తీగలపల్లి గ్రామస్తులు రైతులు అనేకసార్లు ప్రభుత్వాలకు మొరపెట్టుకున్న నాయకులకు విన్నవించుకున్న ఈ రోడ్డుకు మాత్రం మోక్షం లభించలేదు. వర్షాకాలం వస్తే ఇక నరకయాతన చెప్పనక్కర్లేదు. కనీసం ఈ ప్రభుత్వమైనా తీగలపల్లి గ్రామం పై రోడ్డును పరిశీలించి రోడ్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ద్విచక్ర వాహనాలైన రైతులు వారి నిత్యావసరాలకు మహబూబ్ నగర్ అయిన ఇటు నవాబుపేటకు వెళ్లాలంటే నరకయాతనగా ఉందంటూ బాధపడుతున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తీలపల్లి గ్రామాన్ని రోడ్డును సందర్శించి ఈ ప్రభుత్వంలోనైనా మా గ్రామానికి రోడ్డు వేయాలని వేడుకుంటున్నారు.





# పట్టా హక్కుల సాధనకై రైతులు సన్నద్ధం కావాలి



**నర్సంపేట అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**పాపయ్యపేట గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ శాక మహాసభ బిల్లా భూపాల్ రెడ్డి అధ్యక్షత అధ్యక్షతన సమావేశం జరిగింది .దీనికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇసంపల్లి బాబు మండల శాఖ కార్యదర్శి నమిండ్ల స్వామి పర్వతగిరి మండల శాఖ బాధ్యులు యాకూబ్ మండల శాఖ కార్యవర్గ సభ్యురాలు మొగులోజు శారద భూక్య సమ్మయ్య నాయక్ ఉప్పరపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పరికి మధుకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఈసంపల్లి బాబు మాట్లాడుతూ.. పాపయ్యపేట గ్రామంలో భూ సమస్యలు చాలా ఉన్నాయని వాటిపై పట్టాహక్కుల సాధనకై రైతులు పోరాటానికి సన్నద్ధం కావాలని అన్నారు అట్లాగే ఆరు గ్యారెంటీ ల సంక్షేమ పథకాలను నిరంతర ప్రక్రియగా అంటూ ప్రభుత్వం విఫలమైందన్నారు రుణమాఫీ ఇప్పటివరకు పూర్తిగా జరగలేదని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అవలంబించడం లేదని వాటికి వ్యతిరేకంగా పోరాడాలని డిమాండ్ చేశారు. జాతీయ అంతర్జాతీయ విధానంలో మతోన్మాదానికి కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టుచున్నదని తెలిపారు అట్టి వాటిని ఖండించాలి అని డిమాండ్ చేశారు అనంతరం గత మూడు సంవత్సరాల లో మహాసభలో కార్యదర్శి అబ్బదాసి అశోక్ మాట్లాడుతూ... ప్రొఫైల్ గురించి తెలిపారు గ్రామంలో సర్వే నెంబర్ నుండి 133/127 గురించి తెలిపారు గ్రామంలో 132/2 లో గల భూములపై రైతులు పట్టా హక్కుల కోసం ఇబ్బందులు పడుతున్నా రా నీ సుద్దరేవుల కట్టు వద్ద రాకపోకల సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతులకు సౌకర్యం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ యానాదుల వారికి సెంటు వ్యవసాయ భూమి కూడా లేదని అట్టివారిని వ్యవసాయ కార్మికులు గా గుర్తించి వారిని ఆదుకోవాలని కోరారు అనంతరం గ్రామ మహాసభలో నూతన కార్యదర్శిగా తిరిగి అబ్బదాసి అశోక్ ను ఏకగ్రీవంగా మొగిలి జనార్దన్ రెడ్డి చీనూరి యాకయ్య చేనూరి యాకమ్మ పాల్గొని ఎన్నుకున్నారు.

# తెలంగాణ బేటాలియన్ పోలీస్ ల సమస్యలు పరిష్కరించాలి

## చందూరి హన్మాండ్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి

**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం గత వారం రోజుల నుచ్చి తెలంగాణ బేటాలియన్ పోలీసులు సమస్యలు పరిష్కరించాలి అని ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం పట్టించుకోకుండా ఆందోళన చేస్తున్నటువంటి పోలీసు కుటుంబాలకు మానసిక వేదన గురిచేస్తుంది అంతేకాకుండా సుమారుగా ఒకరోజు ఆరుగురు, మరొక రోజు 39 మంది తెలంగాణ బెటాలియన్ పోలీసులను సస్పెండ్ చేసింది ఈ చర్యను వెనుకకు తీసుకోవాలి ఎలక్షన్లో సమయంలో సీఎం రేవంత్ రెడ్డి గారు నేను పోలీస్ కుటుంబం నుంచి వచ్చాను పోలీసు కుటుంబాల బాధలు నాకు అన్నీ తెలుసు మీకున్నటువంటి సమస్యలన్నీ పరిష్కరిస్తానని చెప్పి ఇప్పుడు వారికి ఇస్తూన్నటువంటి నెలకు రెండు రోజుల సెలవును ఒక్కరోజు తగ్గించడం



బాధాకరం ఎలక్షన్ సమయంలో వరికి ఇచ్చినటువంటి హామీ ప్రకారం ఒకే రాష్ట్ర ఒకే పోలీస్ విధానం తీసుకురావాలని అదేవిధంగా పోలిష్ కుటుంబాల ఆవేదన అర్థం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్నాం రక్షించాల్సినటువంటి పోలీసు కుటుంబాలు గతవారం రోజులో జరుగుతున్న సంఘటన చూస్తే పోలీసులే పోలీసుల కాలపై పడి వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇప్పటికైనా ప్రభుత్వం నిరంకుశ వైఖరి వీడి వాళ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాను.

# చీరబోయిన అజెందర్ గుండె వ్యాధితో మృతి

## -ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు

**నర్సంపేట అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చీరపోయిన అజేందర్ (35సం) సోమవారం గుండెపోటు వ్యాధితో మరణించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అతి చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి, కూలి పనీ, భార్య శ్రావణి టైలరింగ్ చేస్తూ నర్సంపేట పట్టణంలో కిరాయి ఉంటూ జీవనం కొనసాగించే వారిని తెలిపారు. మృతుడి కూతురు అంజలి(12 సం),కొడుకు వరుణ్(11 సం)లు ఏడుస్తున్న సంఘటన అటు కుటుంబీకులను, గ్రామస్తులను కంట తడి పెట్టిస్తుంది. రెక్కాడితే గాని డొక్కాడనీ పరిస్థితి ఆ కుటుంబానిది. ఉండడానికి ఇల్లు సైతం లేని పరిస్థితి నెలకొందని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామానికి



చెందిన యువకులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. చెలకపెల్లి వీరస్వామి 9640117223.

# షాద్ నగర్ బీఎస్పీ ప్రధాన కార్యదర్శిగా తుప్పరి కుమార్ నియామకం

## నియామక పత్రాన్ని అందజేసిన రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ మరియు సొంటే శ్రీనివాస్



**షాద్ నగర్ అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) షాద్ నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా తుప్పరి కుమార్ నియమితులయ్యారు. ఫరూక్ నగర్ మండలంలోని వెల్ జర్ల గ్రామానికి చెందిన తుప్పరి కుమార్ ఈ పదవిలో నియమితులయ్యారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి దొడ్డి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు సొంటే శ్రీనివాస్, సీనియర్ నాయకులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తుప్పరి కుమార్ మాట్లాడుతూ....షాద్ నగర్ నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి తన వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ పదవి నాకు మరింత బాధ్యత పెంచింది. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు మరింత బాధ్యతగా పనిచేస్తానని ఆశ భావం వ్యక్తం చేశారు. కష్టపడే నాయకులకు పార్టీ గుర్తింపు ఉంటుందని, తన నియామకానికి కారకులైన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకం షాద్ నగర్ బహుజన్ సమాజ్ పార్టీకి కొత్త శక్తి చేకూర్చే అవకాశం కల్పించారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుండేటి నర్సింలు, మణుగూరు రాంప్రసాద్ గౌడ్, గాదెపాక మోజెస్, ఎర్ర రాధాకృష్ణ, కొండేటి మహేందర్, శివగల ఆంజనేయులు, నీరటి రాజు, కొండేటి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# INTUC ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 28):**–రాష్ట్ర రెవిన్యూ మరియు గృహనిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శ్రీనన్న) జన్మదిన వేడుకలు %×చీుఖజ% ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %×చీుఖజ% ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ప్రధాన కార్యదర్శి తోట సైదులు, ఉపాధ్యక్షులు గయజ్ పాష కార్యదర్శి దేవా నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు జానీ, సురేష్, లోటస్ బాబ నగర సహాయ కార్యదర్శి కెంబసర్తి నాగేశ్వరరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ యం వెంకట్ నాయుడు ,



కోశాధికారి సిద్దల నగేష్ న్యూ బస్టాండ్ 2 అడ్డా కార్యదర్శి భీమ్ రావ్ ,షఫీ సిటీ బస్టాండ్ రమేష్, రాముఠత్నం తదితరులు పాల్గొన్నారు

# 26 వ సారి రక్తదానం చేసిన ఎర్రబోయిన రాజశేఖర్

## -అభినందించినఈస్ట్ జోన్ డి సి పి రవీందర్

**నర్సంపేట అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పూరస్కరించుకొనినర్సంపేట డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నేడు సిటిజన్ క్లబ్ లో ఏర్పాటుబి చేసిన రక్తదాన శిబిరం లో... నర్సంపేట కు చెందిన ఏ.యస్.ఆర్.సేవా, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ 26 వ సారి రక్తదానం చేశారు... వీరిని వరంగల్ ఈస్ట్ జోన్ డి .సి.పి. రవీందర్ ఏ.సి.పి కిరణ్ కుమార్ అభినందించారు..అనంతరం డి.సి.పిబి రవీందర్ మాట్లాడుతూ... రక్తదానం మరొకరికి ప్రాణ దానమని అన్నారు. రక్తదానం లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు పైబడిన వారు రక్తదానం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో...ఏ సి పి కిరణ్ కుమార్, టౌన్ సి.ఐ లు రమణమూర్తి, చంద్రమోహన్,సాయిరాం,



ఎస్.ఐ లు రవికుమార్,మహేందర్,రాజేష్ వెంకటేశ్వర్లు, రఘుపతి, డివిజన్ పోలీసులు మరియు రాజు, రమేష్ పాల్గొన్నారు...

# ఎమ్మెల్సీగా ఆశీర్వదించండి

## -ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్.

**లక్షెట్టిపేట అక్టోబర్.28(తెలంగాణ పత్రిక ప్రతినిధి)**పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ఆశీర్వదించండి అని ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్షెట్టిపేట కోర్ట్ బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ.. ..పట్టభద్రులందరూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. న్యాయవాదులు తమ ఓటును నమోదు చేసుకొని తనకు మద్దతు తెలిపారు.



# పండరిపూర్ మహారాజ్ పాదయాత్ర ప్రారంభించిన కాసుల రోహిత్





**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్ పండరిపూర్ స్వాములు వెళ్లే పాదయాత్ర ప్రారంభించిన బాన్సువాడ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాసుల రోహిత్ బాన్సువాడ మండలం లోని సోమలిగేశ్వరా దేవస్థానం నుండి నుండి పండరిపూర్ కు కాలినడకన పాదయాత్ర గా వెళు తున్న భక్తులు,పండరి పూర్ మహారాజ్ లు రాములు మహారాజ్ నాందేవ్ మహారాజ్ కబీర్ మహారాజ్ శంకర్ మహారాజ్ ల ఆధ్వర్యంలో పాదయాత్ర గా వెళుతున్న కార్యక్రమానికి వచ్చి పాదయాత్ర ను ప్రారంభించిన కాసుల రోహిత్ ఈ కార్యక్రమం లో మంద సాయిలు మహారాజ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు,బాన్సువాడ నియోజకవర్గ కిసాన్ కాంగ్రెస్ ఇంచార్జ్ శనిగరం కిషన్,బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వా రెడ్డి,బుడ్మి బోర్లం గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు నాయకులు సయ్యద్ జలీల్,మన్నె రమేష్,మన్నె సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓకు సన్మానించిన విశ్రాంతి ఉద్యోగులు

**తెలంగాణ పత్రిక పోతంగల్ అక్టోబర్ 28**. పోతంగల్ మండల కేంద్రంలోని నూతనంగా మండల విద్యాభివృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టి చార్జి తీసుకున్న శుభ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగులు, నాయకులు ఎంఈఓ ఎల్. శంకర్ కు పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాయిలుకు ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... మండల కేంద్రంలోని పాఠశాల అభివృద్ధి కొరకు పాటుపడుతూ పాఠశాల విద్యార్థులకు సరియైన సమయంలో సిలబస్ ను పూర్తిచేసి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూదం లక్ష్మణ్ గంగాధర్ మాజీ సర్పంచ్ శంకర్ వీరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# కత్తెర పురుగు నివారణ కోసం చేపట్టవలసిన నష్ట నివారణ చర్య

సారంగాపూర్ మండల్ అక్టోబర్28 (తెలంగాణ దినపత్రిక) సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో సారంగాపూర్ మండల్ ఏఈఓ వెంకటేష్ , వినూత్న కంపెనీ ప్రతినిధులు అయినా అనూక్, పర్ష రాములు ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి గ్రామం లోనీ గడ్డం మహిపాల్ రెడ్డి యొక్క మొక్క జొన్న పంటను క్షేత్ర సందర్శన చేసి కత్తెర పురుగు నివారణ కోసం చేపట్టవలసిన నష్ట నివారణ చర్యల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఆరే మహేష్, ఆరే మనోహర్, గ్రామ రైతులు శ్రీధర్, మహిపాల్ రెడ్డి,ఆనంద రెడ్డి పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పై అవగాహన కల్పించాలి:అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**నవంబర్ 1 నుంచి నవంబర్ 26 వరకు స్వీప్ కార్యక్రమాల నిర్వహణ**

**విద్యా సంస్థల్లో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరి పేరు నమోదు చేయాలి**

**ఓటర్ జాబితా సవరణ 2025 స్వీప్ కార్యక్రమాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ -28:**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని 18 సంవత్సరాలు నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పై అవగాహన కల్పించాలని, ఓటరు జాబితా సవరణ 2025 పై స్వీప్ కార్యక్రమాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు.సోమవారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఓటర్ జాబితా సవరణ 2025 స్వీప్ కార్యక్రమాల నిర్వహణ పై క్యాంపస్ అంబాసిడర్లు తో సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ,జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 29న రాజన్న సిరిసిల్ల జిల్లాలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాలు నిండిన ప్రజలు తమ పేర్లను జాబితాలో చెక్ చేసుకోవాలని, లేని పక్షంలో నవంబర్ 29 లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.నూతన ఓటరు నమోదుకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు నవంబర్ 1 నుంచి నవంబర్ 26 వరకు స్వీప్ కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న 36 జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో, కేజీబీవీ, రెసిడెన్షియల్ గురుకులాలు, పాలిటెక్నిక్ కళాశాలలో, ఇంజనీరింగ్ కళాశాలలో అర్హులైన యువకులను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ,ప్రతి విద్యా సంస్థకు ఒక క్యాంపస్ అంబాసిడర్ ను నియమించామని, ఆ విద్యా సంస్థలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా అంబాసిడర్ పని చేయాలని అదనపు కలెక్టర్ కోరారు.యువ ఓటర్లతో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ గిరిజన ఓటర్ల నమోదుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాలను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26లోగా వాటిని పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ స్వీప్ కార్యక్రమాలు కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన షెడ్యూల్ ను తూచ తప్పకుండా పాటించాలని, విద్యాసంస్థల్లో ఓటు ప్రాముఖ్యత పై స్లోగన్ రచన పోస్టర్ తయారీ క్విజ్ లు చర్చలు వీధి నాటకాలు ఇటువంటి వినూత్న కార్యక్రమాలు అమలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. విద్యా సంస్థలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడంలో అవసరమైన సహాయ సహకారాలను అంబాసిడర్లు అందజేయాలని, ఓటర్ల నమోదు,





మన ఓటరు వివరాలలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరి చేసుకోవడం, ఓటింగ్ ప్రక్రియ నైతిక ఓటింగ్ పద్ధతులపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్ డి ఓ రాజేశ్వర్, స్వీప్ నోడల్ అధికారి జడ్పీ సీఈవో వినోద్ కుమార్, ఎం.పీ.డీ.వో.లు, క్యాంపస్ అంబాసిడర్లు (కళాశాలలు పాఠశాల ఉపాధ్యాయులు లెక్చరర్లు) సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను పోచారం

## ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం లోని వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను సోమవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కింద పేదలకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్త ఖర్చుల కోసం ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్,వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా,కోటగిరి మార్కెట్ కమిటీ అధ్యక్షులు హన్మంత్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్,మండల అధ్యక్షులు శంకర,షాహిద్,శ్రీనివాస్,అరుణ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి మనోహర్,షాహబ్,ఎండి దావూద్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత రాజకీయాల ప్రక్షాళన నే కామ్రేడ్ ఓంకార్ కి నివాళి.బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్..

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 28,(తెలంగాణ పత్రిక)** కుల మత ప్రాంతీయ తత్వాలతో ప్రజాలను మభ్య పెడుతున్న ప్రస్తుత రాజకీయాలను ప్రక్షాళన చేయడమే కామ్రేడ్ ఓంకార్ కి నివాళి అని బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్ అన్నారు.వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు,అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్, 16 వర్ధంతి సందర్భంగా ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై అక్టోబర్ 17 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా బాగ్ లింగంపల్లిలోని ఓంకార్ భవన్ బి.యన్ హాల్ లో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. దీర్ఘకాలం దేశాన్ని పాలించిన దోపిడి వర్గ,మతోన్మాద,అవినీతి అవకాశవాద పార్టీలు రాజకీయాలను దిగజార్చినాయి అని ఆరోపించారు.ప్రజల ఓట్లతో గెలిచి చట్ట సభలను శాసించిన పార్టీలు ప్రజలకు అనుకూలమైన పాలన పాలన చేయకుండా దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పరచకుండా రాజకీయాలను కలుషితం చేస్తూ రాజకీయాలు అంటే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితికి దిగజార్చారని తెలియజేశారు. ఇన్ని సంవత్సరాలలో ఇంకా కుల మత ప్రాంతీయ తత్వాలు బలపడే విధంగా రాజకీయాలు కొనసాగుతున్నాయని అన్నారు. రాజకీయ విలువలకు నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ ఓంకార్ ని గుర్తు చేశారు. వర్గ నిర్మూలన కోసం కమ్యూనిస్టు లేకం కావాలని బహుజనులకు రాజ్యాధికారం కోసం సామాజిక శక్తులు ఏకం కావాలని ఆశించిన ఏకైక వ్యక్తి కామ్రేడ్ ఓంకార్ అని తెలిపారు. కలుషితమైన ప్రస్తుత రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన ఏసి వర్గ కుల తత్వాలను నిర్మూలించడం తక్షణ రాజకీయ కర్తవ్యంగా భావించడమే ఓంకార్,కి నిజమైన నివాళి అని ముగించారు.మార్క్సిజం,అంబేద్కర్ ఆలోచన విధానంతోనే నేటి భారత సమాజాన్ని మార్చగలం.యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి.తరతరాలుగా దోపిడి పెట్టుబడిదారీ వర్గాల ఆర్థిక విధానాలతో శ్రామిక వర్గ ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందలేదని, బ్రాహ్మణిజ మను స్మృతితో నిచ్చెన మెట్ల వ్యవస్థ బలపడి కుల కుంపటిలో కూరుకుపోయిన బహుజన ప్రజానీకం ఇప్పటికీ ఆత్మగౌరవాన్ని కోల్పోయి అఘాయిత్యాలు, అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రస్తుతం శ్రమ ఏ రూపంలో ఏ స్థాయిలో ఉన్న ఆ స్థాయిలో ఫలితం అందనిదే శ్రామిక వర్గం బలపడదని, కుల మత తారతమ్యాలు అంటరాని తత్వం బలపడుతున్న దానికి ఎదుటి పోరాడినది నిర్మూలించబడదని అన్నారు. ప్రజలందరూ కామ్రేడ్ ఓంకార్, ఆశించిన స్ఫూర్తిగా కుల మత ప్రాంతీయ తత్వాలు లేని కల్మషం లేని రాజకీయాలతో వ్యవస్థ ఉండాలని సమానత్వ భావజాలం ప్రజలలో సాధించినప్పుడే సమాజం మార్పు చెందినట్టు అవుతుందని అన్నారు. ఆ దిశగా వర్గ సామాజిక పోరాటాలు బలోపేతం చేయడమే యంసిపిఐ(యు) కర్తవ్యం గా భావించి కామ్రేడ్ ఓంకార్ 16వ వర్ధంతిని




రాష్ట్రవ్యాప్తంగా జరుపుతూ రాజకీయాలలో విలువలను పెంపొందిస్తూ వర్గ కుల రైతు సమాజం కోసం మరిన్ని ఉద్యమాలను బలోపేతం చేస్తామని ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. యంసిపిఐ(యు)గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదంశెట్టి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు మారోజు సునీల్ కుమార్,యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్,నాయకులు వి తుకారం నాయక్, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, ఈ దశరథ్ నాయక్, డి మధుసూదన్, బి విమల,లక్ష్మణ్, వై రాంబాబు, టి పుష్పలత,జి శివాని, వి.అనిత,ఎన్ నాగభూషణం, డి నరసింహ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుడు మాకు వద్దు

## సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు




**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బొమ్మన్ దేవ్ పల్లి గామం ఎండి ఖలీల్ అహ్మద్ ఉపాధ్యాయుడు బుడిమి గ్రామంలో సరస్వతి దేవతకు పూజ చెయ్యొద్దు అంటూ పిల్లలకు నేర్పిస్తుండు బుడిమి గ్రామస్తులు ప్రజలు ఈ ఉపాధ్యాయుడు మాకు వద్దు అంటూ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు కలెక్టర్ బొమ్మన్ దేవ్ పల్లి స్కూలుకు బదిలీ చేశారు బొమ్మన్ దేవ్ పల్లి గ్రామస్తులు ఈ ఉపాధ్యాయుడు మాకు వద్దంటూ హెచ్ఎం కు సబ్ కలెక్టర్ కు గ్రామస్తులందరూ కలిసి అప్లికేషన్ ఇచ్చారు.

## ప్రాణాలు పోతాయి మహాప్రభో అని

## మొత్తుకున్న పట్టించుకోని సెస్ అధికారులు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,అక్టోబర్ 28)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రామన్నపేట గ్రామం లో గత మూడు రోజుల క్రితం ట్రాక్టర్ కరెంట్ స్థంభం కు డీ కొనడంతో కరెంట్ స్థంభం విరిగి పైన ఉన్న కరెంట్ వైర్ల పై సపోర్ట్ చేసుకొని ఆగింది గాలికి గాని లేక వేరే కారణాల వల్ల గాని కింద పడితే భారీగా ప్రాణనష్టం అలాగే ఆస్థి నష్టం జరుగుతుంది కాబట్టి దీనిని బాగుచేయడం కోసం సెస్ అధికారులు కరెంట్ లైన్మెన్ కు అలాగే ఏఈ కి ప్రజలు సమాచారం అందిచడం జరిగింది అయినా ఇంతవరకు కూడా పట్టించుకోవడం లేదని ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా అని గ్రామస్థులు మండిపడుతున్నారు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుకుంటున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ అక్టోబర్ 28,(తెలంగాణ పత్రిక )**ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతలమానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన గోలెం గంగ చీపూరు దుబ్బా గ్రామ శివారులో గల పట్టా భూమిలో వంశపారంపర్యంగా తనకు రావాల్సిన వాటా భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికల్ పేట మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన అల్లూరి అజయ్ కుమార్ తనకు కంటిచూపు లేనందున సదరం శిబిరంలో పరీక్ష నిర్వహించి ధృవపత్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన రైతులు తమ భూములకు సాగునీరు అందించాలని, వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కెరమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన పవార్ రాము తన ఇంటి పైనుండి విద్యుత్ తీగలు ఉన్నందున తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం ఇందిరా నగర్ గ్రామానికి చెందిన పడిగల నరేష్ గతంలో తమ గ్రామం సింగరేణి భూ సేకరణలో పోయినందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం రాళ్ల పేట గ్రామానికి చెందిన రెడ్డి శ్రీనివాస్ తాను వంకులం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ కార్మికుడిగా పనిచేస్తుండగా అన్యాయంగా తొలగించారని తిరిగి నియమించి తనను ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన కోరిడా ఓదెలు తన భార్య, కుమారుడు దివ్యాంగులు అయినందున పోషణకు ఇబ్బందిగా ఉందని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం తక్కల్లపల్లి గ్రామానికి చెందిన బంద పోశం తన పేరిట గ్రామ శివారులో గల పట్ట భూమికి సంబంధించి పాసు పుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహేగాం మండలం దిగిడా రాంపూర్ గ్రామానికి చెందిన కోవ మారుభాయి తన పేరిట గల పట్టాభూమి ఆన్ లైన్ లో నమోదు కానందున వివరాలు నమోదు చేసి పాసు పుస్తకం జారీ చేయాలని కోరుతూ



దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గత ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తేదారుల నిలువు దోపిడీ లో వారసంత..?

**- గుత్తేదార్ నిర్ణయించిందే ధర ?**

**- మేక, గొర్రె ధర చిన్నదైనా, పెద్దదైనా గుత్తేదారుకు మాత్రం అక్షరాల 250 రూపాయలు చెల్లించవలసిందే..**

**హుజురాబాద్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)**గతంలో లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి, బినామీలతో కథ నడిపిస్తున్న గుత్తేదారు ?జమ్మికుంట అక్టోబర్ 28 జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం నిర్వహించే వారసంతా లో మేకలు, గొర్లు, పశువుల క్రయవిక్రయాలు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జమ్మికుంట పట్టణంలో జరుగుతాయి. ఇదే అదునుగా చేసుకున్న గుత్తేదారులు అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను రైతులను నిండా ముంచుతున్నారు. గతంలో మున్సిపాలిటీకి చెల్లించవలసిన టెండర్ రుసుమును చెల్లించకుండా, వారి బినామీలతో టెండర్లు వేసి, రసీదు ధర వారే నిర్ణయించి ఈ ప్రాంత ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. ఈ సంతలో మేకలు ప్రజలు 250 రూపాయలుగా



ధర ఎవరు నిర్ణయించారు ఎందుకుఇంత అధికంగా వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే మేము 40 నుండి 50 లక్షల వరకు మున్సిపాలిటీకి చెల్లిస్తున్నామని వారిపై ఎదురుదాడికి దిగుతున్నారు. గుత్తేదారులు ఇంత అధికంగా వసూలు చేయడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా ఇదేమీ పట్టనట్టు వారసంత నిర్వాహకులు మేము నిర్ణయించిన ధర తగ్గేదే లేదు అన్న చందంగా వసూలు చేస్తూనే ఉన్నారు. ఈ వారసంత పై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి ఈ దోపిడీని అరికట్టాలని ఈ ప్రాంత ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# బానసంచ అమ్మే వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలి...

**- అగ్నిమాపక శాఖ అధికారి గోపాల్ రెడ్డి**

**హుజురాబాద్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)**దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచి అమ్మకాలు జోరుగా సాగడం ఆనవాయితీ. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న బాణాసంచ దుకాణాల యజమానులకు అగ్నిమాపక శాఖ అధికారి గోపాల్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు 16 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి అనుమతి ఇవ్వడం జరిగిందని, అనుమతులు లేకుండా ఎవరైనా బాణసంచా (పటాసులు) విక్రయిస్తే వాటిని జప్తు చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే డిగ్రీ కళాశాల కళాశాల మైదానంలో దుకాణాలు కేటాయించబడిన వారు తమ తమ దుకాణాల వద్ద కచ్చితంగా నీటి డ్రంబులు , కొద్దిపాటి ఇసుక ఉండే విధంగా చూసుకోవాలని, ప్రతి రెండు షాపుల మధ్యల 10 ఫీట్ల దూరం ఉండాలని సూచించారు.



బాణసంచావిక్రయానికి షాపులు కేటాయించబడిన యజమానులు నిబంధనలు పాటించకుంటే వారి కేటాయించిన అనుమతిని రద్దుచేసి, సామాగ్రిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

# డిసిఎంఎస్ లక్ష్మిదేవిపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సారంగాపూర్ మండల్ అక్టోబర్28(తెలంగాణ దినపత్రిక)**సారంగపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లె గ్రామంలో డిసిఎంఎస్ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ పంపర్తి రంజిత్,వినోద్, రాజం, రాజన్న. మల్లయ్య పాల్గొన్నారు.



# ప్రతి దండారికి 15వేల రూపాయలు కేటాయింపు

**ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

**ఉట్నూర్ అక్టోబర్ 28,(తెలంగాణ పత్రిక )**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ పరిధిలోని ప్రతి దండారికి 15 రూపాయల చొప్పున కేటాయించడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సహకారంతో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ పరిధిలోని 1 వేయి గ్రామాలలో దండారికి 15 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం 1 కోటి 50 లక్షల రూపాయలు దీపావళి కానుకగా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆదివాసి, గిరిజన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, కాపాడుకుంటూ భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**నస్పూర్ కలెక్టరేట్, అక్టోబర్ 28, తెలంగాణ పత్రిక:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్‌లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సి.ఐ.టి. ఈ. జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఉన్నత పాఠశాలలో అర్హత గల ఉపాధ్యాయులను నియమించాలని, నాన్-టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. మందమర్రి మండలం క్యాతనపల్లికి చెందిన వేల్పుల ఓదెలు తనకు సంబంధించి సదరం క్యాంపు కొరకు రీ-అసెస్మెంట్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంట్రాక్టర్‌బస్తీకి చెందిన మంతెన భాస్కర్ తన షాపు పక్కన స్థలములో జరుగుతున్న అక్రమ కట్టడాల తొలగింపుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డు నివాసులు తమ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సి.సి. రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన జంగా మరియమ్మ తనకు వారసత్వంగా వచ్చిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని బెదిరింపులకు పాల్పడగా జాతీయ ఎస్.సి. కమిషన్ సభ్యులను ఆశ్రయించానని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారని, వారిని రిమాండ్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన రేగుంట కొమురయ్య తనకు గల భూమిలో పవర్ గ్రిడ్ సంస్థ నిర్మించిన టవర్‌కు సంబంధించి రావలసిన డబ్బులను ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామ గిరిజన వాసులు తాము నిరుపేద గిరిజనులమని, తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం దొనబండ గ్రామానికి చెందిన బోసాల దుర్గయ్య గతంతో తాము వ్యవసాయం చేసుకుంటున్న భూమి నుండి ప్రకృతివనం పేరిట కొంత భూమిని తీసుకున్నారని, ఇప్పుడు ప్రభుత్వ భూమి ఉండగా సబ్-స్టేషన్ ఏర్పాటు చేయాలని చెబుతూ మిగతా భూమిని తీసుకుంటున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నెల్కివెంకటాపూర్ గ్రామానికి చెందిన సిద్దం శ్యామల తాము కళ్యాణలక్ష్మి కొరకు దరఖాస్తు చేసుకున్నామని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు... మందమర్రి మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన కటుకూరి చంద్రారెడ్డి తాను గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని, ఇందులోకి వెళ్ళేందుకు గత సంవత్సరాలుగా వినియోగించే వాగు ఒడ్డు వెంట ఉన్న దారితో పాటు వాగులో కొంత భాగాన్ని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకొని తమను భూమిలోకి వెళ్ళకుండా అడ్డుకుంటున్నాడని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన లశెట్టి రాజయ్య తన తండ్రి గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమిని తన పేరిట పట్టా మార్పు చేసి నూతన పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపుదల, ఓటరు జాబితా రూపకల్పనపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 1, 2024 నాటికి 18 సం?ల వయస్సు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు నమోదు చేసుకొనే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపొందించడంతో పాటు తక్కువ పోలింగ్ నమోదు అయిన ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డిగ్రీ కళాశాలల్లో క్యాంపస్ అంబాసిడర్లను ఎంపిక చేసి విద్యార్థులకు ఓటు హక్కు విలువపై అవగాహన కల్పించడంతో పాటు ఓటు హక్కుపై పాటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం ద్వారా ఓటు విలువ తెలియజేయాలని తెలిపారు. ప్రజల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కరపత్రాలు పంపిణీ చేయాలని, ఆటోల వెనుక స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఆడియో, వీడియో సాధనాల ద్వారా ప్రచారం నిర్వహించాలని, అన్ని కళాశాలల్లో ఓటు నమోదుపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వయం సహాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించి ర్యాలీలు, 2కె రన్ కార్యక్రమాలు, షాపింగ్ మాల్స్ వద్ద అవగాహన కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఆదివాసీ, గిరిజన ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-19, పట్టభద్రుల





ఎం.ఎల్.సి. కొరకు ఫారం-18 ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. దివ్యాంగులు, అంధులు, ట్రాన్స్‌జెండర్లు, వయోవృద్ధులు, 18 సంలు వయస్సు నిండి అర్హత గల వారిని ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి ప్రజలకు అవగాహన కలిగించే విధంగా విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి దారి ఇజం పతనం కాయం

### భవిష్యత్ కమ్యూనిస్టులదే
### శ్రీలంక స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం
### సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సన్నహాక సమావేశంలో
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి






**తెలంగాణ పత్రిక సూర్యాపేట అక్టోబర్ 28:** పెట్టుబడిదారీ ఇజం పతనం ఖాయమని,రానున్న కాలం కమ్యూనిస్టుల దేనని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డిపిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎన్ గార్డెన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సన్నహాగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతోపేద, మధ్యతరగతి కలగకుండా చూడాలన్నారు. మూసి కాలువపై నివాసముంటున్న పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇల్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చివేయాలని సూచించారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం ) నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ (ఎం ) పార్టీ గ్రామస్థాయి నుండి, ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణ పై దృష్టిపెడుతున్నామన్నారు.

ఈ మహాసభల విజయవంతం కై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి,సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సి పి ఐ (ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేత
### ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్



**పెబ్బేరు,అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక)** పెబ్బేరు పట్టణ కేంద్రంలో సోమవారంరోజు అసదుద్దీన్ ఓవైసీ అక్బరుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పెబ్బేరు మున్సిపాలిటీ 11వ వార్డ్ చెందిన ఎం.డి ముజీబ్ సన తన్వీర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ అందచేశారు.అందుకు గాను లబ్ధిదారు అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీ, మజీద్ హుస్సేన్, కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మండల ఉప అధ్యక్షుడు జకీర్, ఎంఐఎం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయరాజ్,జనరల్ సెక్రెటరీ అమెర్,మస్తాన్, సమీర్,తదితరులు పాల్గొన్నారు..

## మేడిపల్లి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయ సంఘం టి.పి.యు.ఎస్



**మేడిపల్లి, భీమారం. అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ వసంత కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టి.పి.యు.ఎస్ మేడిపల్లి అధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, తెలంగాణ ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన 4 డి.ఏ లు, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని పి.ఆర్.సి రిపోర్టు తెప్పించుకోని అమలు చేయాలని వినతి పత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సందెల మల్హాల్ రావు, ప్రధాన కార్యదర్శి మునిందర్, శ్రీధర్, అశోక్, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాల్ని తెగించి మరి ప్రాణాన్ని కాపాడిన టోల్ సిబ్బంది :

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లో గల టోల్ ప్లాజా లో విషాదకర సంఘటన చోటుచేసుకుంది కారు హైదరాబాద్ నుండి వొక్సన్ యూనివర్సిటీ నుండి తిరుగు ప్రయాణంలో కాంకోల్ వైపు నుండి హైదరాబాద్ వెళుతున్న కార్%యూ08₹%4984 కారు నడుపుతున్న వ్యక్తి కి ఫిడ్స్ రావడం జరిగింది అట్టి సంఘటనని గమనించిన టోల్ సెక్యూరిటీ గార్డ్ వాహనాన్ని ఆపడానికి ప్రయత్నించ్చాడు సెక్యూరిటీ తులజారామ్ మరియు టోల్ సిబ్బంది సందీప్ గౌడ్ వాహనాన్ని కాంక్రీట్ బారియర్ సహాయంతో వాహనాన్ని ఆపారు ఆ సమయంలో వాహనం నడుపుతున్న వ్యక్తిస్పృహ కోల్పోయాడు వాహనం లోపలినుంచి లాక్ అయిపోయింది ఆ సమయంలో ఏంచేయాలో తోచక వాహనం యొక్క అద్దామును పగలగొట్టి అందులోని వ్యక్తిని బయటి తీయడం జరిగింది ఆ సమయంలో వ్యక్తి స్పృహ కోల్పోయిన ఉన్నాడు ఆ సమయంలో టోల్ ప్లాజాలోని పారామెడిక్ లో విశ్రాంతి తీసుకున్న తరువాత స్పృహలోకి వచ్చాడు ఆ తరువాత వారి కుటుంబసభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది వారి కుటుంబ సభ్యులు టోల్ ప్లాజా వద్దకు వచ్చి సంఘటన ఎలా జరిగిందో తెలుసుకొని వారు టోల్ ప్లాజా సిబ్బందిని అభినందనలు తెలపడం జరిగింది






## ఎస్టి కమ్యూనిటీ హాల్ కి భూమి పూజ చేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 28** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని గాయత్రి కాలనీలో టౌన్ ఎస్టీ కమ్యూనిటీ హాల్ కోసం భూమి పూజ చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు పోతూ ప్రజల అభిమానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుందని అన్నారు, వాస్తవాలు లేని అసత్యాలతో బారాస బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, గంధం అంజి, ఎస్టి కమ్యూనిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## అనీమియా వ్యాధిగ్రస్తురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత..

### -ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28. తెలంగాణ పత్రిక** కామారెడ్డి జిల్లా కుప్రియాల్ గ్రామానికి చెందిన పోచవ్వ (70) వృద్ధురాలు అనీమియా వ్యాధితో బాధపడుతుండడంతో వారి కుటుంబ సభ్యులు ఓ పాజిటివ్ రక్తం కావాలని సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త రాకేష్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని కేబీసీ రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు జీవన్ వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.



## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ





**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి అనంతరం బాన్సువాడ నుండి శబరిమలకు పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప దీక్ష స్వాముల బృందానికి జండా ఊపి పాదయాత్రను ప్రారంభించిన పోచారం ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు అయ్యప్ప స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి

## బూర్గంపాడు పోలీస్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు నిత్యం పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులో సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, సీఐ వినయ్ కుమార్, ఎస్సైలు రాజేష్, నాగబిక్షం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పశుగణన కార్యక్రమానికి సహకారం అందించాలి... కలెక్టర్ రాహుల్ రాజ్

**అక్టోబర్, 28 తెలంగాణ పత్రిక**ఉమ్మడి జిల్లా మెదక్ సిద్దిపేట్ పశు గణన కార్యక్రమం పై సమగ్ర సమాచారాన్ని అందించి పశుసంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. 21వ అఖిలభారత పశుగణన పోస్టర్ను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం సంబంధిత శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 25వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమం ద్వారా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్స్ కు సహకరించి పశుగణన సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికై చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పించబడుతుందన్నారు. పశుగణన సమాచారం సేకరణ కొరకు మెదక్ జిల్లాలో 21 డాక్టర్లు, ఉండగా, 81 మంది సూపర్వైజర్లు తోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశు పెంపకం దారులు అధికారులకు సహకరించి సమగ్ర సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. పశు సంపద ఉత్పత్తి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా పశుదరణ కార్యక్రమాన్ని పశు సంరక్షణ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు పక్షులు తదితర 16 జాతులు వివరాలు మరియు వాటి జాతి లింగం వయసు వివరాలు ఆరా తీసి వివరాలను ప్రత్యేక యాప్ లో భారత్ పశుదాన్ యందు నమోదు చేస్తారని చెప్పారు. పశువులు సంపదలతో పాటు రైతు పేరు ఇంటి నెంబర్ ఫోన్ నెంబర్ డిజిటలైజేషన్ ద్వారా పోర్టల్లో నమోదు చేస్తారని తెలిపారు. సర్వే చేపట్టిన ఇంటికి గుర్తుగా ఒక స్టిక్కర్ అతికించడం జరుగుతుంది అన్నారు . ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య మండల పశువైద్యాధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన అధ్యక్షునిగా బుస దశరథం

**ముస్తాబాద్ ,అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా బుసదశరథం ఎన్నికయ్యారు. నూతనముగాఎన్నికైన ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు దశరథం సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని 13 మండలాల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షుడిని ఘనముగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వేములవాడ సిరిసిల్ల పట్టణములతోపాటు 13 మండలాల ఆర్యవైశ్య కులస్తుల కోసం ఎల్లప్పుడు నా యొక్క కృషి సహకారాలు ఉంటాయన్నారు. పేద ఆర్యవైశ్య కుటుంబాల శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిరిసిల్ల వాస్తవ్యులు దుర్గ శ్రీనివాస్ నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కటకం



సత్తయ్య, మాజీ అధ్యక్షుడు అల్లాడి శ్రీనివాసు, వేములవాడ, సిరిసిల్ల, ఇతర మండలాల ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం తీసుకోవాలి

## - వెనేక్కేపల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవం..

**సైదాపూర్, అక్టోబర్28(తెలంగాణ పత్రిక):**రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తాహాశీల్దార్ మంజుల, ఎంపీడీవో యాదగిరి తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెనేక్కేపల్లిలో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ టీ సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాహాశీల్దార్ మంజుల, ఎంపీడీఓ యాదగిరి, ఐకెపి ఏపీఎం కుమారస్వామిలు సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాల్ కు 2320రూపాయలు పొందాలని కోరారు. సన్నాలకు రూపాయలు 500బోనస్ ధర ప్రభుత్వం




కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ పీఎం కుమారస్వామి, చైర్ పర్సన్ పిట్టల శైలజ, వైస్ చైర్మన్ మాలతి, సెంటర్ ఇంచార్జ్ రంజిత్, సీసీలు రమేష్, శ్రీనివాస్, జమున, రాజేశ్వరి, వివో ఏలు రేణిశ్రీ, కనకలక్ష్మి, అనిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులను మోసం చేస్తే సహించేది లేదు

## - జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం



**హుజురాబాద్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో అడ్తిదారుల సమావేశం నిర్వహించడం జరిగింది మార్కెట్ కు తీసుకు వచ్చే రైతులను నష్టపోకుండా చూడాలని రైతులను మోసం చేస్తే సహించేది లేదని అడ్తిదారులకు తెలపడం జరిగింది. రైతులు నేరుగా పత్తిని మార్కెట్ కి తీసుకువస్తే లాభం జరుగుతుందని



చెప్పడం జరిగింది. పత్తిని చూడకుండానే ఖరీదు చేసి మిల్లులకు పంపడం సరికాదని హెచ్చరించారు. ప్రస్తుత సంవత్సరంలో పత్తి ధరలు వరంగల్ ఖమ్మం మార్కెట్ కంటే తక్కువగా నిర్వహించడం జరుగుతుంది. దీనివల్ల రైతులు నేరుగా మిల్లులకే తీసుకుపోవడం జరుగుతుంది అని కార్యదర్శి ఆర్ మల్లేశం అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్తిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మార్కెట్ సిబ్బంది, అడ్తిదారులు పాల్గొనడం జరిగింది.

# ధర్మాగ్రహ దీక్ష-తపస్ వినతి పత్రం..

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి అక్టోబర్ 28:**ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ టిపియుఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్మాగ్రహ దీక్షలో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల తహసిల్దార్ కార్యాలయం రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు కు తపస్ వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసయా చారి మాట్లాడుతూ.. గత కొంతకాలంగా పిఆర్సి, 5డి ఏ లు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు సామల రమేష్, జిల్లా కోశాధికారి బాలరాజు పాల్గొన్నారు.



# ఫీల్డ్ అసిస్టెంట్ పై కలెక్టర్ కు పిర్యాదు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)**హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పై సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు పిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ తన సొంత ఇంటి నిర్మాణ పనులకు ఉపాధి కూలీలను ఉపయోగించుకున్నారని, కూలీలు జాబ్ కార్డులు అడిగితే వారిని అసభ్యంగా దుర్భాషలాడుతున్నారని పిర్యాదు లో పేర్కొన్నారు. హరితహారం మొక్కలను కాపాడడంలో ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన తప్పులను గత నెలలో జరిగిన సామాజిక తనిఖీలో గుర్తించినా అతనిపై సంబందిత మండల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. గత నెలలో జరిగిన గ్రామసభ ఎలాంటి చాటింపు లేకుండా గ్రామస్తులు లేకుండానే, గుట్టు చప్పుడు కాకుండా




కేవలం అధికారులు మాత్రమే గ్రామసభ నిర్వహించారని పేర్కొన్నారు. అవినీతి చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను సంబందిత మండల అధికారులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, ఫీల్డ్ అసిస్టెంట్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పిర్యాదు చేశారు.

# శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంకు విరాళం

## శ్రీ లక్ష్మీ నరసింహ ఫ్లయస్ సిమెంట్ బ్రిక్స్ కొడిమ్యాల వారి సౌజన్యంతో

**కొడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 26. ( తెలంగాణ పత్రిక)** కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల వాస్తవ్యులు గడ్డం చంద్ర మోహన్ రెడ్డి – కవిత (ఫ్యాక్స్ వైస్ చైర్మన్)కుమారుడు నితిన్ రెడ్డి. కూతురు: ప్రీతిరెడ్డి రాజ పోషకులుగా 50,116=00/-(యాభై వేల నూట పదహారు విలువ గల సిమెంట్ ఇటుకలు ప్రహరీ గోడ కోసం )ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి వస్తు రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి ,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ తరఫున, భక్తుల తరఫున, గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఇంకా భక్తులు ధన రూపేనా వస్తు





రూపేనా సహకరించాలని కోరారు. కుటుంబ సభ్యులకు స్వామివారి మంగళ శాసనములు

# హన్మకొండ ఏసీపీ కేయుసీ పీఎస్ లో వార్షిక తనిఖీలు



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)** వార్షిక తనిఖీలో బాగంగా కె దేవేందర్ రెడ్డి, ఏసీపీ హన్మకొండ పిఎస్ కే యు సి సిబ్బంధి యూనీఫార్మ్ టర్న్ అవుట్ మరియు వారి కిట్ ఆర్టికల్స్ లను తనికి చేసి వారితో కవాతు (పరేడ్) చేయించి, ఆ తరువాత పోలీస్ స్టేషన్ యొక్క అన్నీ రకాల రికార్డు లను తనికి




చేసినారు. సిబ్బంధి లో కొంత మందికి నగదు పారితోషికాన్ని రివార్డ్ రూపంలో ఇచ్చారు మరియు సిబ్బంధి కి లా %౦% ఆర్డర్ డ్యూటిలు మరియు నైట్ పెట్రోలింగ్ డ్యూటిలు మరియు ఇతర ఫంక్షనల్ వర్టికల్ వైస్ డ్యూటిల పట్ల అవగాహనను క్లుప్తముగా తెలిపారు. సిబ్బంధి సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక)**మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో సోమవారం సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ సంచికను మంత్రి తుమ్మల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలపై వార్తలు రాస్తూ అనేక కథనాలతో ముందుకు వెళ్తున్న పత్రిక యాజమాన్యాన్ని పాత్రికేయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కె వి




సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్, ఎర్ర వసంతరావు, రావు గంగాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మమ్మల్ని ఆపేది ఎవరు

## -యదేచ్ఛగా రాత్రి వేళలో అక్రమంగా మట్టిని తరలింపు..
## -రెవిన్యూ అధికారులకు ఫోన్ చేసినా చర్యలు శూన్యం..

**తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం:**-కన్నాయిగూడెం మండలం గ్రామంలో గ్రామంలో అధికార పార్టీ నేతలు మమ్మల్ని ఎవరు ఆపేది ? అన్నట్టు అక్రమ మట్టిని రెండు రోజులు నుండి తరలిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే ఏటూర్ గ్రామంలో గత రెండు రోజుల నుంచి గోదావరి నది ప్రక్కన అధికార పార్టీ నేతలు సహకారంతో మట్టి తవ్వకాలు ఇష్టానుసారంగా చేపట్టి మట్టిని తరలిస్తున్నారు. మీడియా స్థానిక గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసిన చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గప్ చిప్ అన్నట్టు రెవెన్యూ



అధికారుల తీరు ఉందని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఓ పత్రిక విలేఖరి రాత్రి సమయంలో అక్రమ పట్టి తవ్వకాలపై తహసిల్దార్ కు, ఫోన్ చేసినప్పటికీ మేము అయ్యితే పర్మిషన్ ఇవ్వలేదు. మాకు ఇప్పుడే తెలిసింది, టీఎస్ ఎం డిసి వారు ఇచ్చారని సమాధానం చెప్పారు. ఈ అక్రమ తవ్వకాలపై చర్యలు చెప్పటేది ఎవరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కబ్జా చెరవీడిన ప్రభుత్వ భూమి




**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):**-అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ సిబ్బంది సోమవారం రోజు కూల్చివేయించారు. మండల పరిధిలోని సుర్మాయిగూడ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 128/1 లో గల 0.25 ఇరవై అయిదు గుంటల ప్రభుత్వ భూమిలో ప్లాట్లు చేసిన కడ్డీలను రెవెన్యూ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి భూములలో ఇతరులు ఎవరూ లావాదేవీలు జరపకూడదనే ముఖ్య ఉద్దేశంతో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కూల్చివేతలలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు పరిపాలనలో ఐఏఎస్ ఐపీఎస్ అధికారులకు గ్రామాల అధ్యయనం బాగా ఉపయోగపడుతుంది

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ అక్టోబర్ 28:**డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అఖిలభారత సేవలు, కేంద్ర సర్వీస్ లకు సంబంధించిన అధికారుల బృందం ఈనెల 21 నుండి 28 వరకు నల్గొండ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై అధ్యయనానికి వచ్చిన విషయం తెలిసిందే.కాగా సోమవారంతో వీరి అధ్యయనం ముగియగా, జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వారి అధ్యయన అనుభవాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఐఏఎస్, ఐపీఎస్, మరియు ఇతర కేంద్ర సర్వీసుల ఉద్యోగాలలో శిక్షణ పొందే అధికారులకు గ్రామస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అధ్యయనం చేయడం వారు సర్వీస్ లో ఉన్నతకాలం మర్చిపోలేని అనుభూతిగా మిగులుతుందని తెలిపారు.వారి అధ్యయనంలో అనుభవాలను విన్న అనంతరం ఆయన ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు.ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమంలో భాగంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని వాటిలో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా దారిద్రరేఖకు దిగువున్న వారికి బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం రూపాయికి కిలో బియ్యాన్ని ఇస్తున్నదని, జనవరి నుండి సన్నబియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.భూములకు సంబంధించి గతంలో ధరణి పోర్టల్ ఉండేదని, రికార్డులు సరైనవిగా లేకపోవడం వల్ల లోప భూయిష్టం కారణంగా నూతన ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో దేవరకొండ, నందికొండ మున్సిపాలిటీలు నూతనంగా వెలిసిన మున్సిపాలిటీలు అయినప్పటికీ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు యాజమాన్య హక్కులు లేవని ,వాటిని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. మండల స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ లేదని, తాసిల్దార్ ఆన్లైన్ ద్వారా భూముల అంశాలను పరిశీలిస్తున్నారని తెలిపారు.ఎంపీడీవో ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు, తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం గ్రామపంచాయతీకి పంచాయతీ కార్యదర్శి అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇతర అంశాలను చూసే వ్యక్తిగా ఉంటున్నారని వెల్లడించారు.గ్రామంలో వైద్య ఆరోగ్య విషయాలను అంగన్వాడి, ఆశ కార్యకర్తలు చూస్తుండగా, విద్య లో భాగంగా ప్రతి గ్రామంలో పాఠశాల హెడ్మాస్టర్,ఉపాధ్యాయులు ఉంటారని, గ్రామపంచాయతీ నోడల్ ఏజెన్సీగా ఉంటుందని తెలిపారు.ఎవరైనా మహిళ గర్భవతి అయినప్పటి నుండి ప్రసవానంతరం బిడ్డకు ఆరు సంవత్సరాలు వచ్చే వరకు ప్రభుత్వమే వారి ఆరోగ్య సంరక్షణ బాధ్యతను తీసుకుంటుందని, బిడ్డకు వ్యాక్సినేషన్ సైతం ఇస్తుందని తెలిపారు.ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా రక్షిత మంచినీటిని ప్రభుత్వం అందిస్తున్నదని ,ప్రతి మనిషికి ప్రతిరోజు 100 లీటర్ల రక్షిత మంచినీరు అందించేలా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయంలో భాగంగా రైతు భరోసా , రైతు బీమా పథకాలు మంచి పథకాలని, రైతు భరోసా కింద ఎకరాకు పదివేల రూపాయలు ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, అలాగే కౌలు రైతులకు సైతం ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. రైతు బీమా కింద ఎవరైనా రైతు చనిపోతే 10 ,15 రోజుల్లోనే చనిపోయిన రైతు కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమాను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.వీటితోపాటు గ్రామ ,మండల స్థాయిలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదని ఆయన కేంద్ర సర్వీసుల బృందం అధికారులకు వివరించారు.స్థానిక సంస్థల అతను కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, నల్గొండ ఇన్చార్జి ఆర్డీఓ శ్రీదేవి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పటాసుల విక్రయానికి పర్మిషన్ తీసుకోవాలి..

### ఎస్సై మురళీధర్ రాజు



**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి అక్టోబర్ 28:** దీపావళి పండగ పురస్కరించుకుని పటాసుల విక్రయించే షాపులు పోలీస్ పర్మిషన్ తీసుకోవాలని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు సోమవారం సూచించారు. పండుగ కోసం తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకునేవారు అనుమతి తీసుకొని పటాసులు అమ్మాలన్నారు. ఫైర్ స్టేషన్ల అనుమతి సైతం తప్పనిసరి అన్నారు.భద్రతా ప్రమాణాలు పాటించకుండా దుకాణాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. షాపుల వద్ద ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ మేజర్స్ తీసుకోవాలన్నారు.దుకాణాలు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నట్లయితే తమకు సమాచారం అందించాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు

# ప్రారంభించిన ఎమ్మెల్యే

### దళారులను నమ్మి మోసపోవద్దు



**చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యంకొడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 28.(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండలం పూడూర్, కొనాపూర్, సూరంపేట గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. రైతులు ఇబ్బంది పడకుండ నిర్వహకులు అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, పిసిసి సభ్యులు గోగురి మహిపాల్ రెడ్డి ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, వైస్ చైర్మన్ సావనపల్లి రమేష్, కడారి మల్లేశం, భూషణ్ రెడ్డి,అయిలయ్య,రాజమల్లుచంద్రమోహన్ రెడ్డి,దూమాల నర్సయ్య,దాసరి లక్ష్మణ్,గుగులోత్ వినోద్, బొజ్య నాయక్,అజయ్,కవ్వం మధు, శ్రవణ్,, గణేష్,మహేష్,మ్యాక రమేష్,గోల్కొండ రాజు, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో ప్రతి 3 నెలలకు ఒకసారి ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సమీక్ష

### తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.నవంబర్ 12న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ ప్రారంభం సింగరేణి సీఎండీ శ్రీ ఎన్. బలరామ్.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక**సింగరేణి భవన్ : సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి లైజన్ ఆఫీసర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని, ప్రమోషన్లు, పోస్టింగులలో ఈ వర్గాలకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం మధ్యాహ్నం జరిగిన కమిషన్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్, కమిషన్ సభ్యులు, సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు, ఉద్యోగ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ అధికారులకు ప్రమోషన్లు కల్పించే కమిటీలలో, రక్షణ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ కులాల నుంచి కనీసం ఇద్దరిని సభ్యులుగా చేర్చాలని సూచించారు. తద్వారా ఆ కులాల వారికి అన్యాయం జరగకుండా చూసి అవకాశం ఉంటుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ జాతికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన విగ్రహాలను ప్రతీ జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేయాలని, అవసరమైతే ఈ విషయంలో ప్రభుత్వం తరఫున మాట్లాడి సహకరిస్తామని వివరించారు. సింగరేణి సంస్థ చైర్మన్ గా ఉన్న ఎన్. బలరామ్ ఇప్పటికే అన్ని రకాల సమస్యలను సమర్థంగా పరిష్కరిస్తున్నారని, కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలను కూడా పరిష్కరించాలని సూచించారు. అలాగే సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కమీషన్ చైర్మన్ సూచించిన విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సింగరేణీలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో పేర్కొన్న ప్రతి సమస్యను తాను నమోదు చేసుకున్నామనీ, నిబంధనలు మేరకు అన్ని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కమిషన్ సూచన మేరకు సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ కార్యాలయాన్ని కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో ఏర్పాటు చేశామని, నవంబర్ 12వ తేదీన దీనిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశం ప్రారంభంలో అన్నిఏరియాల నుంచి వచ్చిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు వివిధ రకాల ప్రమోషన్లు, బదిలీలలో ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. అనేక వ్యక్తిగత, ఉద్యోగ సమస్యలు కూడా కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు.
ఈ సమస్యలను తిరిగి కమిషన్ వారు సంస్థ చైర్మన్ కు వివరించారు



వీటిపై నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్ తో పాటు సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పర్సనల్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్. డి. ఎం.సుభాని, జీఎంలు శ్యామ్యూల్ సుధాకర్, కవిత నాయుడు, మిస్ బెనడిక్ట్ నికోలస్, ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్, ఎస్టి చీఫ్ లైజన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య, జీఎంలు సురేష్ బాబు, బండి వెంకటయ్య, సూర్యనారాయణ, డీజీఎం పర్సనల్ అజయ్ కుమార్ ఇంకా సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల నాయకులు, ఏరియాల లైజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## బాణాసంచా అమ్మకాలకు లైసెన్సు తప్పనిసరి

### గూడూరు రాంలీల గ్రౌండ్ లో మాత్రమే అమ్మకాలు చేయాలి సిఐ. కె. బాబురావు



**పెద్ద గూడూరు/ కొత్తగూడెం/ గంగారం:- అక్టోబర్ 28. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):-** సోమవారం రోజున గూడూరు మండల కేంద్రంలో, లైసెన్సు కలిగిన వారు మాత్రమే, ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి బాణాసంచా విక్రయాలు చేయాలని గూడూరు సిఐ, కె. బాబురావు తెలిపారు. బాణసంచా నిలువలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరిగా, ప్రభుత్వ నిబంధనలకు లోబడి విక్రయాలు చేపట్టాలి. తమ ఇష్టానుసారంగా, అనుమతులు లేకుండా, బాణసంచా సామాగ్రి అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ కె బాబురావు అన్నారు. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో అక్రమంగా బాణాసంచా తయారీ, సరఫరా, విక్రయా లు చేసే వారిపై, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా జన సంచార స్థలాల్లో విక్రయించిన, కఠిన చర్యలు తప్పవని అన్నారు. లైసెన్సు అనుమతులు పొందిన వారు, రామ్ లీలా మైదానం అంగడి ప్రాంగణంలో, బాణ సంచాలను విక్రయించాలని అన్నారు. షాపులు అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని గూడూరు సిఐ, కె. బాబురావు అన్నారు.

# భూ కబ్జాదారుడికి మద్దతు పలుకుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, సీపీకి ఫిర్యాదు

**హుజురాబాద్, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)**మున్సిపల్ పరిధిలోని కొత్త పెల్లికి చెందిన కాటుపల్లి రాజు పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు తన తల్లిదం డ్రులు 20 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన ఆరు గంటల భూమిని స్థానిక అధి కారుల మద్దతుతో ఒక వ్యక్తి కబ్జా చేయాలని చూస్తున్నాడని, ఇట్టి విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, సీపీకి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు కాటిపెల్లి రాజు తెలిపారు. బాధితుడు రాజు తెలిపిన వివరాల ప్రకారం. జమ్మికుంట మున్సిపల్ పరిధి ధర్మారం శివారులోని సర్వే నెంబర్ 465/బి/4 లో 20 ఏళ్ల క్రితం తన తల్లిదండ్రులులైన కాటిపెల్లి లక్ష్మి, కీశే శంకరయ్య వొడ్డెపల్లి బుచ్చిరాజ లింగంకు చెందిన 0-06 గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. అప్పటి నుండి సదరు భూమి తమ ఆధీనంలోనే ఉందన్నారు. ఆరు నెలల క్రితం నుంచి అట్టి భూమితో ఎలాంటి సంబంధం లేని ఏనుగు జయపాల్ రెడ్డి అనే వ్యక్తి తనకున్న అర్థబలం, అంగబలం ఉపయోగించి నాకు సంబందించిన 0-06 గంటల భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తుండడంతో తాను ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. జయపాల్ రెడ్డి మాత్రంతన కున్న పలుకుబడిని ఉపయోగించి స్థానిక అధికారుల అండ దండలతో సర్వే నెం: 464 లో 0- 04 గుంటల భూమి తనకు ఉందంటూ అక్రమంగా సర్వేనెంబర్ 465/బి/4లోని తనకు చెందిన ఆరుగుంటల భూమిని కబ్జా చేయాలని చూస్తూ తనపై తప్పుడు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. నా భూమిని నేను ట్రాక్టర్ తో చదును చేసుకుంటుండగా స్థానిక టౌన్ సి.ఐ సహకారంతో నా మీద తప్పుడుకేసులు పెట్టడమే కాకుండా ట్రాక్టర్ డ్రైవర్పై కేసు నమోదు చేసి ట్రాక్టర్ను రెండు రోజులు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచినట్లు చెప్పారు. జమ్మికుంట తహశీల్దార్ సైతం సదరు భూమికి సంబంధించిన పత్రాలను పూర్తి స్థాయిలో పరిశీలించకుండా దానే నా వద్ద ఉన్న పత్రాలు సరియైనవి కాదంటూ, నాపై డిటి సంతకం ఫోర్జరీ చేసినాడని తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తహశీల్దార్ చేసిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగానా భూమిని కబ్జా చేయాలని చూస్తున్న వ్యక్తులకు అను కూలంగా స్థానిక సీఐ ఉన్నతాధికారులకు నివేదిక పంపించడముతో నేను నాకు జరిగిన




అన్యాయముపై నా వద్ద ఉన్న ఆధార ములతో జిల్లా కలెక్టర్, జిల్లా సీపీని కలిసి వాస్తవాలను వివరించినట్లు చెప్పారు. జిల్లాఅధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించడం జరిగిందన్నారు. సదరు భూమి నాది కాదని తేలితే అధికారులు నాపై ఎలాంటి చర్యలు తీసుకున్నా సహకరి స్తానని అన్నారు. వీరితో తనకు తన కుటుంబానికి ప్రాణహాని ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు

# ధర్మాన్ని మనము అనుసరిస్తే ఆ ధర్మమే మనల్ని రక్షిస్తుంది"

### సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మాచారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ పత్రిక ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 28** బీ"ధర్మాన్ని మనము అనుసరిస్తే ఆ ధర్మమే మనల్ని రక్షిస్తుంది" అనిసత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మాచారి లక్ష్మారెడ్డి అన్నారు .ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం లో సోమవారం ఏకాదశి సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మాచారి లక్ష్మారెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపతి సార్ , రాంరెడ్డి , రాములు గౌడ్, బండారి బాల్ రెడ్డి, పద్మక్క కిషన్ రెడ్డి, ఆనంత రెడ్డి , నారాయణ గుప్తా అంజమ్మ లు పాల్గొని సత్సంగం నామాలు వివరించారు ,సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మాచారి లక్ష్మారెడ్డి భూమి ని ప్రపంచంలో సత్యం కాపాడుతుందన్న ,ఆత్మ కు మరణంలేదన్నారు భగవంతుడు అంతటా ఉన్నాడన్నారు, ఆయనను మనం చూడలేం కాని ఆయన మాత్రం మనను చూస్తాడన్నారు,ఆశ్రామాలు సూపర్స్పెషాలిటీ ఆసుపత్రులాంటివని అందుకే మనం పవిత్రమైన



ఆశ్రామాలను ఆశ్రాయించి భక్తి ని ముక్తిని పొందాలన్నారు,సత్సంగ సదనం ట్రస్టు సభ్యులు గంప నాగేంద్రం గుప్తా నిత్య పఠనీయ విధి పేరుతో ముద్రించిన ఆధ్యాత్మిక పుస్తకాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు,అనంతరం పాల్గొన్న భక్తకోటికి సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మాచారి లక్ష్మారెడ్డి తీర్థప్రసాదాలు వితరణ చేశారు,

# ఎస్టి కమ్యూనిటీ హాల్ కి భూమి పూజ

### -డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. ౼టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్వాకుల వెంకట రాములు

**పెబ్బేరు అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సోమవారం రోజు గాయత్రి కాలనీలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, ఆధ్వర్యంలో ఎస్టీ కమ్యూనిటీ హాల్ కోసం ఈరోజు భూమి పూజ చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు పోతూ ప్రజల అభిమానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుందని, వాస్తవాలు లేని అసత్యాలతో బారాస బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు రాములు యాదవ్, రాంపురం సహదేవుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోమాలపల్లి కృపాకర్ రెడ్డి,వల్లపు రెడ్డి రణధీర్ రెడ్డి, కౌన్సిలర్ ఎల్లస్వామి సూగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్,విజయ్ గౌడ్,వెంకట్ రెడ్డి దేవన్న గౌడ్ రాజు నాయక్,కోళ్ల భరత్ ,పి అనిల్ నరేష్ గంధం అంజి , ఎస్టి కమ్యూనిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సురేందర్ కుమార్

**మేడిపల్లి, భీమారం. అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన కాచారం, వెంకట్రావుపేట్, దమ్మన్నపేట్, వల్లంపల్లి గ్రామాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి సురేందర్ కుమార్ ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీ లు, వివో అధ్యక్షులు, వివోఏ లు, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ఎద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-28 (తెలంగాణ పత్రిక):**ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. రెవిన్యూ 8 ఇతర సమస్యలపై 8 మొత్తం 16 దరఖాస్తు లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సర్వజన,మాతా శిశు ఆసుపత్రుల్లో పడకేసిన వైద్యం

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. జె. రమేష్. హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నిరసన దీక్ష.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ మరియు రామవరంలో ఉన్న మాతా శిశు హాస్పిటల్స్ సమస్యలతో సతమతమవుతున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జె రమేష్ అన్నారు. కొత్తగూడెం రామవరం లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని సీపీఎం టౌన్ కమిటీ ఆద్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. దీక్షను ప్రారంభిస్తూ ఏ జె రమేష్ మాట్లాడుతూ వైద్యమో నారాయణ అంటూ పేద ప్రజలు ప్రభుత్వాసుపత్రికి వస్తే సౌకర్యాలు, డాక్టర్లు లేక వెనుతిరిగి పొమ్మంటూ వెక్కిరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం, అధికారుల అసమర్థత వలన ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేక పేదలకు వైద్యం అందని ద్రాక్షల తయారైందని ఇటీవల కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆసుపత్రిలో సర్వే నిర్వహించగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయనీ. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశాము. స్పందించకపోవడంతో హాస్పటల్ ఎదుట ధర్నా కూడా చేసాము. అయినా ప్రభుత్వ స్పందన శూన్యం అని ఆయన విమర్శించారు.ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కి రోజుకి ఆరు వందల మంది వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్ కి వైద్యం కోసం వస్తున్నారని కనీసం బీపీ, షుగర్ టాబ్లెట్లు నెలకు సరిపడా సప్లై చేయడానికి కూడా మందులు అందుబాటులో లేవనీ,హాస్పిటల్ మొత్తానికి మూడు స్ట్రక్చర్లు మాత్రమే ఉన్నాయనీ అన్ని రకాల మందులు ప్రభుత్వం నుండి సప్లై లేక ప్రైవేట్ మెడికల్ షాపులకు వెళ్లి మందులు కొనుక్కోమని డాక్టర్లు సలహాలిస్తున్నారని ఆరోపించారు .వెంటిలెటర్లు కూడా సక్రమంగా పనిచేయడం లేదని. ప్రధానంగా హాస్పిటల్ లో డాక్టర్లు కొరత తీవ్రంగా వేధిస్తుందని డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలన ట్యాంక్ నిండిపోయి మురికి నీరు బయటకు వచ్చి హాస్పటల్ మూసి నదిని తలపించేలా తయారైందని అన్నారు. దీనివలన వైద్యం కోసం హాస్పిటల్ కి వస్తే కొత్త రోగాలతో ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని విమర్శించారు.స్కానింగ్ సెంటర్లో డాక్టర్ లేకపోవడం వలన ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు ఆశ్రయించి వేల రూపాయలు దారబోస్తున్నారని అన్నారు.మాతా శిశు హాస్పిటల్ గత ప్రభుత్వం హంగు ఆర్భాటాలతో కార్పొరేట్ స్థాయిలో బిల్డింగ్ నిర్మించిందని.మేడిపండు చూడు మేలిమై ఉండు... పొట్ట విప్పి చూడు పురుగులుండు చందంగా ఈ హాస్పిటల్ పరిస్థితి ఉందనీ విమర్శించారు. రంగు రంగుల భవనం తప్ప హాస్పిటల్ లో కనీస సౌకర్యాలు లేవనీ దుయ్యబట్టారు. హాస్పిటల్ ప్రారంభంలో నెలకు నాలుగు వందలు డెలివరీలు అయ్యాయి ప్రస్తుతం డాక్టర్ల కొరత వలన వంద డెలివరీలు మాత్రమే అవుతున్నాయని డెలివరీ కోసం ప్రసవ వేదనతో హాస్పిటల్ కి వచ్చిన గర్భిణీ స్త్రీలను నిర్దాక్షిణ్యంగా ఖమ్మం వరంగల్ హాస్పిటల్ కి వెళ్ళమని బలవంతంగా వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. హాస్పిటల్ మొత్తానికి ఒకే బీపీ మిషన్ ఉందనీ అది కూడా పనిచేయట్లేదని కరెంటు పోతే ఆపరేషన్ బంద్ ఇది మాతా శిశు హాస్పిటల్ దుస్థితి అని అన్నారు .ట్రాన్స్ఫర్ల పేరుతో ఇక్కడనుండి డాక్టర్లు వేరే ప్రాంతానికి వెళ్లారు కానీ వారి స్థానంలో తిరిగి డాక్టర్లు రాకపోవడం వలన డాక్టర్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయనీ దీనివలన సరైన వైద్యం అందట్లేదని అన్నారు. కరెంటు పోతే జనరేటర్ ఆన్ చేయడానికి కూడా డీజిల్ పోయిన దీనస్థితికి




హాస్పిటల్ నెట్టి వేయబడిందని ఆరోపించారు.ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ మరియు మాతా శిశు హాస్పిటల్ పేరుకే జిల్లా హాస్పిటల్స్ గా ఉన్నాయనీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో డాక్టర్ పోస్టులు భర్తీ చేసి మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుందని విమర్శించారు.ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తే తప్ప ఈ హాస్పిటల్స్ బాగుపడే పరిస్థితి లేదనీ ఈ నేపథ్యంలో జిల్లా మంత్రులు జోక్యం చేసుకొని హాస్పిటల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం టౌన్ కార్యదర్శి లీక్కి బాలరాజు మాట్లాడుతూ హాస్పిటల్ లో కనీసం తాగడానికి మంచినీళ్లు కూడా లేని దుస్థితి దాపురించిందని అన్నారు.మహిళా ఉద్యోగులకు ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఏజెన్సీ జిల్లా అయిన మన జిల్లా ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందించడం కోసం సర్వజన హాస్పిటల్ మాతా శిశు హాస్పిటల్ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం హాస్పిటల్ సూపరిండెంట్ రాధామోహన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ దృష్టికి సమస్యలు తీసుకెళ్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ జిల్లా మంత్రులు స్పందించి హాస్పిటల్ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న నందిపాటి రమేష్ బి వీరభద్రం అభిమన్యు ఎంఎస్ ప్రకాష్ యన్ యస్ రాజు గడల నరసింహారావు రమేష్ బాబు పద్మ నాగకృష్ణ రాం చరణ్ ప్రశాంత్ రాములు రఘు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమ అభివృద్ధిపై ఎమ్మెల్యే నాయిని సమీక్ష

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)**హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కుడా కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తనాజీ వాకాడేతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ ల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా చాలా వరకు పనులు పూర్తి కావచ్చాయని అధికారులు తెలియజేశారు. టెండర్ లు వేసి ఇంకా పనులను ప్రారంభించని కాంట్రాక్టర్లకు నోటీసులు అందించి మళ్ళీ పనులు చేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పనులపై జరుగుతున్న జాప్యం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భద్రకాళీ బండు పనులు దాదాపు పూర్తి కావచ్చునని తెలిపారు. బొంది వాగు పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. పబ్లిక్ గార్డెన్స్ ఆవరణలో నిర్మించిన శంకు చుట్టూ వాహనాలు నిలిపి ఉండటం వలన చూపరులకు ఇబ్బందిగా ఉందని తక్షణమే స్థానిక వాహనాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, లేని పక్షంలో ట్రాఫిక్ పోలీస్ వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహా నగరంలో ఉన్న మున్సిపల్ జవాన్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు స్థానికంగా ఉంటూ చాలా నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే పనిచేయని సానిటర్ ఇన్స్పెక్టర్ లను కానీ, జవాన్ లను కానీ పనుల నుంచి తొలగించాలని ఆదేశించారు. వార్డుల్లో పర్యటిస్తున్న క్రమంలో చాలా చోట్ల డ్రైన్ లు నిండి కనపడటం పట్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.కాజిపేట మార్కెట్, బాలసముద్రం ఎల్ఐసి పక్కన, పలు ప్రధాన కూడలిలా వద్ద చిరు వ్యాపారాలు కేటాయించిన స్థలాలలో కాకుండా రోడ్డు మీద వచ్చి వ్యాపారలు చేయడం పట్ల ట్రాఫిక్ కీ, ప్రజా రవాణాకు చాలా ఇబ్బందులు వస్తున్నాయని, సంబంధిత శాఖల అధికారులు పోలీస్ వారి సహాయంతో కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్ట్రీట్ వెండర్ లను ఉపయోగించుకోకపోవడం చాలా దురదృష్టకరం అని, అందరికీ 15రోజుల నిర్ణీత సమయం తెలియజేసి సమస్య పరిస్కరించాలన్నారు. కాజిపేట్, సోమిడి, గోపాలపురం ప్రాంతాలలో చిన్నపాటి నీటి అసౌకర్యమ్ ఉందని వెంటనే పరిష్కరించాలని, రానున్న వేసవి కాలం నాటికి నగరంలో ఎక్కడ కూడ నీటి ఏద్దడి లేకుండా చూడలని లేకేజీలు లేకుండా చూడాలని చిన్న చిన్న పనులను వేంటనే పరిష్కరించాలని తెలిపారు. ఉధృతంగా వ్యాప్తి చెందుతున్న కోతుల బెడద వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కోతుల సంతతికి నివారణ చర్యలు చేపడుతూనే పట్టుకున్న లోతులను పరిసర ప్రాంతాల్లో కాకుండా సూదూర అడవి ప్రాంతాల్లో వదిలేలా చూడాలని తెలిపారు.కుక్కల బెడదా వలన కూడా చాలా వరకు సమస్యలు తలెత్తున్నాయని, కుక్కలకు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ టీకాలు ఇవ్వాలని పట్టిన వాటిని వక్క కాలనీల్లో వదిలివేయడం వలన ఇబ్బందులు పెరుగుతున్నాయని,రెడ్ క్రాస్ వారితో సంప్రదించి వాటి నివారణ పై మరింత అధ్యయనం చేయాలాని తెలిపారు. నగరంలో ఇప్పటికే ఉన్న, నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ లు, హాస్పిటల్ లలో మూత్ర విసర్జన శాలలు, పార్కింగ్ తప్పనిరిగా ఉండేలా అధికారులు ఆదేశాలు జారిచేయాలన్నారు. పార్కింగ్ ఇవ్వకుండా సెల్లార్ లలో వారి వ్యాపారలు కొనసాగిస్తూ పార్కింగ్ రోడ్డుపై వదిలేస్తున్నారని ఎమ్మెల్యే నాయిని అన్నారు. కాళోజి కళక్షేత్ర నామకరణ బోర్డులలో తెలుగు, ఇంగ్లిష్ లలో ఉన్నప్పటికి ఉర్దూ



బోర్డు కూడా ఉండాలని తెలియజేశారు.శరవేంగంగా పరిణితి చెందుతున్న నేపథ్యంలో నగరంలోని పలు జంక్షన్ లలో ట్రాఫిక్ సిస్టం ఏర్పాటు చేయాలాని గోకుల్ జంక్షన్, పెగడపల్లి డబ్బాల ప్రాంతాలలో వెడల్పు కార్యక్రమం మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు కలిసి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, ట్రాఫిక్, ఇరిగేషన్, రోడ్లు భవనలు, విద్యుత్తు శాఖ,స్మార్ట్ సిటీ, మున్సిపల్ శాఖ,కుడా అధికారులు, దేవదాయ శాఖ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ మండలం లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

## బి.ఆర్.ఎస్ నేతల డిమాండ్

**నర్సంపేట అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలం లో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకత్వం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గన్ని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హెల్త్ హబ్ గా తయారు చేయడం జరిగింది, అందులో నర్సంపేటకు ఎవరు ఊహించని మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల జిల్లా హాస్పిటల్ ను ఏర్పాటుచేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారు అదేవిధంగా నెక్కొండ మండలానికి కూడా సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసమే ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేత ప్రతిపాదనలో సిద్ధం చేయడం జరిగింది, దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు,అదేవిదంగా నర్సంపేట లో ఉన్న సివిల్ హాస్పిటల్ వర్ధన్నపేట కూ తరలిస్తున్నారని సమాచారం కావున ఇప్పుడున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ,నెక్కొండలోని సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని వారు మాట్లాడారు,నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే నెక్కొండ మండల ప్రజల తో పాటు చుట్టూ పక్క మండలాల పరిసర గ్రామాల పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి వీలుగా ఉంటుంది అని,వారు తెలిపారు, కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం



అభివృద్ధి మీద దృష్టి పెట్టక కేవలం %దీ=ా% నాయకులను కార్యకర్తల ను అనగాదొక్కలని చూస్తున్నారని,మీరు ఎంత అనగాదొక్కలని చుసిన మా పార్టీ నాయకులు కార్యకర్తలు అంతకు రెట్టింపు ఉత్సహం తో పని చేస్తారని మాట్లాడారు,నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయకపోతే ఈ దీపావళి పండగ తరువాత మండల వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు,ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ జడ్పీటీసి సరోజ హరికిషన్ నాయక్,సొసైటీ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,గాదె భద్రయ్య,కారింగుల సురేష్ గౌడ,వాగ్య నాయక్,లింగ్య,తోట సాంబయ్య,బొల్లెబోయిన విరస్వామి,పట్టణ మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,దాసరి శ్రీనివాస్, మాతంగి రాజు, ఖలీల్, సూరయ్య, నవీన్,తదితరులు పాల్గొన్నారు

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

**దామచర్ల ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలంగాణ పత్రిక,**మిర్యాలగూడ అక్టోబర్ 28:మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానోదోహదపడతాయని దామచర్ల బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి అన్నారు. విద్యార్థులుచదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు.మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి అండర్-14,19 క్రీడా పోటీలను రెండవ రోజు రసవత్తరంగా సాగాయి. అండర్ 19 కబడ్డీ విభాగంలో దేవరకొండ, సింగరెడ్డిపాలెం పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఫైనల్స్ చేరుకున్నారు. ఖో-ఖో విభాగంలో దామరచర్ల మేటకొండూరు జట్లు ఫైనాన్స్ చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్నక్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ గేమ్స్ ఎంతగానో



దోహదపడుతుందన్నారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో క్రీడలో గుర్తింపు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దామచర్ల బీసీ గురుకుల పాఠశాల టీచర్లు, పి.ఈ.టి లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

## పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి లు




**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మండల కేంద్రం పరిధిలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అర్రెం రాములు. అదేవిధంగా అయోధ్యాపురం గ్రామానికి చెందిన కొరివి వెంకన్న వి ఆర్ ఏ లు, అనారోగ్యంతో మృతి చెందగా, వారి స్వగృహాలకు చేరుకున్న మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, డి సి సి.



అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి లు, వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. వారి కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, వారి కుటుంభాలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అయోధ్యాపురం, బొల్లెపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు, జిల్లా, మండల, గ్రామాల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల యూత్ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సేవలందించాలి

## -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)ఆరోగ్య కేంద్రాలలో కనీస ప్రమాణాలను పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జాతీయ నాణ్యత ప్రమాణాల కల్పన పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మెడికల్ ఆఫీసర్లతో కలెక్టర్ సమీక్షా మరియు శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటికే జిల్లాలో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాలు గుర్తింపు లభించాయి. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రాలలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తాగునీటి సౌకర్యంతో పాటు విద్యుత్, భవనాల మరమ్మతు పనులు, టాయిలెట్స్, తదితర వసతుల కల్పనకు ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని 2 ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాలు, 2 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 బస్తీ దవాఖానాలలో, 10 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లు, సిహెచ్ సి కమలాపూర్ లను ఈ సర్టిఫికేషన్ కోసం అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. లలితాదేవి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయ్ కుమార్, టీఎస్ఎంఐడీసి అధికారులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చుంచు వెంకటయ్యకి ఘన నివాళులు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట కు చెందిన దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ తండ్రి వెంకటయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా సోమవారం దశ దినకర్మ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు సందెల రాజు, మరియు పలువురు హాజరై వెంకటయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించి ఆతని ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# బోరంచ ఎత్తిపోతలతో బీడు భూములు సస్యశ్యామలం

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.







**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి అక్టోబర్ 28**: తెలంగాణ పత్రిక సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం బోరంచలో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా మెదక్ జిల్లా రేగోడు, మనూర్ మండలాల్లోని బీడు భూముల సస్యశ్యామలం అవుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం బోరంచలో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ఫీల్డ్ గ్రావిటీ కాలవల పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. బోరంచలో మొదటగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంపీ సురేష్ షట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లు జిల్లాలోని ప్రధాన దేవాలయమైన బోరంచ నల్ల పోచమ్మ దేవాలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ పూజారులు మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంజీరా నదిపై ఆలయ సమీపంలో నిర్మించనున్న బోరంచ ఎత్తిపోతల పథకం ఫీల్డ్ గ్రావిటీ మెన్స్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.430.50 లక్షలతో నిర్మించనున్న ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వారా మనూరు మండలంలో బోరంచ, టి లింగంపల్లి, తాటిపల్లి, సింధు గ్రామాలలో చెరువులు నింపడం ద్వారా 2900 ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. రు.259 లక్షలతో నిర్మించనున్న ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వారా రేగోడు మండలంలోని రేగోడు, చౌటుపల్లి, మరుపల్లి, కొత్వాలపల్లి గ్రామాలలో చెరువులు నిండింపడం ద్వారా సుమారు 500 ఎకరాలకు సాగునీరందరున్నట్లు తెలిపారు. అనంతరం పంపు హౌస్ ను పరిశీలించి మోటర్ స్విచ్ ఆన్ చేసారు. ఈ రెండు ఫీల్డ్ మెయిన్ గ్రావిటీల ద్వారా 3400 ఎకరాలకు సాగునీరు అంది ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఇక్కడి పొలాలకు తగినంత నీరు అందడంతో స్థానిక రైతులకు బంగారు పంటలు పండే అవకాశం కలుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పరిధి గ్రామాల ప్రజలు , రైతుల ఆర్థిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని మంత్రి తెలిపారు. ఎత్తిపోతల పథకం నిర్మాణం ద్వారా ఈ ప్రాంత వ్యవసాయ పద్ధతులు మెరుగుపడతాయి, దీంతో రైతుల ఆదాయం కూడా పెరుగుతుంది. తద్వారా రైతులు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మంత్రి తెలిపారు. బోరంచ ఎత్తిపోతల పథకం ద్వారా పంటలకు తగినంత నీరు అందుతుందని స్థానిక రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోకచక్రవర్తి, డిఎస్పి వెంకట్ రెడ్డి, డిఈ జలెందర్, ఏఈ విధ్యావతి, తహసీల్దార్ వెంకట స్వామి, ఈఈ విజయ కుమార్, నారాయణఖేడ్, అందోల్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు అరాచక పాలన నడుస్తోందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్..




**సంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 28,**(తెలంగాణ పత్రిక)ప్రజా పాలన అంటే స్వేచ్ఛ లేకపోవడమా.ప్రతిపక్షం గొంతు నొక్కే కుట్రలు సాగవుపదేళ్ల కేసీఆర్ పాలనంతా స్వర్ణయుగంపది నెలల రేవంత్ పాలనలో 144 సెక్షన్ లతో నిర్భంధాలు.సెక్యూరిటీ విధులు నిర్వహించే పోలీసులపై ఆంక్షలా.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి.భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం.తెలంగాణలో అరాచక పాలన నడుస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో అశాంతి, అభద్రత నెలకొన్నదని మండిపడ్డారు. అన్యాయంగా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే కుట్ర పూరితంగా కేసుల్లో ఇరికించేందుకు అడ్డమైన అక్రమాలన్ని చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నందున ఆయనను అడ్డుకునేందుకు కేసులతో భయపెట్టాలని చూస్తున్నట్లుగా ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అక్రమాలను భారాస అడ్డుకొని తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎక్కడ అక్రమ అరెస్టులు జరగలేదన్నారు. హైదరాబాద్ లో ఏనాడు 144 సెక్షన్ పెట్టలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఇప్పుడు 144 విధించారన్నారు. ఇదేనా ప్రజా పాలన అంటే..? అని ప్రశ్నించారు. ఆంక్షలతో నిర్భందించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రవీందర్ యాదవ్ అన్నారు. పోలీసులను, వారి భార్యలను రోడ్డెక్కేలా చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని ఎద్దేవా చేశారు. సచివాలయంలో సెక్యూరిటీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని తొలగించడం అన్యాయమన్నారు. కనీసం వాట్సప్ కూడా స్వేచ్ఛగా ఉపయోగించే పరిస్థితి లేకుండా వారిపై ఆంక్షలు పెట్టడాన్ని తప్పు పట్టారు. ప్రజా పాలన అని గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి.. స్వేచ్ఛ లేకపోవడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ప్రతి రంగాన్ని రేవంత్ రెడ్డి దెబ్బ తీశారన్నారు. దేశంలోనే నెంబర్ 1గా ఉన్న తెలంగాణను సర్వ నాశనం చేసేలా నియంత పోకడలు అవలంభిస్తున్నారని రవీందర్ యాదవ్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రజలు తిరగబడి తరిమే పరిస్థితులు కొని తెచ్చుకుంటున్నారని హెచ్చరించారు.

# రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడదాం

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం** : పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాలు నందు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయడానికి పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు జిల్లా ప్రజలు,యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,గర్భిణీ స్త్రీలకు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను నిలబెట్టడంలో మన వంతు బాధ్యత నిర్వహించొచ్చని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే రక్తదానం చేసిన పోలీసు అధికారులు సిబ్బంది మరియు స్థానికులకు పండ్లను,బిస్కెట్ ప్యాకెట్లను పంచారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ గారితో పాటు సిఐలు,ఎస్ఐలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి,ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు,కృష్ణారావు మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాజగోపాల్ పేట

## పోలీస్ స్టేషను సందర్శించిన ఎ సి పి



**నంగునూరు, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎ సి పి) జి.మధు సోమవారం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషను సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఆయన రికార్డులను పరిశీలించారు. పెండింగ్ ఫైల్స్ ను తనిఖీ చేసి పలు సూచన లు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో నేరాలు జరగకుండా గస్తీ ఏర్పాటు చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా నిఘా పెట్టాలని సూచించారు. పోలీస్ స్టేషనులో ఎస్సై ఆసిఫ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఈనెల 30 న జడ్చర్లలో జరగబోయే వాయిదా



**తెలంగాణ పత్రిక అక్టోబర్ 28** వీపనగండ్ల మండలం మొలకలపల్లి పరుశరామ్ మాదిగ వనపర్తి జిల్లా ఎంఎస్ఎస్ అధ్యక్షుడు మాట్లాడుతూ అక్టోబర్ 30 తేదీన జరగబోయే మాదిగల ధర్మ యుద్ధ మహాసభ మీటింగ్ అనివార్య కారణాల వల్ల మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు వాయిదా వేయడం జరిగింది. వచ్చే నెల నవంబర్ 7వ తేదీన మాదిగల ధర్మ యుద్ధ సదస్సు నిర్వహించబడుతుంది రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలపడం జరిగింది అన్ని తెలియజేశారు.

# రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు

## చేసిన పోలీసులు




**నర్సంపేట అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**పోలీస్? అమరవీరుల సంస్కరన దినోత్సవం సందర్భంగా నర్సంపేట పోలీస్ ఆధ్వర్యంలో సిటీజన్ క్లబ్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ఈ శిబిరాన్ని ఈస్ట్ జోన్,డీసిపీ,రవీందర్,ఏసీపీ,కిరణ్ కుమార్ సీఐ రమణ మూర్తి, ప్రారంభించారు. ఈనెల 31 వరకు పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రోజుకో కార్యక్రమం నిర్వహిస్తామని సీఐ తెలిపారు. పోలీసులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాన్ని కాపాడాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల పోలీసులు పాల్గొన్నారు.

# తడి చెత్త పొడి చెత్త పరిసరాల

## పరిశుభ్రత పై సారథి కళాకారుల ప్రదర్శన




**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28**:రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములోఎల్లారెడ్డిపేట మండలం బుగ్గరాజేశ్వర తండా గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డీ కళా బృందంచే కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది తడి పొడి హాని కలిగించే చెత్తలు వేరు చేసి మన ఇంటి ముందుకు వచ్చే గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని ఇంటిలో మూడు చెత్త బుట్టలు వాడుతూ చెత్తలను వేరు చేయాలని మన ఇంటిలో మన వాడలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి మహాలక్ష్మి రైతు ఋణ మాఫీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛ ధనం పచ్చదనం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ వారి ఇంటి ముందర పెంచుకోవాలని గ్రామ ప్రజలకు పాటల ద్వార అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమములోటీమ్ లీడర్ ఎడమల శ్రీదర్ రెడ్డి ,కళాకారులు శ్రీరాముల రామచంద్రం ,గడ్డం శ్రీనివాస్ ,గుగ్గిల్ల పర్శ రాములు ,వంతడుపుల గణేశ్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మలేషియా పర్యటన అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి తుమ్మల



**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక)**మలేషియా పర్యటన అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గండుగులపల్లి తమ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మలేషియా పర్యటన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేషియాలోని పామాయిల్ ఫ్యాక్టరీలను పామాయిల్ మొక్కల పెంపకం నర్సరీలను పరిశీలించి అక్కడ అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నామన్నారు. ఈ క్రమంలోనే మలేషియా ప్రతినిధులు తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ రిఫైనరీ సీడ్ గార్డెన్స్ తెలంగాణ రాష్ట్రంలో నిర్మించాలని కోరినట్లు తెలిపారు. పామాయిల్ చెట్లు ఎక్కువ ఎత్తు వెళ్లకుండా గెలలు కాసే విత్తనాన్ని తయారు చేయాలనీ, ఈ దిశలోనే పామాయిల్ గెలలు కోసే పనిముట్లను పరిశీలించామని తెలిపారు. పామాయిల్ గెలలు కోసే సమయంలో ఇక్కడ రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా ఫైబర్ హార్వెస్టింగ్ మిషన్లను త్వరలో ఇక్కడ తీసుకోస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు వేసుకొని అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. అంతర పంటలలో కోకో, వక్క వంటి పంటలను సాగు చేసుకోవాలన్నారు. పామయిల్ లో మునగ సాగు చేయాలనీ ప్రస్తుతం మునగాకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని ఈ దిశలో రైతులు మునగ సాగు చేయాలనీ అయన కోరారు. అదేవిదంగా పామాయిల్ పంటకు మద్దతు ధర కనీసం 20వేలు ఉండే విధంగా పామాయిల్ సాగు చేసే రాష్ట్రాల మంత్రులతో కలిసి కేంద్ర ప్రభుత్వానికి తెలిపి 20 వేలు మద్దతు ధర వచ్చేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కాసాని నాగ ప్రసాద్, కేవీ సత్యనారాయణ, కొయ్యల అచ్చుతారావు, ఎర్ర వసంతరావు, రావు గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షుని సన్మానించిన కాలనీవాసులు



**మందమర్రి టౌన్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)**మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో గల రెండవ జోన్ లో శ్రీ లక్ష్మీ గణపతి మండప సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ ను. ఘనంగా సన్మానించారు అనంతరం బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ మాట్లాడుతూ మందమర్రిలో పుట్టి మందమర్ల పెరిగిన నేను ఒక స్కూటర్ మెకానిక్ స్థాయి నుండి ఇప్పటివరకు జరిగిన ప్రస్తావనలో మున్నూరు కాపు సంఘం సభ్యులు నుంచి మందమర్రి ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గా లైన్స్ క్లబ్ కళ్యాణ్ ఖనీ సెక్రటరీగా ప్రజా సేవా వెల్ఫేర్ సొసైటీ మందమర్రి మండల అధ్యక్షునిగా మందమర్రి పట్టణ అంబేద్కర్ యువజన సంఘం కో కన్వీనర్ గా ఇలా అంచలంచలుగా ఎదుగుతూ ఇప్పుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షునిగా పనిచేస్తున్నానని సమాజంలో అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ అందరిని కలుపుకొని బీసీ సంక్షేమ సంఘాన్ని ముందుకు తీసుకెళ్తారని నా కుటుంబ సభ్యుల మధ్య నేను హామీ ఇస్తున్నాను అని సకినాల శంకర్ అన్నారు. అనంతరం ఆరెల్లి శ్రీనివాస్ దొమ్మేటి కుమార్ లు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి అందరితో స్నేహంగా ఉంటూ అందరూ మంచిగా ఉండాలని కోరుకునే సకినాల శంకర్ ఈ స్థాయికి రావడం మా అందరికీ చాలా సంతోషమని వారన్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు లక్ష్మీ గణపతి మండపం సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# కన్నీటి సంద్రంగా మారిన కొల్గూర్

మనసున్న "మారాజు" మనకికలేరు
మాజీ ఎంపీపీ, కొల్గూర్ మాజీ సర్పంచ్ మల్లంరాజు మృతి
సంతాపం తెలిపిన పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నేతలు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక):**ఆయన ప్రజలందరి మనిషి, పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసం పరితపించే మనసున్న మారాజు మల్లంరాజు. అభ్యుదయ భావాలతో రాజకీయంగా, సామాజికంగా తన వారిగా ప్రతి వ్యక్తిని ఆదరించే మల్లంరాజు ను గజ్వేల్ నియోజకవర్గంలో గుర్తుపట్టని వారు ఉండరు. నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే గొప్ప మనసున్న నాయకుడు ఆయన ఆకస్మిక మృతి కొల్గూర్ గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలను కంటనీరు పెట్టించింది. రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలను తనవిగా భావించి పాలు పంచుకునేవారు. మల్లంరాజు ఆకస్మిక మృతి గ్రామంలో సోమవారం ప్రజలు కన్నీరు పెట్టుకోవడం కనిపించింది. కుల మతాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉండి సేవలందించే వారని స్థానికులు గుర్తు చేసుకున్నారు. గ్రామ సర్పంచిగా గజ్వేల్ ఎంపీపీగా, ప్రజాప్రతినిధిగా పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. గజ్వేల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు, కొల్గూర్ తాజా మాజీ సర్పంచ్ మల్లంరాజు(54) ఆదివారం రాత్రి మృతి చెందారు. గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం కర్ణాటక రాష్ట్రంలో ఓ గ్రామానికి వెళ్లిన ఆయన ఆదివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. మల్లం రాజు మృతిని గ్రామస్తులు, వివిధ పార్టీ నాయకులు తట్టుకోలేక పోతున్నారు. రాజకీయ పార్టీలకు



అతీతంగా అందరితో కలుపుకోలుగా ఉండి గజ్వేల్ మండలంకు ఎంపీపీ, కొల్గూరు గ్రామానికి సర్పంచ్ గా సేవలందించారు. దీంతో గ్రామం శోకసముద్రంలో మునిగింది. గజ్వేల్ ఎంపీపీగా అనేకమందికి మిత్రుడిగా ప్రజా నాయకుడిగా సేవలందించారు. గజ్వేల్ జర్నలిస్టులకు ఆప్తమిత్రుడుగా ఉంటూ వారితో సత్సంబంధాలు కలిగి ఉండేవారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ నిర్మాణంలో కూడా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నాడు. తను ఎంపీపీగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గజ్వేల్ కు ప్రెస్ క్లబ్ మంజూరు చేయగా స్థల సేకరణకు సీఎం ఆదేశాలను పరిగణలోకి తీసుకొని భూకేటాయింపును మల్లంరాజు సమకూర్చారు. గజ్వేల్ పాత తాలూకా నుండి అనేక గ్రామాల ప్రజలు, నాయకులు కార్యకర్తలు గ్రామానికి కదిలివచ్చి నివాళులర్పించారు. ప్రజా సంఘాల నేతలు భారీఎత్తున తరలివచ్చారు. తనకు లేకున్నా ఇతరులను ఆదుకునే గుణం ఉన్న నేతగా మల్లంరాజుకు గొప్ప గుర్తింపు ఉంది. ఆయనకు భార్య సుమతి, కొడుకు, కూతురు ఉన్నారు.గజ్వేల్ మండలంలో మంచి రాజకీయ మిత్రుని కోల్పోయామని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు. పేదల కోసం పనిచేసే నాయకునిగా మల్లం రాజుకు గుర్తింపు ఉంది. పార్టీలకతీతంగా అభివృద్ధి చేశారు. ఆయన మృతి గజ్వేల్ మండలానికి



తీరని లోటని పేర్కొన్నారు. గజ్వేల్ తాలూకాలో ప్రజల మనిషిగా, ప్రజాప్రతినిధిగా మల్లంరాజు పేరు తెచ్చుకున్నారని, ఆయన ప్రజల మనిషి అని మెదక్, మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఈటల రాజేందర్ అన్నారు. కొల్గూర్ గ్రామంలో మల్లంరాజు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 1998 నుండి తమకు పరిచయమని అప్పటినుండి కూడా మంచి నాయకుడిగా ప్రజల మనిషిగా గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టేకులపల్లి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, బిఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి, బీజేపీ నాయకులు వెంకటరమణ, డీబీఎఫ్ నాయకులు శంకర్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నివాళులు అర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు.

## ఖాళీలలో సర్దుబాటు చేయాలి

- ఔట్సోర్సింగ్ ఉద్యోగులు
మంత్రి శ్రీధర్ బాబుకు విన్నపం



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక):** గత 15 సంవత్సరాలుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో డాటా ఎంట్రీ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్ గా ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న తమను ఖాళీలలో సర్దుబాటు చేయాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించినట్లు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తెలిపారు. సోమవారం హైదరాబాదులో ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగాల , ప్రమోషన్ ల, ట్రాన్స్ఫర్స్, కారుణ్య నియామకాల ద్వారా తమ స్థానంలో రెగ్యులర్ ఉద్యోగులు వచ్చినప్పుడు, తమను తొలగించవద్దని, గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్నామని, ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, సూపరింటెండెంట్ కేటగిరిలలో సర్దుబాటు చేయాలని కోరారు. తమ సమస్యను విన్న మంత్రి సానుకూలంగా స్పందించారని అవుట్సోర్సింగ్ ఉద్యోగులు తెలిపారు.

# రైతులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా,
రైతు సంఘం నేతలు ముత్యాల, చంద్ర
రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్
కార్యాలయం ఎదుట ధర్నా.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం :** ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయగా తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. రైతాంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బటాయించి ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్ల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్న మాఫీకి పూనుకోలేదని, కంటి తుడుపుగా లక్ష లోపు రుణాలను అనేక నిబంధనలు విధించి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబందించిన రైతు భరోసా జమ చేయకుండా కాలాయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందన్నారు.



తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు. ధరణి పోర్టలపై అనేక ఆరోపణలు చేసి రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందుకు తగిన విధంగా కొత్త రెవిన్యూ చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో సాగుదారులు అన్యాయానికి గురవుతున్నారన్నారు. పెండింగులో ఉన్న భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు పట్టాలు, అంబాసత్రం భూములు సాగుచేసుకుంటున్న పేద రిగ్గులకు పట్టాలు జారీ చేయడంతోపాటు రుణాలు రద్దు చేసి కొత్తరుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహార విధాలా చేయాలనీ, కల్తీ విత్తనాలు విక్రయించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు. సంఘం జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, కొమరి హన్మంతరావు, గుగులోత్ రాంచందర్, నరజాతి రమేష్, యాస రోశయ్య, ఇమ్మానియల్, ఏ సీతారామిరెడ్డి, బండి నాగేశ్వర్ రావు, ఇట్టి వెంకట్రావు, శనిగరపు శ్రీను, గిరి ఇరుకులపాటి సుధాకర్, విజయ్ మోహన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి

**మందమర్రి టౌన్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)**రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణదారులు తప్పనిసరిగా సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకోవాలని తెలిపారు. మందమర్రి సర్కిల్ పరిధిలో దీపావళి సందర్భంగా చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా అనుమతి లేకుండా బాణసంచా



ఇళ్లల్లో షాపులలో జన సముదాయాల మధ్య గోదాములలో నిల్వ చేసిన లేదా లైసెన్స్ లేకుండా అనధికార విక్రయాలు జరిపిన, అదే విధంగా బాణసంచా విక్రయించే దుకాణదారులు పోలీసుల సూచనలు,నియమ నిబంధనలను పాటించకపోయినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,లైసెన్స్ కలిగిన వారు దీపావళి సామాగ్రి ఉన్న ప్రదేశాలలో ఫైర్ సేఫ్టీ కచ్చితంగా పాటించాలని, చట్టాన్ని ఉల్లంఘించిన అటువంటి వారిపై చట్టపరంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల డిసిపి ఆదేశాలతో కఠిన చర్యలు తీసుకుంటామని, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలియజేశారు.

# సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలి

-రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు
-రైతు కూస సుదర్శన్

**ర్సంపేట అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ జిల్లా నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో పత్తి నాణ్యత పేరుతో మధ్య దళారులు కుమ్మక్కై పత్తి రైతులను నట్టేట ముంచుతున్న, మార్కెట్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా రైతు కూస సుదర్శన్ మాట్లాడుతూ... నర్సంపేట వ్యవసాయ పత్తి మార్కెట్లో సోమవారం దూర ప్రాంతాల నుండి పలువురు రైతులు పత్తి తీసుకురాగా మధ్యాహ్నం రెండు గంటలకు కొండాపూర్ గ్రామానికి చెందిన రాధాకృష్ణ అనే రైతు కు భవాని కాటన్ ఇండస్ట్రీస్ వారు 6700 రూపాయల చొప్పున వేలంపాట ద్వారా తక్కువ ఖరీదు చేశారు. వరంగల్ మార్కెట్లో ఇదే రోజు 7000 రూపాయలు మద్దతు ధర ఉండగా నర్సంపేట మార్కెట్లో 300 రూపాయలు తగ్గించి మిగతా రైతుల పత్తి నాణ్యత తేమశాతం పేరుతో ఖరీదుదారులు వెయ్యి రూపాయలు ధర తగ్గించి 6000 రూపాయల లోపు ధరపెట్టి పలువురు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. అధిక వర్షాల వల్ల పూత పిందె



రాలిపోయి దీనికి తోడు కల్తీ విత్తనాలు ఎరువులు కల్తీ పురుగు మందులు దిగుబడి రాక మరియు పెట్టిన పెట్టుబడి కూలీల ఖర్చులు పెరిగిపోయి గిట్టుబాటు కావడం లేదు. రైతుల కష్టాలు బాధలు విని ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని, రైతు కూస సుదర్శన్ తెలిపారు. మార్కెటింగ్ అధికారులు స్పందించి సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని, మరియు క్వింటాల్ కి 12 వేల రూపాయలు మద్దతు ధర తో చెల్లించి ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి సిపిఎస్ అధ్యాపకులు

**వరంగల్ జిల్లా అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**ఫిబ్రవరిలో నెల లో జరగనున్న వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాత పెన్షన్ సాధన ధ్యేయంగా ఉపాధ్యాయ అధ్యాపక సమస్యల పరిష్కార లక్ష్యంగా, యూనియన్లకు అతీతంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామి బరిలో ఉంటున్నారు. అర్హత గల ఉపాధ్యాయులు,అధ్యాపకులు మరియు ప్రొఫెసర్లు టీచర్ ఎమ్మెల్సీ లో మీ యొక్క ఓటును తప్పక నమోదు చేసుకోవాలని ,అలాగే ఓపిఎస్ ఉపాధ్యాయుల ఆశీర్వాదంతో సిపిఎస్ అధ్యాపకుల ని ఎమ్మెల్సీగా గెలిపించుకొని, పాత పెన్షన్ తో పాటు అన్ని సమస్యలు తీరే విధంగా ప్రొఫెసర్ గ కృషి చేస్తారన్నారు.సోషల్ సర్వీస్ లో ఎప్పుడు ముందుండే డాక్టర్ వెంకటస్వామి, అసోసియేట్ ప్రొఫెసర్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని టీచర్ ఎం మ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్ కొరకు మరియు సందేహాల నివృత్తికై 8341341108 నంబరును సంప్రదించగలరు అని తెలియచేస్తూ ఎన్రోల్మెంట్ లో భాగంగా ఈ రోజు జవహర్ నవోదయ స్కూల్, మమునూర్, వరంగల్ లో మరియు వివిధస్కూల్ లో ప్రచారం చేయడం జరిగింది అని తెలియచేసారు.

## ఉపాధ్యాయురాలిని సన్మానించిన మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్

ప్రతి ఉద్యోగి కి ఉద్యోగ విరమణ సహజం
శేష జీవితం ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలి
ఉపాధ్యాయ వృత్తి లో నిస్వార్థ సేవలు

**నర్సంపేట అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలోని జెడ్పి ఎస్ఎస్ మోడల్ స్కూల్లో తెలుగు ఉపాధ్యాయురాలు రజిని కుమారి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి అధ్యక్షత వహించగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నిస్వార్థపూరితమైందని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలుస్తారని ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత వ్యక్తుల వారి భవిష్యత్తు తీర్చిదిద్దాలనే తపనతో విధులు నిర్వహిస్తారని అన్నారు.ప్రతి ఉద్యోగికి ఉద్యోగ ధర్మం ప్రకారం పదవి విరమణ తప్పనిసరి అని ఉద్యోగ విరమణ పొందిన రజిని కుమారి గారి శేష జీవితం



ఆయురారోగ్యాలతో కొనసాగాలని అవకాశాలను బట్టి వారి యొక్క సేవలను విద్యార్థులకు అందించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయుల సమూహం రజిని కుమార్ గారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాం ప్రసాద్, వేణుగోపాల్, మురళి ,రవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్ ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు ఉత్తంకుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న ఆదిభట్ల

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక ):**-ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధి 15వ వార్డు పటేల్ గూడాలో 30 లక్షల రూపాయల నిధులతో ఇందిరా గాంధీ చౌరస్తా నుండి వీర హనుమాన్ పొదుపు సంఘం వరకు,9వ వార్డు మమ్మరాజుగూడ 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు,11వ వార్డు బొంగులూరు దర్గా నుండి బద్దం ధనమ్మ ఇంటి వరకు 10 లక్షల రూపాయల సిసి రోడ్డు,1వ వార్డ్ ఆదిభట్లలో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి రంజన్ రెడ్డి సోమవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా దిద్దేందుకు సాయశక్తుల కృషి చేస్తున్నానని లిపారు.ప్రజల కోరిక మేరకు అవసరమైన చోట ప్రజల అభిప్రాయం తీసుకొని ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయించి మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తున్నామన్నారు.ప్రభుత్వం సహకారంతో మరిన్ని నిధులు కేటాయించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ



యొక్క కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామాండ్ల దగిరి,కౌన్సిలర్లు మర్రి అర్చన రామ్ రెడ్డి,కమిషనర్ లక్ష్మణ్,డీ ఈ స్వరన్ కుమార్,స్థానిక నాయకులు, ప్రజలు,వివిధ కాలనీల పెద్దలు,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,

తెలంగాణ పత్రిక( ములుగు జిల్లా ప్రతినిధి )వెంకటాపూర్ మండలంలోని రామంజాపూర్ గ్రామంలోని పిన్నింటి రవీందర్ రెడ్డి దంపతుల కుమారుడి వివాహమహోత్సవకార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులనుఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి సీనియర్ నాయకులు మల్కా రమేష్,మండల రమణారెడ్డి,గడ్డమీది భాస్కర్,నేరెళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## టీ.జీ.ఎస్.ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో) ద్వారా హెూం డెలివరీ

**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు తేలియజేయునది ఏమనగా తెలంగాణా రాష్ట్ర ఆర్.టి.సి.కార్గోసేవా విభాగం ద్వార నడపబడుతున్న ఆర్.టి.సి.కార్గోలో తేదీ 27.10.2024 నుండి హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ కి సంబందించిన 31 కౌంటర్లలో(సిటీ పరిసరాలచుట్టూ) వస్తువులను కస్టమర్స్ కి హెూమ్ డెలివరీ అందించబడుతుందని బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి తెపిపారు.కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము. పూర్తివివరాలకు ఈక్రింది తెలిపిన ఫోన్ నెంబర్ కు సంప్రదించవలసినదిగా కోరడమైనది.బాన్సువాడ డి.ఎం.ఈ - 9154298729బాన్సువాడ కౌంటర్ - 9963326022.బిచ్కుంద కౌంటర్ - 9912060488పిట్లం కౌంటర్




- 9951955097ఎల్లారెడ్డి కౌంటర్ - 7032924494

# పిఏసి చైర్మన్ అధ్యక్షతన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం..




**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, స్పెషల్ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు,తో పాటు పలు ఇతర స్పెషల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు మరియు ప్రత్యేక కార్యదర్శులు 28.10.2024న అసెంబ్లీ భవనాల కమిటీ హాల్ నెం.1లో. సమావేశంలో సభ్యుడు చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాసరెడ్డి, రామరావు, పవార్ గారు, కూనంనేని సాంబశివరావు గారు, శ్రీ టి.భాను ప్రసాదరావు, మరియు అకౌంటెంట్ జనరల్ పి. మాధవి, అసెంబ్లీ లేజిస్లేచర్ డాక్టర్.వి నర్సింహా చార్యులు, మరియు ఇతర అధికారులు హాజరైనారు. ఈ సమావేశంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి కొత్తగా ఎన్నికైన చైర్మన్ మరియు సభ్యులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమను తాము పరిచయం చేసుకున్నారు. పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రసంగం. ఈనాటి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశానికి విచ్చేసిన కమిటీ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ అకౌంటెంట్ జనరల్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు మరియు సెక్రటరీలు, లెజిస్లేచర్ సెక్రటరీ మరియు ఇతర అధికారులందరికీ నా నమస్కారములు. సెప్టెంబరు, 2024లో ఏర్పాటైన పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి ఇది రెండవ సమావేశం. శాసనపరిషత్తు ఛైర్మన్ మరియు శాసనసభ సభాపతి అధ్యక్షతన సెప్టెంబరు 21, 2024న మేము కమిటీ యొక్క మొదటి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. కాగ్ నివేదికలలో ఉన్న ఆడిట్ పేరాల పెండెన్సీ గురించి మరియు కమిటీ యొక్క మునుపటి నివేదికలలో చేసిన సిఫారసులపై తీసుకున్న చర్యల గురించి చర్చించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు మరియు కార్యదర్శులతో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. రాష్ట్ర శాసన మండలికి సీఏజీ నివేదికలు సమర్పించడం, ఈ నివేదికలను పిఏసి. పరిశీలించడం మరియు సీఏజీ గమనించిన అంశాలపై వివరణ ఇవ్వడంలో సంబంధిత శాఖల ప్రతిస్పందన.. వంటి మూడు ముఖ్యమైన అంశాల గురించి నేను ప్రస్తావించదలచుకున్నాను. మీ అందరికీ తెలిసినట్లుగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 151(2) ప్రకారం రాష్ట్రాలకు సంబంధించిన సీఏజీ నివేదికలు ప్రతి సంవత్సరం రాష్ట్ర శాసనసభ ముందు ఉంచబడతాయి. ఈ నివేదికలు ఫైనాన్స్ అకౌంట్స్, అప్రాప్రియేషన్ అకౌంట్స్, జనరల్ అండ్ సోషల్ సెక్టార్, రెవిన్యూ సెక్టార్, ఎకనామిక్ సెక్టార్, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్, లోకల్ బాడీస్ మరియు స్టేట్ ఫైనాన్స్ ఆడిట్లకు సంబంధించినవి. సీఏజీ నివేదికలలో ఫైనాన్షియల్ ఆడిట్, పెర్ఫార్మెన్స్ ఆడిట్ మరియు కాంప్లయన్స్ ఆడిట్లకు సంబంధించిన అంశాలు పొందుపరచబడి ఉంటాయి. 2021-22 మరియు 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన అకౌంట్సోపాటు, రాష్ట్ర ఆర్థిక, రెవిన్యూ రంగాలపై కాగ్ నివేదికలు 2024 ఆగస్టు 2న బడ్జెట్ సమావేశంలో శాసనసభకు సమర్పించడం జరిగింది. కాగ్ నివేదికల్లో ఉన్న ఆడిట్ పేరాలకు సంబంధిత విభాగాలు సమర్పించిన వివరణాత్మక నోట్సు మరియు కమిటీ యొక్క మునుపటి వార్షిక నివేదికలలో ఉన్న సిఫారసులపై తీసుకున్న చర్యా నివేదికలను పరిశీలించడంతోపాటు కాగ్ రిపోర్టును పరిశీలనకు చేపట్టడంలో కమిటీ పనిని సులభతరం చేయడానికి ఈ పిఏసి సమావేశాలు దోహదపడతాయి. పిఏసి. తరచుగా సమావేశమై ఆర్థిక ఆడిట్లపై మాత్రమే కాకుండా, ప్రభుత్వ శాఖల ఆర్థిక పనితీరు మరియు కంప్లయన్స్ ఆడిట్లపై కూడా తన దృష్టిని సారించి, దాని పరిశీలన మరియు ఫలితాలు రాష్ట్ర శాసనసభకు కమిటీ యొక్క నివేదికగా సమర్పించేలా చూసుకోవలసిన బాధ్యత కమిటీకి ఉంది. పెండింగులో ఉన్న ఆడిట్ పేరాలను త్వరితగతిన క్లియర్ చేసేందుకుగాను కమిటీ సమావేశాలను తరచుగా నిర్వహించాలని అనుకుంటున్నాను. అకౌంటెంట్ జనరల్ 2.2.2. సమావేశాలకు హాజరు కావడమేకాకుండా,, కమిటీ పరిశీలించవలసిన ముఖ్యమైన అకౌంట్సుకు సంబంధించిన అంశాలను ఎత్తిచూపడం ద్వారా కమిటీకి సహాయ సహకారాలను అందించవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రానికి సంబంధించిన నివేదికలను సకాలంలో మరియు ఖచ్చితమైన పద్ధతిన ఖరారు చేయడంలో ఉత్తమ రీతిలో కమిటీకి తోడ్పడవలసిందిగా అకౌంటెంట్ జనరల్ మరియు వారి కార్యాలయాధికారులను కోరడమవుతున్నది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు మరియు శాఖాధిపతులు తమ తమ శాఖలకు సంబంధించిన అకౌంట్స్ మరియు ఆడిట్ రిపోర్టులను పరిశీలించినప్పుడల్లా సమావేశాలకు హాజరు అయ్యి ఆడిట్ పేరాల చర్చల్లో పాల్గొని వాటి పరిష్కారానికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. సెప్టెంబర్ 30, 2024 నాటికి కాగ్ నివేదికలలోని విభాగాల వారీగా ఆడిట్ పేరాలపై పి.ఏ.సి. కమిటీకి అందజేసిన సమాచారం ప్రకారం 32విభాగాలకు సంబంధించి 549 ఆడిట్ పేరాలు



తెలంగాణకు సంబంధించి, 490 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి పెండింగులో ఉన్నాయి. శాఖలవారీగా తీసుకున్న చర్యలపై కాగ్ నివేదిక ప్రకారం 30వ సెప్టెంబర్, 2024 నాటికి 271 యాక్షన్ టేకెన్ నోట్సు చర్చించవలసి ఉంది. వీటిలో 41 ప్రత్యేకంగా తెలంగాణకు సంబంధించినవి కాగా, 230 ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు సంయుక్తంగా సంబంధించినవి ఉన్నాయి. ప్రస్తుతం పి.ఏ.సి. సమావేశంలో చర్చించవలసిన ఆడిట్ పేరాలు మరియు సిఫారసుల యొక్క వివరాలు సభ్యులకు అందజేయడం జరిగింది. వీటిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 41 సిఫారసులు, 549 ఆడిట్ పేరాలుండగా, కొన్నింటికి వివరణాత్మక సమాధానాలు మరియు యాక్షన్ టేకెన్ నోట్స్ వచ్చినప్పటికీ, చాలావరకు ఇంకా రావలసి ఉంది. ఇప్పుడున్న కాగ్ నివేదికలు మరియు ఆడిట్ పేరాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులు మరింత శ్రద్ధ చూపాలని కోరుచున్నాను. ఎంతో కాలంగా పెండింగులో ఉన్న ఆడిట్ పేరాలను క్లియర్ చేయడంలో శ్రద్ధ చూపేలా తమ ఆధ్వర్యంలోని శాఖాధిపతులకు తగిన ఆదేశాలివ్వాలని చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ముఖ్య కార్యదర్శులు మరియు సంబంధిత కార్యదర్శులను నేను కోరుతున్నాను. ఈ విషయంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, అకౌంటెంట్ జనరల్ కార్యాలయం మరియు ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో కలిసి పనిచేస్తే, సదరు రిపోర్టులను ఎటువంటి జాప్యం లేకుండా పరిశీలించి కమిటీ తన నివేదికలను ఉభయ సభలకు సకాలంలో సమర్పించే అవకాశం ఉంటుంది. నేను ఛైర్మన్ గా ఉండే ఈ పదవీ కాలంలో అనుభవజ్ఞులైన సభ్యులు మరియు ఉన్నతాధికారుల దిశానిర్దేశంతో కమిటీ పనితీరులో మార్పు తీసుకువచ్చి, సకాలంలో నివేదికలను సమర్పించగలమని ఆశిస్తూ, ఈ సమావేశానికి విచ్చేసిన మీకందరికీ మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కమిటీ యొక్క ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, ఆమె అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి. పేర్కొన్నారు. ముఖ్య కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, కార్యదర్శులు తదితరులు నిర్ణీత సమయంలోగా వివరణాత్మక నోట్స్ మరియు యాక్షన్ టేకన్ నోట్‌లను అందజేయాలని మరియు కమిటీకి నివేదికలను సకాలంలో అందించడంపై అన్ని ప్రభుత్వ శాఖల అధిపతులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తామని ఆమె హామీ ఇచ్చారు. స్పెషల్ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కమిటీ ఒక మాదిరిగా ఉందని నొక్కిచెప్పారు మినియేచర్ లెజిస్లేచర్‌ని పరిశీలిస్తుంది వివిధ వాటికి బడ్జెట్ కేటాయింపులు డిపార్ట్‌మెంట్లు వాటిపై చేసిన ఖర్చుల ప్రకారం అలా చేసిన కేటాయింపులకు అనుగుణంగా మరియు వాటిని కేటాయించిన మరియు సెట్ చేసిన ప్రయోజనాల కోసం విచలనాలు, ఏదైనా ఉంటే, దాని నివేదికలో శాసనమండలి ఉభయ సభలు సూచిస్తున్నాయి దానిపై పరిష్కార చర్యలు. అతని ప్రకారం,ది కమిటీ చెక్స్ మరియు బ్యాలెన్స్ సిస్టమ్‌గా పనిచేస్తుంది ప్రభుత్వ బడ్జెట్ వ్యయంపై. బడ్జెట్ వ్యయం కోసం నోడల్ ఏజెన్సీగా, తన శాఖను పొడిగిస్తానని హామీ ఇచ్చారు కమిటీకి పూర్తి సహకారం. కూనంనేని సాంబశివరావు, చిక్కుడు వంశీ కృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి,టి. భాను ప్రసాద రావు, రామారావు పవార్, చర్చకు ఉద్దేశించిన ఆడిట్ పారాస్‌పై వివరణాత్మక నోట్స్ లేదా యాక్షన్ టేక్ నోట్స్ సమావేశానికి రావడానికి సభ్యులకు ముందుగానే. అందుబాటులో ఉంచాలని వారు అభిప్రాయపడ్డారు. మరియు దానిపై సమర్థవంతమైన చర్చను నిర్వహించడానికి దోహదపడుతుంది అని తెలియచేసారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**- ఎన్నికల ముందు ఒకలా అధికారం వచ్చాక మరొకలా ఎందుకు?**

**- బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన అభివృద్ధి పనులను పూర్తి చేయండి**

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక)**మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11నెలలు అవుతున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో టాపిక్ డైవర్ట్ చెయ్యడానికి మొన్నటి దాకా మూసీ సుందరీకరణ అంటూ అక్కడ కొని సంవత్సరాలుగా నివసిస్తున్న వారిని నిద్ర లేకుండా చేస్తూ గడిపారని, నేడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కావాలనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తూ కార్యకర్తలను కాలితో తన్నుతున్నడం హెయమైన చర్యని ఈ నీచ రాజకీయాలు మానుకోకపోతే వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వడ్డీతో సహా చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్ని చేసిన బిఆర్ఎస్ ప్రజల తరుపున ఉంటుందని తెలంగాణ ప్రజలకు అండ బిఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేసారు. ఎన్నికల సమయంలో ఆ నాటి రోజులు తెస్తాడని పాటలు పెట్టి వినిపించినా ప్రజలు గమనించలేదని నిజంగానే ఆ నాడు బ్రిటిష్ పాలనలో మనా భారతీయులను కాలితో తన్నుతూ ప్రశించిన వారిపై కేసులు పెడుతూ చేసిన పాలనను తెచ్చారని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఅర్ కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రం నేడు ఇలాంటి దుస్థితిలో చూస్తుంటే చాలా భాధగా ఉందని అన్నారు. గడచిన 11నెలలో విద్యార్థుల నుంచి పోలీసుల దాకా అందరూ రొడ్డెక్కారని ఏ ఒక్కరూ ప్రశాంతంగా లేరని విచిత్రం ఏంటంటే పోలీసులే పోలీసులను అరెస్టు చేస్తే దుస్థితికి రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలకులు తెచ్చారని పోలీసు వారికి ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చమని అడిగితే 39మంది బెటాలియన్ వారి సస్పెండ్ చేసిందే కాక 10మందిని ఉద్యోగం నుంచి తొలగించారని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేసారు. ఇదే పాలన రాష్ట్రంలో కొనసాగితే మళ్ళీ నక్సలైట్లు పుట్టుకొస్తారనీ, అసలు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రా? లేక కాంగ్రెస్ పార్టీ వారికి మాత్రమే ముఖ్యమంత్రా? అర్థం కావడం లేదని రిబ్బన్ కట్టింగ్ అంటే ఎగేసుకొని వచ్చే వారు ప్రజలకు ఇబ్బంది ఉంది అంటే పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వారం క్రితం ములకల ఉన్నపల్లి మండలం తాళ్ళపాయి పంచాయతీ వారికి 6నెలల నుంచి రాకపోకలకు ఇబ్బందిగా ఉందినీ మంత్రి చెప్పినా పట్టించుకోలేదని స్థానిక ఎమ్మెల్యే కి చెప్పిన పట్టించుకోవట్లేదని రోడ్డుపై నిరసన తెలిపితే అధికారంలో ఉన్న వారు




వారి బాధను అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఆదివాసీలు అని సైతం చూడకుండా ప్రశ్నించారని వారి పై కేసులు పెట్టడం దిక్కుమాలిన పనని ఎద్దెవాచేశారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే హక్కు లేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటే భయపడే పరిస్థితి రాష్ట్రం మొత్తం కనిపిస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసిన వాటిని పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని డైమండ్ చేసారు. ఇకనైనా వంకర బుద్ధి మానుకొని ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీను, మండల ఉపాధ్యక్షులు గాజూబోయిన ఏసు బాబు, కౌలూరి నాగయ్య, పసుమర్తి విశ్వేస్వరరావు, రూపా రాంబాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీతాకార్మికుడు మృతి

కొమురవెల్లి, అక్టోబర్ 28 (తెలంగాణ ప్రతినిధి): ప్రమాదవశాత్తు **తాటచెట్టు పై నుండి పడి బుడిగె కిష్టయ్య (55)** అనే గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని అయినాపూర్ గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం



వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గీతా కార్మికుడు కిష్టయ్య రోజు మాదిరిగా యధావిధిగా తాటి చెట్టు ఎక్కిన సమయంలో కాలుజారి కిందపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు భార్యలు, ఐదుగురు కుమారులు ఉన్నారు. అతని మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతుని కుటుంబానికి ఎక్స్ గ్రేషియా వెంటనే అందించి ఆదుకోవాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ ప్రభుత్వాన్ని కోరారు.

# ఆలూరు గ్రామాన్ని బాల్యవివాహాల రహిత గ్రామం గా తీర్చిదిద్దుదాం





**తెలంగాణ పత్రిక /అక్టోబర్ 28** రంగారెడ్డి జిల్లా, ఆశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్యవివాహాల రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆలూరు గ్రామ పంచాయతీ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు కోఆర్డినేటర్లు పర్వతాలు మరియు మాధవరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ వారి భాగస్వామ్యం కూడా ఉంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ శ్రీమతి విజయ లక్ష్మి నరసింహులు మాట్లాడుతూ, బాల్యవివాహాల నిరోధక చట్టం అమలులో ఉన్నప్పటికీ ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో బాల్యవివాహాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును అనుసరించి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలసి జిల్లాను బాల్యవివాహాల రహితంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ ఉప సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ, బాల్యవివాహాల సమాచారం ముందస్తుగా అధికారులు లేదా చైల్డ్ లైన్ సర్వీస్‌కు అందజేయాలని ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గ్రామ సంక్షేమ అధికారి శకుంతల మాట్లాడుతూ, బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలల లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణా వంటి అంశాలపై ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. జిల్లా బాలల సంక్షేమ అధికారి విజయ లక్ష్మి మాట్లాడుతూ, 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెడితే కార్మిక శాఖ లేదా హెల్ప్ లైన్‌కు సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ప్రమాదకరమైన పనుల్లో 18 సంవత్సరాల లోపు పిల్లలు ఉంటే 1098 హెల్ప్ లైన్‌కు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అనంత రాము, శ్రీను, నరసింహ, అంగన్వాడీ టీచర్లు, ఆశ్రిత సంస్థ సభ్యులు ఉమామహేశ్వరి, రాధిక, దశరథ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ కుక్కర్ షాక్ కొట్టి మహిళ మృతి

**మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధితెలంగాణ పత్రిక అక్టోబర్28**వెల్దుర్తి మండలం మన్నెవారి జలాల్పూర్ గ్రామంలో విద్యుదాఘాతంతోఓ మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది గ్రామానికి చెందిన కాషా రుకమ్మ 55 తన ఇంట్లో నిత్యం లాగే



రైస్ కుక్కర్ లో వంట చేసేందుకు స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు భర్త కిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సైరాజు తెలిపారు

# ప్రభుత్వ మహాలక్ష్మి (వంట గ్యాస్) పథకం పూర్తిస్థాయిలో అమలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి



మున్సిపల్ కమిషనర్ కు గ్రీవెన్స్ డే లో వినతి పత్రం అందజేసిన గ్యాస్ వినియోగదారులు. రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ మున్సిపాలిటీ కమీషనర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన 6 గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం (వంట గ్యాస్) పథకం వర్తించక చాలామంది పేద గ్యాస్ వినియోగదారులు ప్రతిరోజు మున్సిపల్ ఎంపీడీవో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల చుట్టూ, గ్యాస్ ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నప్పటికీ, వారి సమస్య పరిష్కారం కావడం లేదని, సోమవారం నాడు గ్రీవెన్స్ డే లో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో గ్యాస్ వినియోగదారులతో కలిసి హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ ని కలిసి మహాలక్ష్మి పథకం వర్తించక ప్రజలు పడుతున్న అనేక ఇబ్బందులు బాధల గురించి వివరించి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అలాగే హుజూర్నగర్ ఎంపీడీవో ని కూడా కలిసి మహాలక్ష్మి పథకం వర్తించని సమస్యను వివరించి పరిష్కరించాలని, సాఫ్ట్వేర్ లో వస్తున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పరంగా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ వినియోగదారులు కొత్తపల్లి సీతమ్మ , ఎన్ కొండలు, లక్ష్మి, రాములమ్మ సిహెచ్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.